తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
సంపుటి:02 సంచిక :255 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 29 ఆదివారం డిసెంబర్ 2024 పేజీలు : 12 వెల:రూ.5/-
Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక తెలుగు-వెలుగు ప్రతిక్షణం ప్రజల పక్షం
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 99484 62690



## మన్మోహన్‌సింగ్ అంత్యక్రియల విషయంలో
# వివాదం

### సంప్రదాయాలు పాటించలేదని కాంగ్రెస్ విమర్శలు

గతంలో మీరేం చేశారో తెలుసంటూ బిజెపి ప్రతి విమర్శలు

తాజాగా పివికి జరిగిన అవమానంపై సర్వత్రా చర్చ

**న్యూఢిల్లీ,డిసెంబర్28తెలుగు వెలుగు :**

మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ అంత్యక్రియలు ఢిల్లిలోని నిగమ్ బోధ్‌లో జరిగాయి. ఆయన స్మారకం కోసం ప్రత్యేకంగా స్థలం కేటాయించాలని, కాంగ్రెస్ పార్టీ కేంద్రప్రభుత్వానికి లేఖ సైతం రాసింది.

వివరాలు 2లో

## మందుబాబులకు తెలంగాణ సర్కార్
# గుడ్ న్యూస్..!!





**తెలుగు వెలుగు ప్రతినిధి**

తెలంగాణలో మందుబాబులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. కొత్త సంవత్సర వేడుకలకు సిద్ధమవుతున్న తెలంగాణలో మద్యం షాపుల్ని అర్ధరాత్రి వరకూ తెరిచి ఉంచేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.డిసెంబర్ 31న నిర్వహించే కొత్త సంవత్సల వేడుకల సందర్భంగా మద్యం అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా మద్యం షాపులతో పాటు బార్లు, రెస్టారెంట్లు కూడా అర్ధరాత్రి వరకూ తెరిచి ఉంచనున్నారు.తెలంగాణలో కొత్త సంవత్సర వేడుకల్ని ధూంధాంగా జరుపుకునేందుకు మందుబాబులు సిద్దమవుతున్నారు. వీరికి ఎక్సైజ్ శాఖ శుభవార్త అందించింది. కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకుని డిసెంబర్ 31న అర్ధరాత్రి వరకూ మద్యం షాపుల్ని తెరిచే ఉంచేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. బార్లు, రెస్టారెంట్లు రాత్రి ఒంటిగంట దాకా వ్యాపారం చేసుకోవచ్చని తెలిపింది. ఈమేరకు ఎక్సైజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.మరోవైపు కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలు, ఈవెంట్లకు కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిర్వహించే స్పెషల్ ఈవెంట్లకు పలు షరతులతో అనుమతులు ఇవ్వాలని నిర్ణయించింది. అయితే పార్టీలు, పబ్ లలో డ్రగ్స్ వినియోగించకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు షరతు పెట్టింది. డిసెంబర్ 31 రాత్రి నిర్వహించే ఈవెంట్లలో డ్రగ్స్ వినియోగించకుండా చూడాలని అధికారులకు కూడా ఆదేశాలు ఇచ్చింది.డిసెంబర్ 31న అర్ధరాత్రి వరకూ వైన్ షాపులు తెరిచి ఉంచేందుకు అనుమతినివ్వడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి భారీగా ఆదాయం సమకూరుతుందని అధికారవర్గాలు అంచనా వేస్తున్నాయి. ఏడాది పొడవునా జరిగే వ్యాపారంలో మూడో, నాలుగో వంతు వ్యాపారం కొత్త ఏడాది సందర్భంగా జరుగుతుందని తెలుస్తోంది.

## దల్లేవాల్‌కు వైద్య సాయం అందకుండా
# అడ్డంకులు

### రైతుసంఘాల తీరుపై మండిపడ్డ సుప్రీం

**న్యూఢిల్లీ,డిసెంబర్28తెలుగు వెలుగు :**



రైతు సంఘాల నేతలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ ఆరోగ్యం రోజురోజుకీ క్షీణిస్తున్నా..

వివరాలు 2లో

ఓ

## 31న దావత్‌లు
# బంద్ చేసుకోండి

### ఆ డబ్బులతో హాస్టళ్లను దత్తత తీసుకోండి

యువతకు హరీష్ రావు పిలుపు

మెజ్ ఛార్జీలు ఆపారంటూ సర్కార్‌పై విమర్శలు



**హైదరాబాద్,డిసెంబర్28తెలుగు వెలుగు :**

యువత ముందుకు వచ్చి హాస్టళ్లను దత్తత తీసుకొని పిల్లలకు సేవ చేయాలని మాజీ మంత్రి హరీశ్‌రావు పిలుపునిచ్చారు. పిల్లలకు సేవ చేస్తే భగవంతునికి సేవ చేసినట్టే..

వివరాలు 2లో

# ఫార్ములా ఈ-రేసు కేసు

### కెటిఆర్‌కు ఇడి నోటీసులు

**హైదరాబాద్,డిసెంబర్28తెలుగు వెలుగు :**



ఫార్ములా ఈ-రేసు కేసులో భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు ఈడీ నోటీసులు ఇచ్చింది. జనవరి 7న విచారణకు రావాలని అందులో పేర్కొన్నారు. సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌కు, హెచ్‌ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్‌ఎన్ రెడ్డికి కూడా ఈడీ నోటీసులు ఇచ్చింది. జనవరి 2, 3న విచారణకు రావాలని అరవింద్, బీఎల్‌ఎన్ రెడ్డికి ఇచ్చిన నోటీసుల్లో పేర్కొన్నారు. ఏసీబీ ఎఫ్ఐఆర్ ఆధారంగా పీఎంఎల్‌ఏ కింద ఈడీ విచారణ చేస్తోంది.

వివరాలు 2లో

# బిసిలపై మొసలి కన్నీరు ఆపండి

### లిక్కర్ కేసు దృష్టి మళ్లించే యత్నం

ఎమ్మెల్సీ కవితపై మండిపడ్డ ఆది శ్రీనివాస్

**హైదరాబాద్,డిసెంబర్28తెలుగు వెలుగు :**



బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెగ హడావిడి చేస్తున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శలు శారు. బీసీల గురించి ఆమె పోరాడాల్సిన అవసరం ఏముందని అడిగారు. సమస్యల పరిష్కారం కోసం పోరాడే శక్తి బీసీలకు ఉందని.. బీసీ నాయకత్వంలో సమస్యలను పరిష్కరించుకుంటామని అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. బీసీలతో అసలు కవితకు ఏం సంబంధమని ప్రశ్నించారు. బీసీలపైన మొసలి కన్నీరు, కపట ప్రేమ కవిత చూపిస్తోందని మండిపడ్డారు.

వివరాలు 2లో

# సంక్రాంతి నుంచి రైతు భరోసా

### సాగు చేసే భూమికే పెట్టుబడి సాయం

రిమోట్ సెన్సింగ్ డేటా ఆధారంగా సాగు విస్తీర్ణం గుర్తిపు

రైతు భరోసాపై వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల

**హైదరాబాద్,డిసెంబర్28తెలుగు వెలుగు :**



సంక్రాంతి నుంచి రైతు భరోసా ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో రైతు భరోసాపై వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం సమీక్ష నిర్వహించారు. రిమోట్ సెన్సింగ్ డేటా ఆధారంగా సాగు విస్తీర్ణం గుర్తించటంపై చర్చించారు. సాగు విస్తీర్ణం అంచనా వేయగల కంపెనీల ప్రతినిధులతో చర్చలు జరిపారు. 'సాగు చేసే భూమికే పెట్టుబడి సాయం ఇవ్వడం మా ఉద్దేశం. వ్యవసాయశాఖ అధికారుల వద్ద రైతుల పేర్లు నమోదు జరుగుతోంది. పథకం అమలులో కచ్చితత్వం కోసం ఉపగ్రహ డేటా వినియోగిస్తాం. గ్రామాలు, సర్వే నెంబర్ల వారీగా సాగు వివరాలు సేకరిస్తాం' అని మంత్రి తెలిపారు.

వివరాలు 2లో

## ఈ కార్ రేసులో ప్రభుత్వ ధనం
# దుర్వినియోగం

### కెటిఆర్‌కు ఈడి నోటీసులపై ఎంపి రఘునందన్ రావు

**హైదరాబాద్,డిసెంబర్28తెలుగు వెలుగు :**



ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పుడు.. కేటీఆర్ ఎన్నికల కమిషన్ అనుమతి లేకుండా ఫార్ములా ఈ కార్ రేస్ ఎలా నిర్వహించారని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు. ఎన్నికల కోడ్ ఉన్నప్పుడు ఒక్క రూపాయి ఖర్చు చేసిన అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది.. ఇటు కేంద్ర ప్రభుత్వం, అటు ఆర్బీఐకి చెప్పకుండా మన రాష్ట్ర సొమ్ముని దేశ ఫారెన్ కంపెనీల కోసం ఖర్చు పెట్టారని రఘునందన్ రావు ఆరోపించారు.

వివరాలు 10లో



## మన్మోహన్‌ను భారతరత్నతో
# గౌరవించాలి

### కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వినతి

**హైదరాబాద్,డిసెంబర్28తెలుగు వెలుగు :**

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌ను కేంద్ర ప్రభుత్వం భారతరత్నతో గౌరవించాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

వివరాలు 2లో

తెలుగు-వెలుగు

# సంపాదకీయం

## జమిలి జపంలో
# నిజాలు మరుగు !

రాజకీయాల్లో ఉత్థానపతనాలు సహజం. ఎన్నికల్లో గెలనుపోటములు కూడా అంతే సహజం. ఈ యేడాది జరిగిన ఎన్నికల్లో పలు పార్టీలు అలా లబ్ది పొందాయి. ఎపిలో చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగా జగన్..అసమర్థ విధానాలతో ఓటమి చెందారు. కనీసం పోటీ కూడా ఇవ్వలేక పోయారు. అయినా ఆయనలో ఆత్మపరిశీలన జరగడం లేదు. ఎందుకు ఓడామన్నది తర్కించడం లేదు. అయితే జనసేన అనూహ్యంగా ప్రజల్లో దూసుకుని వచ్చింది. ఇప్పుడు ఓ రకంగా ప్రత్యమా÷-నాయ నేతగా పవన్ కళ్యాణ్ ఎదిగారు. డిప్యూటి సిఎంగా సమస్యలపై ఆయన స్పందిస్తున్న తీరు కూడా ప్రజల్లో మంచి పేరును తీసుకుని వస్తోంది. అలాగే తెలంగాణలో కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ఒక్కటంటే ఒక్క పార్లమెంట్ సీటు కూడా గెల్చుకోలేక పోయింది. ఇది కూడా ఆ పార్టీ అనుసరించిన మూర్ఖ నిర్ణయాల కారణంగానే అని చెప్పవచ్చు. అసెంబ్లీ ఎన్నికల నుంచి పార్లమెంట్ ఎన్నికలు వచ్చేసరికి బిఆర్ఎస్ ప్రజల్లో పూర్తిగా నిస్తేజం పొందింది. అయితే ఆరుసీట్లతో బిజెపి పంటపండింది. ఇక దేశ రాజకీయాల్లోకి పరికిస్తే ఓ రకంగా కాంగ్రెస్ మళ్లీ కొంత పుంజుకోగలిగింది. విపక్షస్థాయికి ఎదిగింది. ఈ ఎన్నికల్లో అధికారం తమదే అని భావించినా..రాహుల్ నాయకత్వం పట్ల ప్రజల్లో అప్పుడే నమ్మిక కుదరలేదు. అయితే చెల్లి ప్రియాంక ను మాత్రం ఎంపిగా గెలిపించుకున్నారు. అలాగే ప్రతిపక్షనేత హోదాతో రాహుల్ ఓ పెద్దపదవినే అందుకునే అదృష్టం ఈ యేడాది కలిగింది. ఇకపోతేమరోమారు ప్రధాని పదవి చేపట్టిన మోడీ చావుతప్పి కన్ను లొట్టపోయినట్లుగా గెలిచారు. అధికార పీఠానికి దూరమయినా..ఎన్డీఏ పక్షాల మద్దతుతో ప్రధాని కాగలిగారు. ఆయన అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు ప్రజల నడ్డి విరుస్తున్నాయి. అందుకే బిజెపిపై ప్రజల్లో వ్యతిరేకత వస్తోంది. అయినా దీనిని మోడీ కానీ, బిజెపి కానీ గుర్తించడం లేదు. మోడీ ఆర్థిక విధానాలు, జిఎస్టీ దాడులు ఇలాగా సాగితే జమిలి ఎన్నికలు పెడితే బిజెపి ఊడ్చిపెట్టుకుపోవడం ఖాయం. ఇలా రాజకీయ రంగం విషయాని కొస్తే 2024 కొందరికి మధురస్మృతులను మిగిలిస్తే.. మరికొందరికి ఎప్పటికీ మర్చిపోలేని అనుభవాలను నేర్పింది. అహంకారంతో వ్యవహరిస్తే ఎలా ఉంటుందో ప్రజలు నాయకులకు రుచి చూపించారు. ఏదైనా ఏకపక్ష నిర్ణయాలు ప్రజాస్వామ్యంలో మంచిదికాదనే సందేశాన్ని ప్రజలు ఇచ్చిన సంవత్సరంగా 2024 మిగిలిపోతుంది. అయితే ఇదే సందర్భంలో జమిలి ఎన్నికలపై ఈ యేడు కసరత్తు మొదలయ్యింది. జమిలి ఎన్నికల నిర్వహణ మంచిదే అయినా..రాజకీయ సంస్కరణలు లేకుండా జమిలి ఎన్నికలు నిర్వహించినా లాభం ఉండబోదు. ప్రధానంగా రాజకీయ నేరాలకు అడ్డుకట్ట పడాలి. నేరస్థులు రాజకీయంగా లబ్దిపొందుతున్న వేళ..అలాంటి వారు రాజకీయాల్లో అడుగిడకుండా చేయాలి. ఇకపోతే ఏటా ఎన్నికల్లో డబ్బు ప్రమేయం పెరిగిపోయింది. రాజీయాలను నల్లడబ్బు ప్రభావం చేస్తోంది. వ్యాపార వేత్తలు, చీకటి వ్యాపారులు రాజకీయాలను శాసిస్తున్నారు. గూండాలు, రైడీలు ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా గెలుపొందుతున్నారు. సామాన్యుడు ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితి లేకుండా పోయింది. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా చెప్పుకుంటున్న భారత్‌లో ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతోంది. ఏఎంత ఖర్చుపెట్టయినా ఎన్నికైతే అధికార పార్టీలోకి ఫిరాయించి డబ్బు సంపాదించవచ్చనే ధోరణి కనిపిస్తోంది. పార్టీ ఫిరాయింపులు విచ్చలవిడిగా మారయి. చట్టంతో అడ్డుకట్ట వేయలేకపోతున్నాం. అందుకే ఇక్కడి నుంచే సంస్కరణ మొదలు కావాలి. ఎంపీ అయినా, ఎమ్మెల్యే అయినా పార్టీ మారిన వెంటనే వారి సభ్యత్వం ఎవరి ప్రమేయం లేకుండా తక్షణం రద్దయిపోయేలా చట్టం లో సంస్కరణ రావాలి. దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించడమే సర్వరోగ నివారణి అంటున్న, మోడీ ముందుగా ఇలాంటి సంస్కరణు చేపడితే దేశంతో పాటు ప్రపంచం కూడా హర్షజస్తుంది. అలాగే వరుసగా గెలవడం అన్నది ఓ రికార్డుగా ప్రచారం చేసుకుంటున్నారు. అలా కాకుండా ఒక్కరికి రెండుసార్లు మాత్రమే అవకాశం అన్న చట్టం రావాలి. లేకుంటే గాంధీ కుటుంబం, కెసిఆర్ కటుఉంబం, చంద్రబాబు కటుఉం, లాలూ, ములాయం కుటుంబాలే రాజ్యమేలుతుంటాయి. లోక్‌సభ, శాసనసభలకు ఒకేసారి జమిలి ఎన్నికలు నిర్వహిస్తే ఖర్చు తగ్గుతుందని, అభివృద్ధిపై దృష్టి సారించవచ్చని, శాంత్రిభద్రతల సమస్యలు ఉండదని కేంద్ర ప్రభుత్వం వాదిస్తోంది. కానీ జమిలి ఎన్నికలు జరిగినప్పటికి లోక్‌సభ, శాసనసభలు ముందే రద్దు కావనే గ్యారంటీ ఏమిటని రాజకీయ విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు. సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పడితే ఏదైనా సాధ్యమే. ఎన్నికల్లో ధనబలం నిరోధించేలా, ఒక్కరే పలుమార్లు ఎన్నికయ్యేలా ఉన్న వెసలుబాటును తొలగించాలి. ఇలాంటి ఎన్నికల సంస్కరణలు తక్షణావసరం అని గుర్తించాలి. పారదర్శకమైన పాలనకు బాటలు వెయ్యాలంటే జమిలితో పాటే, ఎన్నికల విధానాన్ని సంస్కరించాల్సి ఉంది. లెక్కకు మించిన కుంభకోణాలతో కోటానుకోట్లు కొల్లగొట్టిన నేతలు చట్టసభల్లో శాసననిర్మాతలుగా మన కళ్లముందే నిలబుడుతున్నారు. చట్టసభల్లో నేరచరితగలవారు, నేరారోపణలు ఎదుర్కొంటున్నవారు 25 నుంచి 50 శాతానికి ఎగబాకారు. నేరస్తులు ఎన్నికల్లో పోటీ చేయకుండా ముందుగా అడ్డుకట్ట పడాలి. అలాగే ఒక్కరే జీవితాంతం ప్రజాప్రతినిధులుగా చట్టసభల్లో తిష్టవేయకుండా చూడాలి. చట్టసభల్లో నేరస్థులకు తావులేకుండా చేయాలన్న సుప్రీం సూచనలు శిరోధార్యం కావాలి. ఎన్నికల వ్యవస్థని సమూలంగా ప్రక్షాళించాలి. ప్రజాస్వామ్య వ్యవస్థని కంటికి రెప్పలా సర్వ స్వతంత్రంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించే బలమైన అధికారం ఉన్న ఎన్నికల కమిషన్ రావాల్సి ఉంది. కఠినమైన ఎన్నికల సంస్కరణలు అమలు చేసి, ప్రజల్లో భారతీయ ఎన్నికల వ్యవస్థపై నమ్మకాన్ని పునరుద్ధరించాలి. అప్పుడే జమిలి ఎన్నికలకు వెళితే అర్థం ఉంటుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో రాజకీయం చేస్తున్న వారంతా నిజాయితీగా ఆలోచన చేయాలి. లేకుంటే ప్రజలు ఏదో ఒక సమయంలో వారికి వాతలు పెట్టడం ఖాయం.

## మన్మోహన్‌సింగ్ అంత్యక్రియల విషయంలో
# వివాదం

మొదటి పేజీ తరువాయి

దీనిపై కాంగ్రెస్, బీజేపీ నేతల మధ్య రాజకీయ విమర్శలు కొనసాగుతున్నాయి. కేంద్రం మన్మోహన్‌సింగ్ అంత్యక్రియల విషయంలో సంప్రదాయాలను పాటించడం లేదని కాంగ్రెస్ పేర్కొంది. ఇదే సమయంలో గతంలో కాంగ్రెస్ ఎలాంటి సంప్రదాయాలు పాటించిందో తెలుసుకోవాలని బీజేపీ నేతలు కౌంటర్ ఇచ్చారు. ఈ క్రమంలో ఢిల్లీలోని రాజ్‌ఘాట్‌లో అంత్యక్రియలు జరగని మాజీ ప్రధానుల అంశం తెరపైకి వచ్చింది. దేశ రాజకీయాల్లో ఓ ప్రధాని అంత్యక్రియల విషయం వార్తల్లో నిలవడం ఇదే తొలిసారి కాదు. గతంలో ముగ్గురు ప్రధానుల అంత్యక్రియలు దేశం బయటే జరిగాయి. ఢిల్లీలో అంత్యక్రియలు జరగని ముగ్గురు ప్రధానుల్లో తెలుగువాడు పివి నరసింహారావు కూడా ఉన్నారు. ఆయనపట్ల అప్పట్లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నా దారుణంగా వ్యవహరించింది. భారతదేశానికి 1991 నుండి 1996 వరకు భారత ప్రధానిగా పనిచేసిన పీవీ నరసింహారావు 2004 డిసెంబర్ 23న తుదిశ్వాస విడిచారు. ఆ సమయంలో ఢిల్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా ప్రధానమంత్రిగా మన్మోహన్ సింగ్ ఉన్నారు. పీవీ నరసింహారావు అంత్యక్రియలు ఢిల్లిలోనే నిర్వహించాలని ఆయన కుటుంబ సభ్యులు తొలుత భావించారు. కానీ, కాంగ్రెస్‌లోని కొందరు సీనియర్ నేతలు పీవీ అంతిమ సంస్కారాలు హస్తినలో కాకుండా హైదరాబాద్‌లో నిర్వహించేలా అధిష్ఠానంపై ఒత్తిడి తీసుకువచ్చారు. ఈ అంశంపై ఢిల్లీలో ఎన్నో చర్చలు జరిగాయి. అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ సైతం పీవీ అంత్యక్రియలు ఢిల్లీలో నిర్వహించేందుకు సానుకూలంగా ఉన్నప్పటికీ పార్టీలో సీనియర్ల నుంచి వచ్చిన ఒత్తిడితో ఏమి చేయలేకపోయారని అప్పట్లో మన్మోహన్ సింగ్ మీడియా సలహాదారుగా ఉన్న సంజయ్ బారు గతంలో చెప్పిన విషయం తెలిసిందే. చివరకు పీవీ అంత్యక్రియలు హైదరాబాద్‌లో నిర్వహించారు. కాంగ్రెస్ హయాంలో ఢిల్లీలో పీవీ నరసింహరావు స్మారకం నిర్మించాలనే చర్చ జరిగినప్పటికీ నిర్మాణం కాలేదు. తెలంగాణాకు చెందిన పీవీ నరసింహరావు దేశ ప్రధానిగా సేవలు అందించినప్పటికీ ఆయన అంత్యక్రియలు ఢిల్లీలో జరగలేదు. 1989 నుంచి 1990 వరకు భారత ప్రధానిగా పనిచేసిన వీపీ సింగ్ 2008లో ఢిల్లీలో మరణించారు. ఢిల్లీలో ఆయన అంత్యక్రియలు నిర్వహిస్తారనే చర్చ జరిగింది. చివరికి ఆయనను అలహాబాద్‌కు తీసుకెళ్లారు. ఆ సమయంలో కుటుంబ సభ్యుల కోరిక మేరకు అంత్యక్రియలు ప్రయాగ్‌రాజ్‌లోని సంగం ఒడ్డున నిర్వహించారు. ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించగా.. ప్రభుత్వ ప్రతినిధిగా అప్పటి కేంద్రమంత్రి సుభోద్కాంత్ సహాయ్ సింగ్ వీపీ సింగ్ అంత్యక్రియలు హాజరయ్యారు. ఆ తర్వాత స్మారక చిహ్నం ఢిల్లీలో నిర్మించాలనే ప్రయత్నం చేసినా నిర్మాణం జరగలేదు. 1977 నుండి 1979 వరకు ప్రధానమంత్రిగా పనిచేసిన మొరార్జీ దేశాయ్ 1995లో ముంబైలోని జస్లోక్ ఆసుపత్రిలో కన్నుమూశారు. మొరార్జీ కుటుంబ సభ్యుల కోరిక మేరకు సబర్మతి ఒడ్డున ఆయన అంత్యక్రియలు జరిగాయి. మొరార్జీ అంత్యక్రియలకు అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు హాజరయ్యారు. అంత్యక్రియల అనంతరం మొరార్జీ చితాభస్మాన్ని ఢిల్లీకి తరలించారు. మాజీ ప్రధానులు జవహర్‌లాల్ నెహ్రూ, లాల్‌బహదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ, చంద్రశేఖర్, చౌదరి చరణ్ సింగ్, రాజీవ్ గాంధీ, ఐకే గుజ్రాల్, అటల్ బిహారీ వాజ్‌పేయి అంత్యక్రియలు ఢిల్లీలోనే జరిగాయి. వీరిలో నెహ్రూ, శాస్త్రి, ఇందిరాగాంధీ, చౌదరి చరణ్, చంద్రశేఖర్, రాజీవ్ గాంధీ, అటల్ బిహారీ వాజ్‌పేయి స్మారకాలకు ప్రత్యేక స్థలాన్ని కేటాయించారు. ఈ ప్రధానులతో పాటు సంజయ్ గాంధీ అంత్యక్రియలు రాజ్‌ఘాట్‌లో నిర్వహించారు.

## దల్లేవాల్‌కు వైద్య సాయం అందకుండా
# అడ్డంకులు

మొదటి పేజీ తరువాయి

ఆయనకు వైద్య సహాయం అందకుండా అడ్డుకుంటున్న రైతు సంఘాల తీరును అత్యున్నత న్యాయస్థానం తప్పుబట్టింది. నిజంగా ఆయన క్షేమం కోరుకునేవారైతే అలా అడ్డుకోరనే విషయాన్ని వారికి తెలియ జేయాలని జస్టిస్ సూర్యకాంత్ పంజాబ్ చీఫ్ సెక్రటరీకి సూచించారు. దల్లేవాల్‌కు వైద్య సహాయం అందించాలన్న ఆదేశాలను అమలుచేయకుండా కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారంటూ పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌కు వ్యతిరేకంగా దాఖలైన వ్యాజ్యంపై విచారణలో భాగంగా అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. నిరవధిక దీక్షను కొనసాగిస్తున్న దల్లేవాల్‌కు వైద్య సహాయం అందేలా చూడాలని తాము పంజాబ్ ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చామని.. అయితే వాటిని అమలుచేయడానికి రాష్ట్రం చేస్తున్న ప్రయత్నాలపై కోర్టు సంతృప్తి చెందలేదని జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. ఈ విషయంలో పంజాబ్ రాష్ట్రానికి ఏదైనా సహాయం అవసరమైతే, కేంద్ర ప్రభుత్వం మద్దతివ్వాలని సుప్రీం తన ఆదేశాల్లో పేర్కొంది. ఈ కేసుపై తదుపరి విచారణను డిసెంబర్ 31న చేపట్టనున్నట్లు వెల్లడించింది. పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడం వంటి డిమాండ్లతో నవంబరు 26 నుంచి జగ్జీత్ సింగ్ దల్లేవాల్ పంజాబ్-హరియాణా సరిహద్దులోని ఖనౌరీ శిబిరం వద్ద నిరవధిక నిరసన దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే.

## మన్మోహన్‌ను భారతరత్నతో
# గౌరవించాలి

మొదటి పేజీ తరువాయి

ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దేశ ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టింది మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. ఏక మొత్తంలో రైతుల రుణాలు మాఫీ చేసింది ఆయనేనని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు ఉపాధి కలుగుతుంది అంటే అది.. పారదర్శకతకి సమాచార హక్కు తెచ్చిన ఘనత మన్మోహన్ సింగ్‌కి దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకి మార్గం సుగమం చేసింది ఆయనే.. తెలంగాణతో ఆయనకు ఎంతో అనుబంధం ముడిపడి ఉందని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. మెట్రో రైల్ మొదటి దశ పూర్తి చేసుకున్నాం అంటే మన్మోహన్ సింగ్ క్రెడిట్ అని కొనియాడారు. హైదరాబాద్‌లో ఐటీ ఖ్యాతి పెంచడం.. తెలంగాణ బిల్లులు విద్యుత్ కేటాయింపులో కూడా మన్మోహన్ సింగ్ సూచనలే ఎక్కువ అని జీవన్ రెడ్డి తెలిపారు. ఆయన సేవలు శాశ్వతంగా గుర్తించుకునేలా ఉన్నాయి.. నెహ్రూ నుండి మన్మోహన్ సింగ్ వరకు ఒక్కొక్కరు ఒక్కో రంగంలో దేశాన్ని అభివృద్ధి చేశారని అన్నారు. మన్మోహన్ సింగ్‌ని గౌరవించడం అంటే.. పీవీని గౌరవించడమేనని తెలిపారు. మన్మోహన్ సింగ్ సేవలు గుర్తించింది పీవీ అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గురువారం రాత్రి తుది శ్వాస విడిచిన సంగతి తెలిసిందే.. భారత దేశానికి 10 ఏళ్ల పాటు ప్రధానిగా పనిచేసిన డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు వయసు 92 ఏళ్లు. ప్రధాని మోడీ, రాహుల్ గాంధీ, హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఇతర నేతలు, బంధువులు ఆయనకు నివాళులర్పించారు. కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో మన్మోహన్ సింగ్ కు నివాళులు అర్పించారు. ప్రభుత్వ లాంఛనాలతో సిక్కు సంప్రదాయాలతో అంత్యక్రియలు నిర్వహించారు.

# బిసిలపై మొసలి కన్నీరు ఆపండి

మొదటి పేజీ తరువాయి

అగ్రకులాల చెప్పు చేతల్లో ఉద్యమాలు చేయాల్సిన కర్మ బీసీలకు లేదన్నారు. లిక్కర్ కేసును జనం దృష్టి మళ్లించడానికి కవిత బీసీ డ్రామాలు ఆడుతున్నారని విమర్శలు గుప్పించారు. లిక్కర్ దందాలో ఆరు నెలలు జైల్లో ఉండొచ్చిన కవిత నాయకత్వం బీసీలకు అవసరం లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు అన్ని రకాలుగా న్యాయం చేస్తున్నారని.. బీసీ రిజర్వేషన్లు పెంచేది కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే అని ప్రభుత్వ ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు.'కల్వకుంట్ల కవిత నాయకత్వంలో బీసీల సమస్యలను పరిష్కరించుకొనే కర్మ మాకు పట్టలేదు' అంటూ వ్యాఖ్యలు చేశారు. కవిత నాయకత్వం బీసీలకు అవసరం లేదన్నారు. పదేళు అధికారంలో ఉన్నప్పుడు బీసీల గురించి ఏనాడైనా కవిత మాట్లాడారా? అని నిలదీశారు. దేశానికి కులగణనలో తెలంగాణ రోల్ మోడల్‌గా మారిందని తెలిపారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడమే ధ్యేయంగా కులగణన జరిగిందన్నారు. రాహుల్ గాంధీ సూచనలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణన చేపట్టారని తెలిపారు. గిరిజనులు, మైనార్టీలకు12 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పిన కేసీఆర్.. అప్పుడు బీసీల గురించి ఎందుకు మాట్లాడలేదని అన్నారు. పదేళ్లలో బీసీలను ఏనాడు పట్టించుకోలేదని.. ఏ కార్యక్రమాన్ని సరిగా అమలు చేయలేదని మండిపడ్డారు. బీసీ కార్పొరేషన్‌తో పాటు ఇతర కార్పొరేషన్లను నిర్వీర్యం చేశారని విమర్శించారు. బీసీకు రుణాలు ఇవ్వకుండా మొండి చేయి చూపించారన్నారు. ఎంబీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఒక్క పైసా నిధులు ఇవ్వలేదన్నారు. బీసీలపైన బీఆర్ఎస్ పార్టీకి అంత ప్రేమ ఉంటే కులగణనను ఎందుకు ఆహ్వానించలేదని మరో ప్రశ్న వేశారు. కులగణనపైన కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు ఎందుకు పాల్గొనలేదని అన్నారు. సామాజిక, ఉపాధి, విద్యా, రాజకీయంగా బీసీ వాటా కులగణనతో తేలిపోతుందని... దానికి అనుగుణంగా వాటా దక్కుతుందన్నారు. రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తున్నట్లు కవిత ఆరోపణల్లో అర్థం లేదన్నారు. గందరగోళాన్ని సృష్టించడం కోసం ఆమె డ్రామాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 3 వ తేదీన బహిరంగ సభ నిర్వహిస్తామని కవిత అంటున్నారని.. సభ నిర్వహించడానికి కవిత ఎవరు అంటూ విరుచుకుపడ్డారు. కవిత నాయకత్వంలో జరిగే సభకు బీసీలు ఎవరూ హాజరుకావొద్దని పిలుపునిచ్చారు.

## సంక్రాంతి నుంచి
# రైతు భరోసా

మొదటి పేజీ తరువాయి

రైతు భరోసా కు సంబంధించి పెట్టుబడి సహాయం సాగులో ఉన్న భూమికి మాత్రమే అందించడం తమ ముఖ్యఉద్దేశ్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతు భరోసా పథకాన్ని ఈ సంక్రాంతి నుంచి ఆరంభించే క్రమంలో భాగంగా శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రీమోట్ సెన్సింగ్ డేటా ఆధారంగా సాగు విస్తీర్ణాన్ని అంచనా వేయగల వివిధ కంపెనీ ప్రతినిధులతో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సాగు చేసిన భూములను వ్యవసాయ విస్తీర్ణాధికారుల ద్వారా ఎప్పటికప్పుడు రైతు వారి నమోదు చేయడం జరుగుతుందని, దానితో పాటు పథకం అమలులో ఖచ్చితత్వం కోసం ఉపగ్రహ డేటాలో గ్రామాల వారీ సర్వే నెంబర్ల వారీగా సాగులో ఉన్న భూముల విస్తీర్ణం, సాగును అనువు గాని విస్తీర్ణంతో పాటు ప్రస్తుతం ఏ పంట ఎంత విస్తీర్ణంలో సాగైందీ వంటి వివరాలను రైతుభరోసా పథకం అమలుతో పాటు, భవిష్యత్తులో చేపట్టనున్న పంటల భీమా అమలుకు, అలాగే పంటల ఆరోగ్య స్థితి, పంటల ఎదుగుదల, చీడపీడలను ఆరంభములోనే గుర్తించడం, వరదలు, తుఫానుల వల్ల జరిగే పంటనష్టాన్ని అంచనా వేయడంలో నూతన సాంకేతికను అందిపుచ్చుకోవడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని తెలిపారు. ఈ సందర్భముగా ఈ సమావేశానికి హాజరైన వివిధ కంపెనీల ప్రతినిధుల వారు ఆ దిశగా ఇంతకు ముందు చేపట్టిన ప్రాజెక్ట్ వివరాలతో పాటు, శాంపిల్ గా వారు చేసిన రెండు మండలాల వివరాలను పంటల వారీగా గ్రామాల వారీగా ఈ రోజు వరకు సాగైన వివరాలను, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రి సమక్షంలో ప్రదర్శించారు. సాగుకు అనువు గాని ప్రాంతాలను డిజిటల్ మ్యాప్స్ ద్వారా చూపించారు. పంటలలో తలెత్తే చీడపీడలను ఆరంభంలో గుర్తించేలా ఆయా కంపెనీలు ఏఐ పరిజ్ఞానంలో తయారు చేసిన మోడల్స్ ను వివరించారు. అనంతరం మంత్రి వారిని పూర్తి వివరాలలో సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసిన సాంకేతిక కమిటీ వీటన్నిటిని పరిశీలించి మంత్రి వర్గ ఉపసంఘం నిర్ణయం మేరకు క్యాబినెట్ ఆమోదానికి పంపించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావు పాటు వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## 31న దావత్‌లు
# బంద్ చేసుకోండి

మొదటి పేజీ తరువాయి

మానవ సేవయే మాధవ సేవ అని పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా నాసరపుర కేంద్రంలోని అర్బన్ రెసిడెన్సియల్ బ్రిడ్జి స్కూల్‌లోని విద్యార్థులకు స్వెట్లర్లు, దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. డిసెంబర్ 31 దావత్‌లను బంద్ చేసి.. ఆ డబ్బుతో హాస్టళ్లను దత్తత తీసుకోవాలని రాష్ట్రంలోని యూత్, యువజన సంఘాలకు పిలుపునిచ్చారు.చలికాలంలో హాస్టల్‌లో వేడి నీళ్లు రాక, ప్రభుత్వం దుప్పట్లు ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని హరీశ్‌రావు తెలిపారు. గత 4 నెలల నుంచి మెస్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్ ఛానల్ పెట్టి రాష్ట్రంలో ఒక్క రూపాయి బిల్లు పెండింగ్ లేదని శాసనసభ సాక్షి గా చెప్పారని ప్రస్తావించారు. ఇదేనా గ్రీన్ ఛాలెంజ్ అని ప్రశ్నించారు. జీతం అగొచ్చు కానీ మెస్ బిల్లులు మాత్రం ఆగవు అన్న సీఎం మాట ఏమైందని నిలదీశారు. ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటుతున్నాయి కానీ చేతలు గడప దాటడం లేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి మాటల ముఖ్యమంత్రి తప్ప చేతల ముఖ్యమంత్రి కాదని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి పరిపాలన మీద పట్టు కోల్పోయారని.. ఈ ప్రభుత్వం ఫెయిల్ అనిపిస్తుందని చెప్పారు. అసెంబ్లీలో చెప్పిన మాటలు అమలు కాకపోవడం దారుణమని విమర్శించారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయడం లేదని మండిపడ్డారు. మహాలక్ష్మి, తులం బంగారం ఎటు పోయాయని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి మాటలు అధికారులు వినడం లేదా లేక ముఖ్యమంత్రి ఉత్త మాటలు చెప్పానని అధికారులకు చెబుతున్నారా అని సందేహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి అంటే అధికారులకు భయం లేదా విలువ లేదా.. గౌరవం లేదా అని నిలదీశారు. తక్షణమే అన్నిచోట్ల మెస్ చార్జీలు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. అన్ని శాఖలు మీ దగ్గర పెట్టుకొని ఎందుకు రివ్యూ చేయడం లేదని నిలదీశారు. ఢిల్లీ పైసలు ఇచ్చినా గల్లీ విడుదల చేయడం లేదని విమర్శించారు. రూ.1300కి పెంచిన మెస్ ఛార్జిలు ఇప్పటికీ అమలు కాలేదని తెలిపారు. అర్బన్ రెసిడెన్షియల్‌లో రూ.1,050 మెస్ ఛార్జిలు మాత్రమే ఇస్తున్నారని పేర్కొన్నారు. 1 నుంచి 7 తరగతి వరకు 1300, ఎనిమిదో తరగతికి రూ.1500 మెస్ ఛార్జిలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాస్మోటిక్ ఛార్జిలు ఇంకా 100 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని.. వాటిని150 రూపాయలకు పెంచి ఇవ్వాలన్నారు. తల్లిదండ్రులకు దూరంగా రెసిడెన్షియల్ స్కూళ్లలో ఉన్న విద్యార్థులపై ప్రభుత్వం మరింత బాధ్యతగా ఉండాలని హరీశ్‌రావు సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి ఏ విషయంలో కూడా మాట నిలుపుకోలేదని హరీశ్‌రావు విమర్శించారు. ఏ విషయంలోనూ చెప్పిన మాటకు క్షేత్రస్థాయిలో పొంతన లేదని అన్నారు. అసెంబ్లీ లో చెప్పినట్లుగా తక్షణమే మెస్ బిల్లులు, కాస్మోటిక్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# వార్షిక తనిఖీలలో భాగంగా సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయాన్ని సందర్శించిన ఐజి శ్రీ సత్యనారాయణ

**సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయాన్ని తనిఖీ చేసిన గౌరవ మల్టీ జోన్-2 ఐజి శ్రీ సత్యనారాయణ ఐపియస్.**

**గత సంవత్సరంతో పోలిస్తే క్రైమ్ రేట్ పెరిగినప్పటికీ, క్రైమ్ డిటెక్షన్, లా అండ్ ఆర్డర్ లో సంగారెడ్డి జిల్లా పోలీసుల పనితీరు బాగుంది.**

**సంగారెడ్డి జిల్లా**
**తెలుగు వెలుగు ప్రతినిధి**

వార్షిక తనిఖీలలో భాగంగా ఈ రోజు తేది: 28.12.2024 నాడు, సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయాన్ని సందర్శించిన గౌరవ మల్టీ జోన్-2 ఐజి శ్రీ సత్యనారాయణ ఐపియస్ గారికి పుష్ప గుచ్చం అందించిన జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐపియస్ గారు, అనంతరం ఐజి గారు పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ నందు గౌరవ వందనం స్వీకరించారు. సిబ్బందికి టర్న్ అవుట్ మరియు మాబ్రిల్ డ్రిల్, వెపన్ డ్రిల్ తనిఖీ చేశారు. అనంతరం ఆర్ముడ్ రిజర్వ్ కార్యాలయంలో ఆ విధంగా రికార్డులను, ఆయుధగారాన్ని తనిఖీ చేశారు. మోటార్ వెహికల్ సెక్షన్ నందు ఇన్స్పెక్షన్ చేస్తూ ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ వెహికల్ కండిషన్, రికార్డు మెయింటెనెన్స్ తదితర అంశాల గురించి తనఖీ చేయడం జరిగింది. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలోని అడ్మిన్ విభాగంలో వివిధ సెక్షన్లలో పనిచేసిన సిబ్బందితో ఐజి గారు మాట్లాడుతూ.. సిబ్బంది బిల్స్ ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని, పోలీస్ సిబ్బంది 24 లి 7 విధులలో బిజీగా ఉంటారని, వారికి రావాల్సిన ఇంక్రిమెంట్స్, సరెండర్ లీవ్స్, రివార్డులు, అవార్డులు, సర్వీస్ బుక్ మెయింటెనెన్స్ వంటి విషయాలను గుర్తు చేయాల్సిన బాధ్యత అడ్మిన్ విభాగము సిబ్బందిగా మీపై ఎంతగానో ఉందని పై విషయాలను అడ్మిన్ విభాగం అధికారి ఏవో ఇ. కళ్యాణి గారు మానిటర్ చేస్తూ సిబ్బంది యొక్క వెల్ఫేర్ చూడాలన్నారు. అనంతరం యస్.బి, డి.సి.ఆర్.బి సెక్షన్లను తనిఖీ చేస్తూ రికార్డులను పరిశీలించారు. సిబ్బంది ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన విధులను పూర్తి నిబద్ధతతో నిర్వహించాలని ఏ రికార్డు కూడా పెండెన్సీ లేకుండా ప్రతి ఒక్క రికార్డును అప్డేట్ చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా యస్.హెచ్.ఓ.లకు వివిధ క్రైమ్ లలో సలహాలు సూచనలు అందించాలని అన్నారు. ఎస్.బి, డి.సి.ఆర్.బి అనేవి జిల్లా పోలీస్ శాఖకు ప్రధాన మైనవని, వివిధ కేసులలో నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ చేయాల్సిందిగా ఇన్వెస్టిగేషన్ అధికారులకు సలహాలు సూచనలు ఇవ్వాలని గుర్తు చేశారు .అదేవిధంగా ఎస్పి జిల్లాలో ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా క్షేత్ర స్థాయిలో నిఘా ఉంచాలన్నారు.అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి మీడియాతో మాట్లాడుతూ... జిల్లాలు వేరైనప్పటి నుండి సంగారెడ్డి జిల్లాలో సిబ్బంది కొరత ఉన్నప్పటికీ జిల్లా యంత్రాంగం అంతా క్రైమ్ డిటెక్షన్, లా అండ్ ఆర్డర్ విషయాలలో, మాదకద్రవ్యాల నిర్మూలన, ట్రాఫిక్ సమస్యను నియంత్రించడం వివిధ బందోబస్తులలో పూర్తిస్థాయిలో విధులు నిర్వహించడం జరుగుతుందని, ఐజి గారు వివరించారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం క్రైమ్ రేట్ పెరిగినప్పటికీ సంగారెడ్డి జిల్లా పోలీస్ శాఖ అవలంబిస్తున్న వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు, ప్రజల వెల్ఫేర్ కొరకు చేపట్టిన కార్యక్రమాలు అభినందనీయం అన్నారు. జిల్లా ఎస్పీ గారి ప్రత్యేక చొరవతో ట్రాఫిక్ రద్దీని





నియంత్రించడానికి కొత్తగా ట్రాఫిక్ ఈ బైక్స్ ను ప్రారంభించడం జరిగిందని, అదేవిధంగా ఎక్కువ ట్రాఫిక్ సమస్యలు ఉన్న ప్రాంతంలో ట్రాఫిక్ డైవర్షన్స్, కొన్ని యూటర్న్ ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో ప్రధానంగా రహదారులైన రెండు నేషనల్ హైవేలు ఉన్నాయని, ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మాదకద్రవ్యాల నిర్మూలనకు %యా- ఛీఎ% ను ఏర్పాటు చేసి సత్:ఫలితాలు రాబట్టడం జరుగుతుందన్నారు. జిల్లా పోలీసుల పనితీరును అభినందించారు.అదేవిధంగా డిసెంబర్ 31 న్యూ ఇయర్ వేడుకలకు సంబంధించి ఎలాంటి అల్లర్లు గొడవలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. యువత మద్యం సేవించి, డ్రంకెన్ కండిషన్లో వాహనాలు నడపడం, పార్టీలలో డీజేలు ఏర్పాటు చేయడం నిషేధమని, జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా 30,30%ఝ% పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని, జిల్లా పోలీస్ శాఖకు సహకరించవలసిందిగా జిల్లా ప్రజలను కోరడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి అడ్మిన్ ఎ. సంజీవ రావ్, డిటీసీ అదనపు ఎస్పీ శ్రీనివాస్ రావ్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ. కళ్యాణి డీఎస్పీ లు సత్యయ్య గౌడ్, రవీందర్ రెడ్డి, రాంమోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి జిల్లా ఇన్స్పెక్టర్, ఆర్.ఐలు తదితరులు ఉన్నారు.

# ఏడాది సెలవుల ప్రకటన.. ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్ శాంతికుమారి..!!

**తెలుగు వెలుగు ప్రతినిధి**

2025 సంవత్సరానికి గాను సాధారణ, ఆప్షనల్ హాలిడేస్‌ను సర్కార్ ఖరారు చేసింది. ఈ ఏడాదిలో మొత్తంగా 27 సాధారణ, 23 ఆప్షనల్ హాలిడేస్ కలిపి మొత్తం 50 సెలవులు ఉన్నాయి.ఈ మేరకు శుక్రవారం రాత్రి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు.

**సాధారణ, ఆప్షనల్ సెలవులు ఇలా..**

నూతన సంవత్సరం 1-జనవరి, భోగి 13-జనవరి, సంక్రాంతి/పొంగల్ 14-జనవరి, గణతంత్ర దినోత్సవం 26-జనవరి, మహా శివరాత్రి 26-ఫిబ్రవరి, హోలీ 14-మార్చి, ఉగాది 30-మార్చి, రంజాన్ 31-మార్చి, రంజాన్ (మరునాడు) 1-ఏప్రిల్, జగ్జీవన్ రాం జయంతి 5-ఏప్రిల్, శ్రీరామ నవమి 6-ఏప్రిల్, అంబేద్కర్ జయంతి 14-ఏప్రిల్, గుడ్ ఫ్రైడే 18-ఏప్రిల్, బక్రీద్ 7-జూన్, మొహర్రం 6-జూలై, బోనాలు 21-జూలై, స్వాతంత్ర దినోత్సవం 15-ఆగస్టు, కృష్ణాష్టమి 16-ఆగస్టు, వినాయకచవితి 27-ఆగస్టు, మిలాద్-ఉన్-నబీ 5-సెప్టెంబరు, బతుకమ్మ 21-సెప్టెంబరు, మహాత్మాగాంధీ, జయంతి/విజయదశమి 2-అక్టోబరు, జయదశమి మర్నాడు 3-అక్టోబరు, దీపావళి 20-అక్టోబరు, కార్తీక పౌర్ణమి 5-నవంబరు, క్రిస్మస్ 25-డిసెంబరు, బాక్సింగ్ డే 26-డిసెంబర్.




## తెలంగాణ అసెంబ్లీ ఒక రోజు ప్రత్యేక సమావేశం.. కారణం ఇదే..!!

**తెలుగు వెలుగు ప్రతినిధి**

తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ముగిసిన కొద్దిరోజుల్లోనే అత్యవసరంగా ఒకరోజు సమావేశం నిర్వహించనున్నారు. సోమవారం (30 డిసెంబర్, 2024) ప్రత్యేకంగా అసెంబ్లీ సమావేశం కానున్నది.సోమవారం ఉదయం 10 గంటలకు సభ ప్రారంభమవుతుంది.

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల అసెంబ్లీ సమావేశం నిర్వహించి సంతాపం ప్రకటించనున్నారు. సంతాప దినాల్లో భాగంగా దివంగత మన్మోహన్ సింగ్ కు శాసన సభ నివాళులు అర్పించనుంది.మాజీ ప్రధాని, సీనియర్ కాంగ్రెస్ నేత మన్మోహన్ సింగ్ (92) గురువారం(డిసెంబర్ 26) మరణించిన విషయం తెలిసిందే. శ్వాస కోశ సంబంధిత సమస్యలతో ఢిల్లీ ఎయిమ్స్ లో చేరిన ఆయన చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు.మన్మోహన్ దేశానికి చేసిన సేవను గుర్తిసూ వారం రోజులు సంతాప దినాలు నిర్వహించనున్నట్లు సీడబ్ల్యూసీ నిర్ణయించింది. అదే విధంగా దేశ వ్యాప్తంగా 1 జనవరి 2025 నుంచి వారం రోజుల పాటు సంతాప దినాలు పాటించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. సంతాప దినాల్లో భాగంగా సోమవారం తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో ఆయనకు నివాళులు అర్పించనుంది. దశాబ్దాల పాటు దేశ రాజకీయాల్లో చక్రం తిప్పిన మన్మోహన్ సింగ్.. రెండు సార్లు దేశ ప్రధానిగా బాధ్యతలు నిర్వహించారు. 2004 నుంచి 2014 వరకు ప్రధానిగా ఉన్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు హయంలో 1991నుంచి 1996 వరకు ఆర్థిక మంత్రిగా అనేక ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు.సంక్షోభంలో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థను తన వ్యూహచతురతో గాడిన పెట్టారు. ఐదుసార్లు రాజ్య సభ్యుడిగా పనిచేసిన మన్మోహన్ సింగ్.. 1987లో భారత ప్రతిష్టాత్మక అవార్డు పద్మ విభూషన్ అందుకున్నారు.వివాద రహితుడిగా పేరుతెచ్చుకొని అందరి మన్ననలు పొందిన మన్మోహన్ సింగ్ కు నివాళులు అర్పించడానికి సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహిస్తుంది తెలంగాణ అసెంబ్లీ.





# ఎమ్మెల్సీ కవితక్క నాయకత్వంలోనే బిసి కులాలకు న్యాయం జరుగుతుంది.

**గుంజపడుగు హరిప్రసాద్ బిసి కులాల సంఘాల నాయకుడు...**

**తెలుగు వెలుగు ప్రతినిధి**
**కరీంనగర్ డిసెంబర్ 28**

శనివారం కరీంనగర్‌లో జరిగిన సమావేశంలో గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ..హైదరాబాదులో కవితక్క నివాసంలో నిన్న జరిగిన సమావేశానికి వచ్చిన బీసీ కులాల సంఘాల మద్దతు కవితక్కకు వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ నాయకుల కాళ్ళ కింద భూమి కదులుతుంది.అందుకే వారు అనాలోచితంగా కవితక్క మీద విమర్శకులు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,కవితక్క పైన చేసిన వ్యాఖ్యలను యావత్తూ బీసీ సమాజం తీవ్రంగా ఖండిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు నూట ముప్పై బిసి కులాలు ఉంటే శుక్రవారం కవితక్క నివాసంలో జరిగిన సమావేశంలో డెబ్బై శాతం బిసి కులాలు హాజరై కవితక్క నాయకత్వంలో బీసీ ఉద్యమానికి సంపూర్ణ మద్దతును ప్రకటించారు. బిసి ల నుండి కవితక్కకు వచ్చిన స్పందన చూసిన తర్వాతనే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇష్టమొచ్చిన రీతిలో మాట్లాడుతున్నారు.కవితమ్మ బీసీ కాదని కవితమ్మకు బీసీలకు ఏం సంబంధం అని ఇలా మాట్లాడుతున్నారు. అలా అయితే బీసీల గురించి మాట్లాడే రాహుల్ గాంధీది బీసీ వర్గమా. తెల్లారి నోరు తెరిస్తే బీసీల గురించి అబద్ధపు హామీలు ఇస్తూ బీసీలకు రిజర్వేషన్ గురించి చెప్పి కులగనున చేస్తాం అనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ది కూడ బీసీ వర్గం కాదు వీళ్ళది ఏ వర్గమో ఆది శ్రీనివాస్ చెప్పాలి. బీసీ అయితేనే బీసీల గురించి మాట్లాడాలా. అలా ఎక్కడైనా ఉందా అది కాంగ్రెస్ రాజ్యాంగమా అని బీసీ కులాలు ప్రశ్నిస్తున్నాయి.ఎమ్మెల్సీ కవితక్క బీసీ సంక్షేమం కోసం, బీసీల ఐక్యత కోసం, బీసీల బాతుకులను బాగు చేయడం కోసమే కవితక్క ముందుకు వచ్చింది. ఈరాష్ట్రాన్ని ఎక్కువ కాలం పరిపాలించింది కాంగ్రెస్ పార్టీ స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలకు పైగా అయినా కూడ బిసిలను వారి పార్టీ గాలికి వదిలి బీసీలను కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా చూసిందే తప్ప



బీసీల బతుకులు బాగు చేయాలని వారేన్నడు ప్రయత్నం చెయ్యలేదు. ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులాల సంక్షేమం జరిగిందంటే అది కేవలం తెలంగాణ తోలి ముఖ్యమంత్రి కేసీఆర్ ద్వారానే జరిగింది అది చేనేత రంగం దూసుకున్న, ముదిరాజులకు చాప పిల్లల పెంపకమైన, గొల్ల కురుమలకు గొర్ల పంపిణీ అయినా, రజక నాయీబ్రాహ్మణులకు ఉచిత విద్యుత్ అయిన ఇలా అనేక కార్యక్రమాలు కేసీఆర్ నాయకత్వంలోనే జరిగినాయి మరి ఆరోజు కూడ కవితక్క బీసీల పక్షాన పోరాడుతుంది.కవితక్క చిత్తశుద్ధిని చెంకించాల్సిన అవసరం కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదు ముందు మీ నాయకత్వాన్ని బీసీలను ఎందుకు మోసం చేస్తున్నారో ముందు మీ పార్టీని ప్రశ్నించండి తెలంగాణలో అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం గడిచింది ఇప్పటికీ నలబై రెండు శాతం రిజర్వేషన్ ఊసే లేదు సంవత్సర కాలంగా బీసీలను అన్యాయానికి మోసానికి గురిచేస్తుంది కాంగ్రెస్ పార్టీ ఇది మీ పార్టీని ప్రశ్నించాల్సింది పోయి బీసీలను పక్షాన నిలిచే కవితక్క గురించి ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడితే బీసీ లందరూ కూడ తగిన బుద్ధి చెబుతారని బిసి కుల సంఘాల నాయకుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు బహిరంగ లేఖ..!!

**తెలుగు వెలుగు ప్రతినిధి**

రాష్ట్రంలో కందుల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మద్దతు ధరపై 400 రూపాయల బోనస్ ఇచ్చి కంది రైతులను ఆదుకోవాలని కోరారు.

**ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు బహిరంగ లేఖ రాశారు.**

రాష్ట్రంలో సుమారు 6 లక్షల ఎకరాల్లో 2.5లక్షల మెట్రిక్ టన్నుల కందులు ఉత్పత్తి అయ్యే అవకాశం ఉందని హరీశ్‌రావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో, వరంగల్ రైతు డిక్లరేషన్‌లో భాగంగా కందులకు మద్దతు ధరతో పాటు అదనంగా 400 రూపాయల బోనస్ చెల్లిస్తామని హామీ ఇచ్చి రైతులను నమ్మించారని అన్నారు. కానీ ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం కందుల కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా బహిరంగ మార్కెట్‌లో రైతులు కనీస మద్దతు ధర పొందే అవకాశం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.కందులకు మద్దతు ధర 7,550 ఉంది కానీ బహిరంగ మార్కెట్‌లో 6500 నుంచి 6800 మించి క్వింటాలుకు చెల్లింపు జరగడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని హరీశ్‌రావు తెలిపారు. ప్రతి క్వింటాలు పైన మద్దతు ధరతో పోలిస్తే రైతులు 800 రూపాయలు నష్టపోతున్నారని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే రైతులు మరింత నష్టపోయే అవకాశం ఉన్నట్టు కనిపిస్తున్నదని అన్నారు.కాబట్టి వెంటనే ప్రభుత్వం కంది రైతుల పట్ల నిర్లక్ష్యం వీడి.. వారి గోస తీర్చడానికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ కంది కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని కోరారు. అలాగే రైతులకు మద్దతు ధర అందేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా వరంగల్ రైతు డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం మద్దతు ధరపై 400 రూపాయల బోనస్ కూడా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.



# ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియ నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలి

**ఖమ్మం జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**



ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియ నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ గారు ఈరోజు ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో సమావేశం ఏర్పాటు ఏర్పాటుచేసి అధికారులకు చెప్పడం ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సర్వే చేసేటప్పుడు అడిగే సమాచారం డాక్యుమెంట్లు సర్వేకు వస్తున్నట్లు ముందుగా సమాచారం అందించి వెళ్లాలని ఇంటికి వచ్చినది సహకరించాలనివారికి తెలియజేయాలని అప్పుడే సమాచార సేకరణ త్వరగా జరుగుతుందని . సర్వేలో సమాచారం సేకరిస్తున్నప్పుడు ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలని ఇంట్లో ఎంతమంది సభ్యులు ఉంటున్నారు ఎన్ని కుటుంబాలు ఉంటున్నాయి అనేది తెలుసుకోవాలని అంతే వారి ఉంటున్నటువంటి ఇల్లు వారిదే నా కాదా రెంట్ కు ఉంటున్నారా ఆ ఇల్లు ఎవరిది అనే సమాచారం తెలుసుకోవడం కోసం సంబంధిత డాక్యుమెంట్లని పరిశీలించాలని అని అన్నారుఇందిరమ్మ సర్వే ప్రక్రియలలో ఎటువంటి తప్పులకి వీలు లేకుండా సమాచారం సేకరణ చేయాలని ప్రతి ఇంటి దగ్గర వారి ఫోటో ఇంటి ఫోటో అప్లోడ్ చేయాలని కచ్చితంగా డాక్యుమెంట్స్ ని పరిశీలించాలని వివరించడం జరిగినదికొత్తగా వచ్చిన వార్డ్ ఆఫీసర్లకు కమిషనర్ ఎలా చేయాలనే శిక్షణ ఇస్తూ డివిజన్లో ఎవరికైతే ఎక్కువగా ఫాన్స్ ఉన్నాయో వారికి కొత్తగా వచ్చిన వార్డ్ ఆఫీసర్లను ఇచ్చి సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు

# తిరుమల తిరుపతి స్వామివారి సేవలో హుజురాబాద్ వాసి పంజాల కృష్ణ.

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 28**

కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల తిరుపతి ఆలయ ప్రాంగణంలో వరహాల స్వామి ఆలయలో పలు సేవలలో భాగంగా.,కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ వాస్తవ్యుడు పంజాల కృష్ణ,ఈనెల23 నుండి 29వరకు.. అన్నదానం,కళ్యాణకట్ట,సేవలో పాల్గొనున్నారు, గతంలో కూడా వీరు స్వామివారి సేవలో,లక్కీ టిప్ ద్వారా స్వామివారి సుప్రభాత,అంగప్రక్షణ సేవలో పాల్గొని ఆ స్వామివారి కృపకు పాత్రులు అయినారు.ఈ సందర్భంగా పంజాల కృష్ణ మాట్లాడుతూ..స్వామివారి ఆలయ ప్రాంగణ సన్నిధిలోనీ సేవలో పాల్గొనడం పూర్వజన్మ పుణ్యమని ఇలాంటి అవకాశం మాకు దక్కడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు..వారి కుటుంబ సభ్యులు సన్నిహితులు,హుజురాబాద్ ప్రాంత ప్రజలు తిరుమల ఆలయ ప్రాంగణంలో పలు సేవా కార్యక్రమంలో పాల్గొనడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వాసు వెంకన్న,సతీష్,హర్షవర్ధన్,లక్ష్మణ్,వంశీ, ఉన్నారు..



## మాజి భారత ప్రధాని మన్మోహన్ సింగ్ గారి సంతాప సభ

**తెలుగు వెలుగు ప్రతినిధి**

మాజి భారత ప్రధాని మన్మోహన్ సింగ్ గారి సంతాప సభ నేడు ఉదయము కూకట్ పల్లి నియోజకవర్గము కాంగ్రెస్ పార్టీ ఆఫీసు లొ ఏ బ్లాక్ అద్యక్షులు డాక్టర్ పి నాగిరెడ్డి అద్యక్షతన జరిగింది. ఇట్టి కార్యక్రమం లో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీ బండి రమేష్, వివిధ దివిజన్ అద్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు , మార్కెట్ కమిటీ చైర్మన్ సభ్యులు, పాల్గోని వారు దేశానికి సేవలను గుర్తు చేసుకున్నారు వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు



## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 28**

నారాయణఖేడ్ మున్సిపాలిటీకి చెందిన కుమ్మరి పండరి గారి ఆసుపత్రి వైద్య ఖర్చులకు కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 60,000 రూపాయల చెక్కును లబ్ధిదారునికి అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు తాజా మాజీ జడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, బాన్సువాడ మున్సిపల్ వైస్ చైర్మన్ జూబెర్,టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అంజా గౌడ్, తాజా మాజీ సర్పంచ్ వెంకటేశం, నాయకులు సంజు కుమార్, శాంతాబాయి, విజయ్, బాన్సువాడ నాయకులు అఫ్రోజ్,గణేష్,రమేష్ తదితరులు ఉన్నారు.



## రైతులకు రుణమాఫీ చేయాలని పోస్ట్ కార్డుతో ఉద్యమం

**కూసుమంచి తెలుగు వెలుగు డిసెంబరు 28**

కూసుమంచి మండలం తూరకగూడెం గ్రామంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రుణమాఫీ కానీ రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి అయ్యా మారుణమాఫీ చేయాలని పోస్ట్ కార్డులు తురక గూడెం పోస్ట్ ఆఫీస్ లో ఈరోజు వేయడం జరిగింది ఈ సందర్భంగా రైతు మండల, గ్రామ నాయకులు తాళ్ళూరి. వెంకటేశ్వరరావు, పుసూలూరి ఉపేందర్ రావు, కన్నెబోయిన. వీరబాబు, వెంకన్న,బర్రా. రజిత, ఉప్పమ్మ తదితరులు పాల్గొన్నారు



## శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయమునకు విరాళం

**కొడిమ్యాల:డిసెంబర్28(తెలుగు వెలుగు).**

కొడిమ్యాల మండల కేంద్రంలో నిర్మాణం జరుగుతున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయమునకు గౌరాపూర్ వాస్తవ్యులు శ్రీ కృష్ణ తేజ సిమెంట్ బ్రిక్స్ (పూడూరు) యజమాని మార్క మనోహర్ -రమ్య,కుమారుడు శ్రీ కృష్ణ తేజ,కూతురు శ్రీహన్విత,తల్లిదండ్రులు భూమయ్య-మల్లవ్వ లు ఆలయానికి "శాశ్వత చందా దారులుగా"25,116/-(ఇరువై అయిదు వేల నూట పదహారు)ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయానికి ధన రూపేనా సహకరించిన దాతలకు అర్చకులు నాగరాజు రమేష్ తీర్థ ప్రసాదములు అందజేసి స్వామివారి మంగళ శాసనములతో ఆశీర్వదించారు. ఆలయ నిర్మాణానికి,అభివృద్ధికి సహకరించిన దాతల కుటుంబానికి నిర్మాణ కమిటీ, భక్తులు, గ్రామస్తుల తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.





## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

కల్హేర్ మండలం ఖానాపూర్ (%ఖ%) గ్రామానికి చెందిన మూడ్ విఠ్య నాయక్ గారు మరణించినందున వారి పార్థీవదేహానికి నివాళులు అర్పించి వారి కుమారులకు మనో ధైర్యం తెలిపి మీకు అన్ని రకాలుగా నేను అండగా ఉంటానని హామీ ఇచ్చిన గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు శ్రీ మహారెడ్డి భూపాల్ రెడ్డి గారు వారితో పాటు మాజీ జడ్పీటీసీ నర్సింహా రెడ్డి గారు, మాజీ ఎంపీటీసీ అంజయ్య సాగర్,మాజీ ఉపసర్పంచ్ ప్రభు, ప్రశాంత్ సాగర్,బిక్య నాయక్ టీచర్,రామ్లానాయక్ పవార్ సింగ్,హర్యా నాయక్ భీల్యా నాయక్ మూడ్ దేవిసింగ్ శివరామ్ నాయక్ బొట్టు చందర్ నాయక్ తదితరతాండా వాసులున్నారు.



## మృతుని కుటుంబానికి పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి సిర్గాపూర్ డిసెంబర్ 28**

నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండలం ఖాజాపూర్ గ్రామానికి చెందిన రాసారం సోఫాన్ మొన్న విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు తాజా మాజీ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సంజీవు రావు పాటిల్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు బషీర్, రాజా మాజీ సర్పంచ్ లుచ్చా నాయక్, మాజీ ఎంపీటీసీ రమేష్ నాయకులు తుకారం మహారాజ్, శంకర్, మారుతి పటేల్, అమృత రావు, తులసి రామ్, ధనరాజ్ తదితరులు ఉన్నారు.



## భరత్ నగర్ కాలనీ అయ్యప్ప స్వామి దేవాలయం ఊరేగింపులో పాల్గొన్న పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని భరత్ నగర్ కాలనీ లో గల శ్రీ అయ్యప్పస్వామి దేవస్థానంలో జరిగిన శ్రీ అయ్యప్ప స్వామి వారి ఊరేగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి కృపాకర్, వాసి రెడ్డి బాలు, తూము నరేంద్ర పటేల్ ,సతయ్య మరియు అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.



## అన్నపురెడ్డిపల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్......

**అన్నపురెడ్డిపల్లి డిసెంబర్ 28 (తెలుగు వెలుగు ప్రతినిధి)**

సాధారణ తనిఖీల్లో భాగంగా కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ అన్నపురెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ను తనిఖీ చేశారు. ఈ సందర్బంగా సిబ్బంది యొక్క టర్న్ అవుట్, వారి కిట్లను పరిశీలించి సిబ్బందితో పరేడు నిర్వహించారు.ఆ తరువాత పోలీస్ స్టేషన్లోని రికార్డులను తనిఖీ చేసినారు.మండల పరిధిలోని గ్రామాల సమాచారం తెలుసుకున్నారు.రౌడీ షీట్లను, సస్పెక్ట్ లను ఎం ఓ లను ఎప్పటికప్పుడు చెక్ చేయాలని తెలిపినారు.రాత్రి సమయంలో గస్తీలు పెంచాలని అన్ని ప్రాంతాల మీద నిఘా ఉంచాలని తెలియజేశారు.సిబ్బందికి పలు సూచనలు చేస్తూ, మండలంలో అసాంఘిక కార్యకలాపాలు జరగనివ్వకుండా చూడాలని, ముఖ్యంగా కోడిపందాలు, పేకాట స్థావరాలపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.సిబ్బంది యొక్క సమస్యలు ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జూలూరుపాడు సిఐ ఏ. ఇంద్రసేనారెడ్డి, అన్నపురెడ్డిపల్లి ఎస్ఐ చంద్రశేఖర్, జూలూరుపాడు ఎస్ఐ రవి పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ కార్మికుల రెండవ రోజు సమ్మె

### గ్రామపంచాయతీ కార్మికుల రెండవ రోజు టోకెన్ సమ్మె.

**తెలుగు వెలుగు ఖమ్మం డిసెంబర్ 28**

జేఏసీ ఖమ్మం రూరల్ మండలం.గ్రామపంచాయతీ కార్మికులు సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా 27 28 తారీకులలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల జేఏసీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టోకెన్ సమ్మె ఖమ్మం రూరల్ మండలంలో రెండవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా సమ్మె శిబిరాన్ని సందర్శించిన సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెరుమాళ్ళపల్లి మోహన్ రావు మాట్లాడుతూ 2023 ఆగస్టు నుండి సెప్టెంబర్ చివరి వరకు సాగిన నిరవధిక సమ్మె సందర్భంగా ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామపంచాయతీ సమ్మె శిబిరాల దగ్గరకు వచ్చి 2023 డిసెంబర్ 9న కాంగ్రెస్ పార్టీ అధికారం వస్తుందని అధికారులకు రాగానే మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి కనీస వేతనాలు అమలు చేస్తానని అలాగే కేటగిరీల వారీగా కార్మికులు గుర్తిస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటుతున్న ఇప్పటివరకు ఇచ్చిన హామీ ఏ ఒక్కటి అమలు చేయలేదని వెంటనే అమలుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మరో నిరవధిక సమ్మెకు సిద్ధం అవుతామని హెచ్చరిక చేశారు. సమ్మెలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా కార్యదర్శి అనుముల నరేందర్ రెడ్డి తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సంఘం యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి కోరిని నాగరాజు సిఐటియు మండల నాయకులు ఏర్పుల శ్రీనివాసరావు మరియు జేఏసీ నాయకులు వంగర ధర్మేంద్ర పి వెంకన్న కే కృష్ణ డి ఉపేంద్ర రాధా అమృతమ్మ లక్ష్మయ్య ఏసు వెంకన్న లింగయ్య మల్లయ్య అనురాధ శ్రీను తదితడు పాల్గొన్నారు.ఉదయం 10 గంటలకు ప్రారంభమై సాయంకాలం వరకు ఖమ్మం రూరల్ మండలం మండల్ ప్రజా పరిషత్ కార్యాలయం జలగనగర్ ముందు సమ్మె కొనసాగించారు.అభినందనలు కృతజ్ఞతలు ? పెరుమాళ్ళపల్లి మోహన్ రావు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి.




## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన

### మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 28**

నారాయణఖేడ్ మండలం నాగాపూర్ గ్రామానికి చెందిన ఫుల్ సింగ్ గారి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 22,000 రూపాయల చెక్కును లబ్ధిదారునికి అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితో పాటు మండల తాజా మాజీ జెడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మున్సిపల్ మాజీ చైర్మన్ నజీబ్, నాయకులు అంజా గౌడ్, విజయ్, కిషన్ నాయక్, లక్ష్మణ్ నాయక్ తదితరులు ఉన్నారు.



## కాశమ్మ విగ్రహ ప్రతిష్టాపన.

### సదాశివపేట లోని 11వ వార్డు కౌన్సిలర్ ఓదెల రాజేశ్వరి మాణిక్ రావు ఆధ్వర్యంలో కాశమ్మ విగ్రహ ప్రతిష్టాపన నిర్వహించడం జరిగింది.

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట)**

మొదటగా విగ్నేశ్వర పూజా కార్యక్రమాలు పుణ్యాహవాచనము, దేవత ఆవాహన, అగ్ని ప్రతిష్ట, జనాది, ధ్యానాది, శయది వాసములు, తదుపరి యంత్ర విగ్రహ ప్రతిష్ట, బలి ప్రధానం, పూర్ణహుతి పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.చివరగా కాశమ్మ విగ్రహ ప్రతిష్టాపన వార్డు కౌన్సిలర్ రాజేశ్వరి మాణిక్ రావు దంపతుల చేతుల మీదుగా ప్రతిష్టించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ రఘునందన్ రావు, బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, నాయకులు రాజేశ్వరరావు దేశ్పాండే, కొవ్వూరి సంగమేశ్వర్, జగన్ , శ్రీనివాస్ , శ్రీశైలం, చిదానందం, విజయ్ కుమార్, ఆకుల పాండు, మనోహర్, ఆకులకృష్ణ, మురళి, శ్రీ మాణిక్ ప్రభు మందిర భక్త బృందం పట్టణ నాయకులు మరియు భారీగా భక్తులు పాల్గొన్నారు.పాల్గొన్న భక్తులందరికీ మహా అన్నప్రసాద కార్యక్రమం చేపట్టడం జరిగింది.



# బీమా చెక్కులు పంపిణీ చేసిన

## ఎంపీ రఘురాం రెడ్డి

**రూ.95 లక్షల టాటా ఏఐయూ బీమా చెక్కు పంపిణీ చేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి**

**వైరాకు చెందిన లబ్ధిదారురాలికి అందజేత**

**టాటా సంస్థ సేవలను కొనియాడిన రామసహాయం**

**డిసెంబర్ 28 ఖమ్మం తెలుగు వెలుగు**

ఖమ్మం: వైరాకు చెందిన చెరుకుపల్లి సీతయ్య అనే ఓ ప్రైవేటు చిరుద్యోగి అక్టోబర్ నెలలో తన ఇంటి వద్ద ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై.. చనిపోగా అతడి కుటుంబానికి టాటా ఏఐయూ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా మంజూరైన బీమా చెక్కును ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అందజేశారు. జెడ్పీ సెంటర్లో గల టాటా ఏఐయూ కార్యాలయానికి ఎంపీ రఘురాం రెడ్డి శనివారం వెళ్లి.. కంపెనీ ఉద్యోగులు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తో కలిసి రూ. 95 లక్షల చెక్కును మృతుడి భార్య చెరుకుపల్లి శైలజకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ..టాటా కంపెనీ వారు ఇంత పెద్ద మొత్తంలో బీమా అందించి..బాధిత కుటుంబానికి అండగా నిలవడం అభినందనీయమని అన్నారు.

**రతన్ టాటాకు ఎంపీ నివాళి..**

ప్రముఖ వ్యాపార దిగ్గజం రతన్ టాటా జయంతి సందర్భంగా..టాటా ఏఐయూ ఆఫీసులో టాటా చిత్రపటానికి ఎంపీ రామసహాయం పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. టాటా సంస్థ అంటే.. ప్రజలకు ఎనలేని నమ్మకం అని అన్నారు. వ్యాపారం, దాతృత్వంలో సాటి లేరని తెలిపారు. టాటా ట్రస్ట్ ద్వారా.. దేశవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారని గుర్తు చేశారు. ఇదే నమ్మకాన్ని, వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ఉద్యోగులను కోరారు.

ఈ కార్యక్రమంలో..: టాటా ఏఐయూ ఉన్నతాధికారి సురభి ముకుంద రామ, కాంగ్రెస్ నాయకులు స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, ఇతర







అధికారులు, ఉద్యోగులు శ్వేత, వి.వినోద్ కుమార్, దేవరపు రమేష్, ఉప్పలయ్య, వరప్రసాద్, నాగేందర్ రెడ్డి, కే. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పిజేఆర్ సేవలు చిరస్మరణీయం...

**సీఎల్పీ నేత పి.జనార్దన్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి ఘనం గా నివాళులర్పించిన...**

**కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి...**

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్ పల్లి నియోజకవర్గ లోని మూసపేట్ గుడ్ సెట్ రోడ్ లోని కర్కపెంటన్న ఆధ్వర్యంలో కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ సీఎల్పీ నేత పి.జనార్దన్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు షేరి సతీష్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఖైరతాబాద్ నియోజకవర్గ నుండి ఐదుసార్లు పి.జనార్దన్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు ఆయన చేసిన సేవలు అభివృద్ధి పనులు మరవలేనివని ఆయన గుర్తు చేశారు. పిజెఆర్ ఆశయాలు యువతకు ఆదర్శం అని ఆయన అన్నారు. కార్మిక నాయకుడిగా మంచి గుర్తింపు పొందారని దానికి తోడు తన రాజకీయ జీవితం ఆదర్శంగా నిలిచారని చెప్పారు, ప్రజలకు ఆయన చేసిన సేవలను గుర్తు చేస్తూ స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్క పెంటన్న, సంజీవరావు, సునీల్ యాదవ్, కర్క నాగరాజు, లక్ష్మీనారాయణ, నజీర్ బాయ్, రేష్మ, జెర్రిపాటి రాజు, సోను, అలీ భాయ్, ముస్తఫా, శ్రీధర్ చారి, బాబురావు, రామకృష్ణారెడ్డి, గిరి నాయుడు, జావేద్ భాయ్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# హైదర్ నగర్ డివిజన్లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హైదర్ నగర్ డివిజన్ కు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొడాలి రవికుమార్ ఆద్వర్యంలో తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమము శనివారం జరిగింది. భాగ్యనగర్ ఫేస్ – 3 లో శనివారం ఉదయం 10.00 గ. లకు ప్రారంభమైన టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సభ్యత్వ నమోదు ని పెద్ద ఎత్తున తీసుకున్నారు.




# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్కు ఘన నివాళి:

**సంతాప సభలో పాల్గొన్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**భద్రాద్రి కొత్తగూడెం తెలుగు వెలుగు బ్యూరో**

ఇల్లందు: కీర్తిశేషులు, మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ స్మరణార్థంగా ఇల్లందులో నిర్వహించిన సంతాప సభలో ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మన్మోహన్ సింగ్ దేశానికి ఆర్థికంగా బలాన్ని అందించిన గొప్ప నాయకుడిగా నిలిచారని, ఆయన ఆర్థిక సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థకు మేలికలిగించాయని పేర్కొన్నారుమన్మోహన్ సింగ్ నిబద్ధత, సామాన్య జీవితం, రాజకీయ నైతికత భారతీయ ప్రజలకు స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు. దేశ అభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను నెరవేర్చడం ద్వారా ఆయనకు నిజమైన నివాళి అర్పించగలమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపాలిటీ కౌన్సిలర్లు, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మడుగు సాంబమూర్తి, వార్డు కౌన్సిలర్లు రవి, మండ రాము, అనిత, దొడ్డ డానియల్ తదితరులు పాల్గొన్నారు. మాజీ ప్రధానికి ఘన నివాళులు అర్పించిన ఈ సభలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు మన్మోహన్ సింగ్ ఆశయాలను కొనసాగించడంపై తమ నిబద్ధత అని కొనియాడారు




# కోటగల్ల శివరామకృష్ణ కు గౌరవ డాక్టరేట్ ప్రధానం

**తెలుగు వెలుగు ప్రతినిధి సంగారెడ్డి 2024 డిసెంబర్28**

సంగారెడ్డి జిల్లా ప్రాంతానికి చెందిన కోటగల్ల శివరామకృష్ణ కు ముషీరాబాద్ లోని సిటీ కల్చరల్ ఆడిటోరియంలో ఏషియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు చైర్మన్ లయన్ డా ఆకుల రమేష్ గారు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు.... సంగారెడ్డి జిల్లాలో శివరామకృష్ణ సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ఎమ్మార్పీఎస్ లో సంగారెడ్డి జిల్లా యువసేన కన్వీనర్ గా పని చేశారు బిఆర్ఎస్ పార్టీలో కీలక యువ నాయకుడిగా పనిచేస్తున్నాడు సునీతమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్గనైజింగ్ సెక్రటరీగా పని చేస్తూ తో జిల్లా లోని ప్రజలకు అనేక విధాలుగా సేవా కార్యక్రమాలు చేస్తున్నాడని సామాజిక సేవతో పాటు పలు సంఘాలకు బాధ్యులుగా వ్యవహరిస్తున్నందుకు కాను గౌరవ డాక్టరేట్ శివరామకృష్ణ కు అందజేయడం జరిగింది... డాక్టర్ శివరామకృష్ణ మాట్లాడుతూ ఏషియన్ వేదిక్ ఇంటర్నేషనల్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు మరియు స్ఫూర్తి ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ వాళ్ళు నాకు సోషల్ సర్వీస్ లో భాగంగా గౌరవ డాక్టరేట్ ఇవ్వడం చాలా సంతోషకరంగా ఉంది నా జీవితంలో ఎంతో ముఖ్యమైనది అదేవిధంగా ఇకముందు మరింత ఉత్సాహంగా సామాజిక సేవలు చేస్తానని తెలియజేస్తున్నాను....




# శబరి యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

**తెలుగు వెలుగు ప్రతినిధి**

నారాయణఖేడ్ డివిజన్ ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప ఈ రోజు 41 రోజుల మండల దీక్ష ముగించుకొని ఉదయాం లొంక హనుమాన్ గుడి వద్ద గణపతి హెూమం మరియు ఇరుముడి కట్టించుకొని సన్నిధానాన్ని పూజించి శబరిమల యాత్ర బయలుదేరడం జరిగింది అందులో భాగంగా గురుస్వా మూలు శ్రీనివాస్ రెడ్డి,భూమయ్య,విట్టల్రెడ్డి, స్వాములు ఇరుముడు కట్టినారు ,అనిల్ కుమార్,శేఖర్, గురు స్వాములు గంటస స్వామి నరసింహా రెడ్డి కత్తి రాజేష్, కన్య స్వామి సాయికిరణ్ ఇరుముడి కట్టుకొని శబరిమల యాత్రకు బయలుదేరినారు అందులో అయ్యప్ప భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి శరణం అని శరణు ఘోషలు చెబుతూ యాత్రకు బయలుదేరినావు,ఓం శ్రీ స్వామియే శరణమయ్యప్ప





# ఉచిత పశు వైద్య శిబిరం

## డాక్టర్ సంతోష్ కుమార్ గౌడ్

**( సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట)**




సదాశివపేట, సదాశివపేట మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో శనివారం నాడు పశు ఘన అభివృద్ధి సంస్థ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది.డాక్టర్ సంతోష్ కుమార్ గౌడ్ పశు సంపద పెరగాలంటే పాల ఉత్పత్తి పెరగాలంటే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లింగ నిర్ధారణ వీర్య నాలికలను అంటే ఎదసూదులు పాడి పశువులు ఎదకు వచ్చినప్పుడు గోపాలమిత్ర ద్వారా ఈ సూదులు మీ పశువులకు వేయించుకోవాలి 99% ఆడ దూడలు మాత్రమే పుడతాయని నేటి దూడలే రేపటి పాడి పశువులు అవుతాయని రాబోయే రోజులలో పాలకు చాలా డిమాండ్ పెరుగుతుందని ప్రతి కుటుంబానికి ఒకటి రెండు పాడి పశువులు ఉన్నట్లయితే ఆ కుటుంబం ఆర్థికంగా ఎదుగుతుందని గోపాల మిత్రుల యొక్క సేవలు వినియోగించుకోవాలని పాడి రైతులకు అవగాహన కల్పించారు ఈ శిబిరంలో గర్భకోశ చికిత్సలు సాధారణ చికిత్సలు కృత్రిమ గర్భధారణ సూదులు లేక దూడలకు నట్టల నివారణ మందులు త్రాగించడం జరిగినది ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ శ్రీ అర్జునయ్య సిబ్బంది మౌనిక %బాబా%, గోపాలమిత్ర కృష్ణ, ఎం రమేష్ పాడి రైతులు పాల్గొన్నారు





# దివ్యాంగుల సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి.

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

సంగారెడ్డి, డిసెంబర్ 28:-జిల్లాలోని దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు వారితో సమగ్రంగా చర్చించి త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశించారు.శనివారం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు,దివ్యాంగుల సంఘాలు ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడారు.దివ్యాంగులకు ప్రతినెల మొదటి శనివారం ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.సదరన్ సమస్యలపై అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, వికలాంగుల సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. దివ్యాంగుల సదరం సర్టిఫికెట్ కొరకు, రెన్యూవల్ కొరకు సంబంధిత దివ్యాంగులకు ఫోన్ చేసి సమాచారం అందించాలని వికలాంగుల సంక్షేమ శాఖ అధికారులకు సూచించారు. సదరం క్యాంపులో స్లాట్ బుకింగ్ కోసం మొబైల్ యాప్ లో సిటిజన్స్ స్లాట్ బుకింగ్ సదుపాయంఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.నెలలో రెండుసార్లు సదరం స్లాట్ బుకింగ్,నిర్వహించాలన్నారు. వెయిటింగ్ ఇబ్బందులను తొలగించే చర్యలు అధికారులు చేపట్టాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ, డిఆర్డిఏ అధికారులు సమన్వయంతో దివ్యాంగులకు ఇబ్బందులు దళిత కుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు.శనివారం, సోమవారం ప్రజావాణి కి వచ్చే దివ్యాంగుల కొరకు వీల్ చైర్లు ఏర్పాటు చేయాలి, బ్యాటరీ ఆటో ట్రాలీ ని కూడా ఏర్పాటు చేయాలి సంక్షేమ శాఖ అధికారులు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ మనోజ్, డి డబ్ల్యు ఓ, లలిత కుమారి, పిడి డిఆర్డిఏ జ్యోతి, జిల్లా జనరల్ ఆస్పత్రి సూపర్డెంట్ అనిల్ కుమార్, దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు అడివయ్య, బసవరాజ్ , జుబేదా,ప్రవీణ్ కుమార్ ,జ్ఞానేశ్వర్,నర్సింలు ,సునీల్ ,మహేష్ కుమార్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.





## ట్రాఫిక్ దృష్ట్యా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రజలకు సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేయండి...

### పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ కమాన్ నుండి రూ. 1 కోటి రూపాయల అంచనావ్యయంతో చేపడుతున్న రోడ్డు డివైడర్ పనులను ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ట్రాఫిక్ అధికారులతో కలిసి పరిశీలించి పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ పెరుగుతున్న ట్రాఫిక్ దృష్ట్యా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రజలకు సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేసేందుకు వీలుగా రోడ్డు మధ్యలో డివైడర్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని, త్వరితగతిన పనులు పూర్తి స్థాయిలోకి అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. వివేకానంద నగర్ కాలనీలో ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా ,ట్రాఫిక్ ను నియంత్రించడానికి రోడ్డు డివైడర్ ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. ఈ సందర్భంగా రోడ్డు డివైడర్ నిర్మాణం పై అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ గోవర్ధన్, వర్క్ ఇన్స్పెక్టర్ గురువా రెడ్డి, నాయకులు సంజీవ రెడ్డి, నాయినేనీ చంద్రకాంత్ రావు, పురెందర్ రెడ్డి, చంద్రమోహన్ సాగర్, శివ సాగర్, నరసింహ రావు తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన నిరుపేదలకు వెంటనే డబల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలి...

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

నిరుపేదలకు కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అన్ని మరమ్మతులు చేసి వెంటనే లబ్ధిదారులకు అందజేయాలని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు విజ్ఞప్తి చేశారు. కూకట్ పల్లి నియోజకవర్గంలోని డబుల్ బెడ్ రూంలో అందుకున్న లబ్ధిదారులు వారి ఇండ్ల వద్ద వర్షపు నీరు సెల్లార్లోకి రావడంతోనే ఇబ్బందులకు గురవుతుందని అదేవిధంగా మంచినీటి సమస్య కరెంటు సమస్యలు ఉన్నాయని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకి ఫిర్యాదు చేశారు. లబ్ధిదారుల ఆహ్వానం మేరకు నిజాంపేట్ లోని డబుల్ బెడ్ రూములను నిజాంపేట్ కమిషనర్ మరియు అధికారులతో కలిసి నీళ్లలో మునిగిన సెల్లార్ ప్రాంతాన్ని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ నిరుపేదలకు డబుల్ బెడ్ రూములు అందించిన ప్రాంతాలలో నీటి సమస్యలు కరెంటు సమస్యలు డ్రైనేజీ సమస్యలు అన్ని పరిష్కరించి వీలైనంత త్వరగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇప్పటికే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అందించడంలో ప్రభుత్వం జాప్యం చేస్తుందని, పేదలు నివసిస్తున్న ఇండ్ల అద్దెలు కట్టుకోలేకపోతున్నారని ఇకనైనా అధికారులు త్వరితగతిన సమస్యలను పరిష్కరించి నిరుపేదలకు ఇండ్లను అందించే విధంగా అడుగులు వేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, నిజాంపేట్ కమిషనర్,ఎలక్ట్రికల్ అధికారులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



## ఎన్ హెచ్ ఆర్ సి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా

### గడెల అనిల్ కుమార్,ప్రచార కార్యదర్శిగా బి.రవికాంత్ నియామకం

### రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు తమ్మల్ల ఆంజనేయులు ప్రకటన..

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 28**

జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య సార్ చేతుల మీదుగా రంగారెడ్డి జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శిగా గడెల అనిల్ కుమార్, జిల్లా ప్రచార కార్యదర్శిగా బి రవికాంత్ ను నియమిస్తూ ఉత్తర్వులు కాపీని అందించినట్లు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు తమ్మల్ల ఆంజనేయులు తెలిపారు. త్వరలో రంగారెడ్డి జిల్లాలో పూర్తి జిల్లా కమిటీతో పాటు అన్ని మండల కమిటీల నియామకం చేపడతామని స్పష్టం చేశారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ పేద ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా బలమైన లీగల్ ప్రొసీజర్ తో ముందుకు వెళ్తున్నామని ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గడిల అనిల్ కుమార్, జిల్లా ప్రచార కార్యదర్శి బి రవికాంత్ మాట్లాడుతూ తమపై ఎంతో నమ్మకంతో ఈ పదవిని అప్పజెప్పిన రాష్ట్ర జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. నీతి నిజాయితీతో పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని వారు తెలిపారు.






# విలీన సభకు బయలుదేరిన న్యూ డెమోక్రసీ నాయకులు

### రెండు న్యూడెమోక్రసీ పార్టీల విలీన సభకు బయలుదేరిన టీ పాలెం న్యూడెమోక్రసీ శ్రేణులు

### హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే రెండు సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీల విలీన సభను జయప్రదం చేయండి

### ఉత్తేజకరమైన వాతావరణంలో పార్టీ శ్రేణులు

**తెలుగు వెలుగు కూసుమంచి**

2013లో వివిధ కారణాల వలన విడిపోయిన న్యూడెమోక్రసీ పార్టీలు నేడు విలీనం అవ్వాలనుకోవడం ఉత్సాహవంతమైన పరిణామ%శీ%అని ఈ ఈ విలీన సభను జయప్రదం కోరుతూ తిరుమలాయపాలెం మండలం పాలేరు డివిజన్ కమిటీల ఆధ్వర్యంలో పెద్ద మొత్తంలో కార్యకర్తలు పార్టీ శ్రేణులు బయలుదేరడం జరిగింది ఈ సందర్భంగా నీ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం అర్థవలస అర్థ భూస్వామి వ్యవస్థని కి వ్యతిరేకంగా పోరాటం చేయాలనిదేశంలో మతోన్మాద బిజెపి మోడీ ప్రభుత్వం ఫాసిస్టు విధానాలతో ప్రజలను అరిగోస పెడుతున్నారని, సామ్రాజ్యవాద కంపెనీలకు దేశ సంపదను కట్టబెడుతున్నారని, మతం పేరుతో చిచ్చు పెట్టి మనుషుల మధ్య వైశ్యామ్యాలు సృష్టిస్తు నరహంతక పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. రచయితలను,మేధావులన ం, కళాకారులను, హక్కుల నేతలను నక్సలైట్లంటూ అక్రమ కేసులు బనాయించి చిత్రహింసలు పెట్టి జైల్లో నిర్బంధిస్తున్నారని ఆవేదన చెందారు. ఇటువంటి పరిస్థితులలో దేశంలో ఉన్న విప్లవ పార్టీలన్నీ కలవాలని, ప్రజలందరిని సమీకృతం చెయ్యాలని కోరారు. అందులో భాగంగా సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రెండు విప్లవ పార్టీలు డిసెంబర్ ఈరోజు 28న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విలీనం అవుతున్నాయని తెలిపారు. కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి గారు రూపొందించిన ప్రజా యుద్ధ పంథా ప్రతిఘటన పోరాటలను మరింత ముందుకు తీసుకుపోవడానికి ఈ కలయిక దోహదపడుతుందని అన్నారు. ప్రజలు,ప్రజాస్వామికవాదులు, రెండు న్యూడెమోక్రసీ పార్టీల కార్యకర్తలు 28న జరిగే సభకు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ డివిజన్ నాయకులు మహంకాళి ఉప్పలయ్య గొర్రెపాటి వీరస్వామి పోలపొంగు నాగయ్య బాల వెంకటేశ్వర్లు ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఎస్కే సుబహాన్ రాడ్ బెండింగ్ జిల్లా కార్యదర్శి పటేల్ అప్పారావు లింగయ్య బ్రహ్మచారి శ్రీకాంత్ షబ్బీర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు ఇట్లుగొర్రెపాటి రమేష్ %జూ×మీ% న్యూడెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి




## మహంకాళి నగర్ లో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం...

### ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎర్రబెల్లి సతీష్ రావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉజ్జయిని మహంకాళి నగర్ అయ్యప్ప స్వామి పడి పూజ కార్యక్రమంలో ఏనుగంటి శ్రీనివాస్ స్వామి ఆహ్వానం మేరకు బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు సీనియర్ నాయకులు రాములు గౌడ్, సాయి గౌడ్, పాండు, బలస్వామి, రాము, రాజు తదితరులు పాల్గొన్నారు.



## పేదల పెన్నిధి,కార్మిక పక్షపాతి దివంగత నేత పి జనార్దన్ రెడ్డి...

### మాధవరం కృష్ణారావు

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

పేదల పెన్నిధి,కార్మిక పక్షపాతి దివంగత నేత పి జనార్దన్ రెడ్డి అని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కొనియాడారు. దివంగత నేత పిజేఆర్ వర్ధంతి సందర్భంగా మూసాపేట్ వడ్డెర బస్తీలో మరియు గూడ్స్ షెడ్ రోడ్డులో గల పిజేఆర్ విగ్రహం వద్ద కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ తో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్మిక, పేద ప్రజల పక్షాన నిలబడి వారి అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు జనార్దన్ రెడ్డని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ,డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు కర్క పెంటయ్య, జిల్లా గోపాల్, కర్క రవీందర్,గరిగె తుకారాం, విష్ణు, జెల్ల రాము,డాకయ్య,ఇనుగంటి రాజు, శివశంకర్, రవి సింగ్, వెంకట్ స్వామి, అరుణ్,కృష్ణ, పాండు,నరేష్ , సురేష్, చందు,కొండిబ, నిఖిల్ , ప్రదీప్,మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.




## అయ్యప్ప స్వామి కనకాభిషేకాన్ని దక్కించుకున్న

### అమాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని భరత్ నగర్ కాలనీలో గల శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయం మండల పూజల సందర్భంగా స్వామి వారి కనకాభిషేకాన్ని వేలంపాటలో మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ 2,52,000/- లకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు స్థానిక నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## అనాధ పిల్లలను దత్తత తీసుకున్న ప్రధానోపాధ్యాయులు లీలావతి

**సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

లీలావతి ని అభినందించిన %ట్రూఖీ% జిల్లా అధ్యక్షులు సోమ శేఖర్ క్రమొద్దిన్ తదితరులులి%వీరూ% లక్ష్మి నగర్ పాఠశాలలో చదువుకుంటున్న సాయితేజ, తేజ, విఘ్నేశ్వర్ అనాధ పిల్లలు. చాలా పేద వాళ్ళు. వారి ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకుని పాఠశాల ప్రధానోపాధ్యాయులు లీలావతి గారు ఈ ముగ్గురు పిల్లలను ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తయ్యే వరకు దత్తత తీసుకోవటం జరిగింది. వాళ్ళ విద్యాభ్యాసం పూర్తయ్యే వరకు మొత్తం ఖర్చులు భరిస్తానని ఈ సందర్భంగా లీలావతి గారు కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా %ట్రూఖీ% జిల్లా అధ్యక్షులు సోమ శేఖర్ రాష్ట్ర కౌన్సిలర్ క్రమొద్దిన్ %ట్రూఖీ% మండల అధ్యక్షులు సిద్దేశ్వర్ పాఠశాల ఉపాధ్యాయులు ప్రమీల, చంద్రమోహన్ లు %ఎవీ% లీలావతి గారిని అభినందించడం జరిగింది. లీలావతి గారి సామాజిక బాధ్యత అదర్షనీయమని అన్నారు.

## అయ్యప్ప స్వామి ఇరుముడి పూజా కార్యక్రమంలో పాల్గొన్న

### బి.ఆర్.ఎస్ నేత ఎర్రబెల్లి సతీష్ రావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్లో గల శ్రీ భక్త మార్కండేయ గుడిలో డివిజన్ వాంబే కాలనీకి చెందిన శ్రీనివాస్ స్వామి అయ్యప్ప మాల దీక్ష పూర్తి చేసుకొని శబరిమల యాత్ర కు వెళ్తున్నందున ఇరుముడి పూజా కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొన్నారు.



## 7, 8 వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలన:

### శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

**తెలుగు వెలుగు డిసెంబర్ 28 శంకర్‌పల్లి**

ప్రతి లబ్ధిదారుడు ఇంటి వద్ద ఉండి ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు సహకరించాలని శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. శనివారం మున్సిపల్ పరిధి 7, 8 వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే తీరును కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎటువంటి తప్పులు లేకుండా వివరాలు నమోదు చేస్తేనే అందరికీ ఇండ్ల అవకాశాలు అందుబాటులో ఉంటాయి అని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో అర్హులైన పేదలకు న్యాయం చేయాల్సిన ఆవశ్యకత ఉందని వార్డు ఆఫీసర్లకు కమిషనర్ శ్రీనివాస్ సూచించారు.





# ఎస్సీ ఎస్టీ సమస్య లు త్వరితగతిన పరిష్కరించాలి:

కలెక్టరేట్లో జిల్లా విజిలెన్స్ మానిటరీ కమిటీ సమీక్ష సమావేశం.

సంక్షేమ వసతి గృహాలలో నూతన మెనూ ను తప్పకుండా పాటించాలి.

మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందేలా చూడాల్సిన బాధ్యత ఆయా శాఖల సంక్షేమ సంక్షేమ అధికారులదే.

-జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి.

**సంగారెడ్డి, డిసెంబర్ 28:సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**





ఎస్సీ ఎస్టీ ల సమస్యలు అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలోజిల్లా విజిలెన్స్ మానిటరీ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. జిల్లాలో వివిధ కోర్టులలో పెండింగ్లో ఎస్సీ, ఎస్టీ కేసుల పరిష్కారం కోసం పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని కోర్టు కేసులు, రెవెన్యూ కేసులు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని సంక్షేమ వసతి గృహాల పరిస్థితులు, సీనియర్ సిటిజన్ సమస్యలు వంటి పలు అంశాలపై సమగ్రంగా చర్చించారు.ఎస్సీ ఎస్టీల కేసుల విచారణను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ప్రతి నెలా ఆయా మండలాలలోని ఒక గ్రామంలో రెవెన్యూ, పోలీసు అధికారులు సివిల్ రైట్స్ డే, ను గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.సీనియర్ సిటిజన్ల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకొని పరిష్కరించాలని అధికారులకు సూచించారు.కులాంతర వివాహాలు చేసుకున్న దంపతులకు పారితోషకం వెంటనే అందించాలని చెప్పారు.ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా స్టడీ సర్కిల్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు.లేబర్ యాక్ట్ అమలును పర్యవేక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.వసతి గృహాలలో కొత్త మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందుతున్నదో లేదో డివిజన్ జిల్లా స్థాయి అధికారులు నిరంతరం పరిశీలించాలని అన్నారు.ఎస్సీ, ఎస్టీ హాస్టల్ వసతి గృహాలలో మౌలిక సదుపాయాలలో ఎక్కడైనా సమస్య ఉంటే వెంటనే ప్రతిపాదనలు పంపాలన్నారు. సంక్షేమ వసతి గృహాలు గురుకుల పాఠశాలలో మౌలిక వసతులు మెరుగు అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు.హాస్టల్ విద్యార్థులకు పౌష్టికాహార లోపం లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. నూతన మెనూ ప్రకారం ప్రతిరోజు వంటలు వండి విద్యార్థులకు అందించాలన్నారు.హాస్టల్ వార్డెన్ ల కొరత రాకుండా, నియామకాలలో జిల్లాలోని అన్ని డివిజన్లకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.మహనీయుల విగ్రహాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని పోలీసు రెవెన్యూ అధికారులకు కలెక్టర్ సూచించారు.అన్ని శాఖల అధికారులు తమ నెలసరి నివేదికలను సమర్పించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , డిడి సాంఘిక సంక్షేమ శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, వివిధ సంక్షేమ శాఖల అధికారులు, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# 2లక్షలు పైబడిన రుణాలను 2లక్షల వరకు వెంటనే మాఫీ చేయాలి

## -బీజేపీ మండల అధ్యక్షుడు అన్నవేణి వేణు.

**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ డిసెంబర్ 28:**



రెండు లక్షలు పైబడిన ఋణాలను,రెండు లక్షల వరకు రేషన్ కార్డుతో సంబంధం లేకుండా,పట్టా బుక్ ఆధారంగా మాఫీ చేయాలని, ఎన్నికల హామీ లో ఇదే విధంగా చెప్పి గద్దెనెక్కిన తర్వాత రుణమాఫీ కి కొర్రీలు పెడుతూ లబ్దిదారులను తగ్గించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు ఉన్నాయని,రాయికల్ మండల వ్యాప్తంగా ఇంకా 40 శాతం వరకు మాఫీ కాని రైతులు ఉన్నారని, అసలు వాళ్లకు మాఫీ అవుతుందో కాదో అని, రోజు వ్యవసాయ శాఖ మరియు బ్యాంకు ల చుట్టూ తిరుగుతున్నారని,ఏ అధికారిని అడిగినా కూడా తెలియదు అనే సమాధానం వస్తుంది అని, అసలు పరిపాలన అంటే తెలియని ప్రభుత్వాన్ని ప్రజలు మొదటిసారిగా చూస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ విధానాలతో ఇంకో 50 సంవత్సరాల వరకు కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే తెలంగాణ ప్రజలు ఉలిక్కిపడేలా అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపే ఇంతటి అప్రతిష్టను మూటగట్టుకున్న ప్రభుత్వం గా కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోతుందని,రాయికల్ మండల వ్యాప్తంగా రుణమాఫీ కాని రైతుల వివరాలు సేకరిస్తున్నామని, వారందరితో కలిసి మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్నామని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు అన్నవేణి వేణు పత్రిక ప్రకటనలో తెలిపారు.

# అక్రమంగా ఎర్ర మట్టిని తరలిస్తున్నా వాహనాలను సిజ్ చేసిన జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 28 తెలుగు వెలుగు**

అక్రమంగా ఎర్ర మట్టిని తరలిస్తున్న వాహనాలను సీజ్ చేసిన టాస్క్ ఫోర్సు పోలీసులు.వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దన్నారం గ్రామ శివారులో అక్రమంగా ఎర్ర మట్టిని తరలిస్తున్నా వారిపైన జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం అధికారులు దాడిలు చేసి 7గురు వ్యక్తులను పట్టుకుని,2 లారీలు, 1టిప్పర్ మరియు 1జెసిబిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఇట్టి విషయం పైన వికారాబాద్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగిందని జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు తెలిపారు.



# ముగిసిన ప్రతిష్టాపన ఉత్సవాలు

**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ డిసెంబర్ 28:**

రాయికల్ మండలం చింతలూరు గ్రామంలో పోచమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు శనివారం వైభవంగా ముగిశాయి.ఈ ఉత్సవాల్లో భాగంగా మహిళలు పెద్ద సంఖ్యలో పోచమ్మ వారికి ఊరేగింపుగా వచ్చి బోనాలు సమర్పించారు.యంత్ర, విగ్రహాల ప్రతిష్టాపన హెూమం శాంతి కళ్యాణం,తదితర పూజా కార్యక్రమాలు పురోహితులు చెరుకు మహేశ్వర శర్మ, వేదపండితులు గోసంగారి మహదేవ్ శర్మ,శ్రీధర రాజశేఖర్,గుండయ్య శర్మ, గోవిందుల శ్రీనివాస్ తదితరుల ఆధ్వర్యంలో వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ అనుపురం శ్రీనివాస్ గౌడ్. మాజీ ఉపసర్పంచ్ ధరావత్ ప్రభాకర్,ఆలయ చైర్మన్ వోరుగంటి భూమా రావు , నాయకులు వోరుగంటి మోహన్ రావు,వి.వేంకటేశ్వర్ రావు,ముద్దం రమేష్,పిప్పరి జనార్దన్,ముంజం సాయికిరణ్,అల్లెపు నర్సయ్య కదుర్ల రవి,కండ్లపెల్లినర్సయ్య,కడ రాజేందర్, మహిళలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ డిసెంబర్ 28:**

రాయికల్ మండలం వస్తాపూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ ముజాహిద్ కొడుకు మోహిద్ ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడి, తీవ్ర గాయాలై చికిత్స పొందుతూ శనివారం రోజు మరణించగా,వారి కుటుంబ సభ్యులను జగిత్యాల జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. వారివెంట నాయకులు నందు నాయక్,సురేందర్,తదితరులు పాల్గొన్నారు.



# గురుకుల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశలకు దరఖాస్తులు చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 28 తెలుగు వెలుగు :**



ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ విద్యార్థులకు గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి ప్రవేశాలకు నిర్వహించే పరీక్షకు ఫిబ్రవరి 1వ తేదీ లోపు ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. 2025-26 సంవత్సర 5వ తరగతి గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షకు గాను ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునేందుకు 100 రూపాయలు చెల్లించాలని కలెక్టర్ తెలిపారు. మీ సేవలో దరఖాస్తు చేసుకునేందుకు సాధ్యం కానీ ఎడల స్థానికంగా ఉండే సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తు చేసుకునే క్రమంలో కులము, ఆదాయము, పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఆధార్ నంబర్ ను ఆన్లైన్ లో అప్లోడ్ చేయవలసి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ విషయాన్ని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గుర్తించి గురుకుల పాఠశాలల ప్రవేశ పరీక్షలకు విద్యార్థులను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు.

# కస్తూర్బా విద్యార్థుల ఆందోళన

**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ డిసెంబర్ 28:**

రాయికల్ మండలం ఉప్పుమడుగు గ్రామంలోని కస్తూర్బా విద్యార్థులు శనివారం రోజు మా టీచర్లు మాకే కావాలి అని నినాదాలు చేస్తూ, పాఠశాల ముందు ఆందోళన చేపట్టారు.కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది గత 19 రోజులుగా జిల్లా కేంద్రంలో సమ్మె నిర్వహిస్తున్నారు. సమ్మెలో కస్తూర్బా సిబ్బంది పూర్తిస్థాయిలో పాల్గొనడంతో విద్యార్థులకు నష్టం కలగకుండా జిల్లా విద్యాధికారి రాము కొంత సిబ్బందిని కేటాయించారు.శనివారం కొత్త కొత్త టీచర్లు రావడంతో తమ టీచర్లు రారేమో అని, స్కూల్ గేట్ ఎదుట బైఠాయించి ఆందోళన చేపట్టారు.విషయం తెలుసుకున్న ఎంఈఓ శ్రీపతి రాఘవులు విద్యార్థులతో మాట్లాడి, సమ్మె విరమింప చేశారు.అనంతరం విద్యార్థులతో కలిసి సంక్షిప్త భోజనం చేశారు.



# ఇరుముడితో శబరిమలై బయలుదేరిన అయ్యప్ప స్వాములు

**తెలుగు వెలుగు ప్రతినిధి హత్నూర డిసెంబర్ 28:**

హత్నూర మండల పరిధిలోని నస్తీపూర్ కాలనీ రామాలయం నుండి గణేష్ గురు స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు ఇరుముడి కట్టుకొని శబరిమలై కి బయలుదేరారు. దౌల్తాబాద్ గ్రామానికి చెందిన అయ్యప్ప స్వాముల తో పాటు, పరిసర గ్రామాలకు చెందిన అయ్యప్ప స్వాములు దౌల్తాబాద్ సన్నిధానంలో గణేష్ గురు స్వామి ఆధ్వర్యంలో గత 40 రోజులుగా నియమ నిష్టలతో అయ్యప్ప మాల ధరించి దీక్ష చేపట్టిన 22 మంది అయ్యప్ప స్వాములు శనివారం ఇరుముడి కట్టుకొని శబరిమలై యాత్రకు వెళ్లారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు ఇరుముడి కట్టుకొని అయ్యప్ప శరణాలు చెబుతూ మందిరం చుట్టూ ప్రదక్షణ చేయడం చూపరులను, ఆకట్టుకుంది. ఇరుముడి కార్యక్రమం అనంతరం అక్కడికి వచ్చిన అయ్యప్ప స్వాములకు, భక్తులకు కాసాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్, నస్తీపూర్ పరిసర గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .



# సత్యనారాయణ వ్రతం వేడుకలో పాల్గొన్న నగర మేయర్ సునీల్ రావు..

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 28**

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లీగల్ అడ్వైజర్ అడ్వకేట్ తిరుపతి రెడ్డి,నూతన గృహ ప్రవేశం,సత్యనారాయణ వ్రతం వేడుకలో పాల్గొన్న నగర మేయర్ యాదగిరి సునీల్ రావు..



# కె.జీ.బీ.వీ విద్యార్థినులకు పరిశుభ్రమైన భోజనం అందించాలి

## సదాశివపేట మండల విద్యాధికారి ఎన్ శంకర్

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )**

కె.జీ.బీ.వీ సదాశివపేట నందు మండల విద్యాధికారి ఎన్ శంకర్ గారు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. పాఠశాలలోని పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్యార్థినీలతో మాట్లాడి వారి పాఠ్యాంశాలపై ఆరా తీశారు, పరీక్షలను ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థినులకు ప్రేరణ కల్పించారు. విద్యార్థినిలకు పరిశుభ్రమైన భోజనం అందించాలని ఏజెన్సీలకు సూచించడం జరిగింది లేనియెడల చర్యలు తప్పవని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.





# పంచశీల పాఠశాలలో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట లోని పంచశీల స్కూల్ లో పాఠశాల ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర 2025 క్యాలండర్ ను శనివారం మూసా పేట మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, పాఠశాల కరస్పాండెంట్ పంచశీల శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ధరణి ప్లేస్‌లో భూ భారతి పోర్టల్.. జనవరి ఒకటి నుంచి సేవలు, కదలనున్న డొంక..!!

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ధరణి పోర్టల్‌కు కాలం చెల్లింది. జనవరి ఒకటి నుంచి ధరణి స్థానంలో భూ భారతి సేవలు అందుబాటులోకి రానున్నాయి. డిసెంబర్ 31తో టెర్రాసిస్ గడువు ముగియనుంది.దీంతో జనవరి ఒకటి నుంచి నేషనల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్-%చీ×ఇ% ద్వారా భూ భారతి పోర్టల్ పూర్తిస్థాయిలో వినియోగంలోకి రానుంది.ఇప్పటివరకు ధరణి వివరాలు టెర్రాసిస్ ఏజెన్సీ నిర్వహించేది. ఆ సమాచారాన్ని నేషనల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్‌కు ట్రాన్సిట్ చేయనుంది టెర్రాసిస్ ఏజెన్సీ. దీంతో ధరణి మాటున భూముల కొల్లగొట్టినవారిని వెలికి తీసే పనిలో నిమగ్నంకానుంది ప్రభుత్వం.ధరణి చాటున వేలాది ఎకరాల భూములను కొల్లగొట్టిన బీఆర్ఎస్ పెద్దలు భరతం పట్టనుంది రేవంత్ సర్కార్. పోర్టల్ నిర్వహణ మారడంతో ధరణిపై ఫోరెన్సిక్ ఆడిటింగ్‌కు సర్కార్ రెడీ అయ్యింది. దీంతో రెవెన్యూ శాఖ అధికారుల్లో గుబులు మొదలైంది. రాత్రికి రాత్రే వందల ఎకరాలు కొల్లగొట్టారని ఇప్పటికే స్పష్టం చేశారు ప్రభుత్వ పెద్దలు.అర్ధరాత్రి వేళ ఎవరు లాగిన్ అయ్యారు? ఏ సర్వర్ నుండి ఏ ఐపీ అడ్రస్ లావాదేవీలు చేసేవారు? ఏ సర్వే నెంబర్ నిషేధిత జాబితా నుండి తొలగించారు? అనే అంశాలపై ఫోకస్ చేయనుంది. ఫోరెన్సిక్ ఆడిట్‌లో ధరణి లావాదేవీలు ట్రాన్సాక్షన్ హిస్టరీ ద్వారా కీలక విషయాలు వెల్లడి కానున్నట్లు ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి.సుమారు 2 లక్షల కోట్ల ప్రభుత్వ భూములు ప్రైవేటు వ్యక్తుల పరం అయ్యినట్టు ఇటీవల వెల్లడించారు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క. నిషేధిత జాబితా భూములు రాత్రికి రాత్రే ఓ పెద్ద మనిషి సమక్షంలో డీల్ జరిగిందంటూ




రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెల్సిందే.ఒక్క హైదరాబాద్ పరిధిలో సుమారు 15వేల ఎకరాలు హాం ఫట్ అయినట్టు ప్రభుత్వ వర్గాల మాట. 2014 నుండి రికార్డులు పరిశీలించి ధరణి పోర్టల్ లావాదేవీలపై ఫోరెన్సిక్ ఆడిటింగ్ చేయిస్తోంది. ఫోరెన్సిక్ ఆడిట్ తర్వాత విచారణ కమిటీ వేసి దోషులను తేల్చే ప్రక్రియను వేగవంతం చేయనుంది తెలంగాణ ప్రభుత్వం. దీంతో అప్పటి ప్రభుత్వ పెద్దల పాత్రతోపాటు రెవెన్యూ కీలక అధికారుల గుట్టు బయటపడనుంది.

# నితీష్ కుమార్ ఫ్యూచర్ కెప్టెన్..

## కేటీఆర్ ట్వీట్..!!

**తెలుగు వెలుగు ప్రతినిధి**

బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో తెలుగు కుర్రాడు నితీష్ కుమార్ రెడ్డి అద్భుతం సృష్టించాడు. తన అంతర్జాతీయ టెస్ట్ కెరీర్ లో తొలి సెంచరీ నమోదు చేసి తెలుగోడి సత్తా చాటాడు.ఆస్ట్రేలియాతో ఈ బోర్డర్ గవాస్కర్ సిరీస్ తొలి టెస్ట్ తో ఆరంగేట్రం చేసిన 21 ఏళ్ల నితీష్ కుమార్ రెడ్డి మెల్ బోర్న్ వేదికగా జరుగుతున్న నాలుగో బాక్సింగ్ డే టెస్ట్ లో 171 బంతుల్లో 9 ఫోర్లు, ఒక సిక్స్ తో సెంచరీ మైలు రాయిని చేరుకున్నాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో విరాట్ కోహ్లీ, యశస్వీ జైస్వాల్ తరువాత సెంచరీ చేసిన మూడో భారతీయ బ్యాటర్ గా నితీష్ కుమార్ రెడ్డి నిలిచాడు. దీంతో నితిష్ ఘన విజయం పై రాజకీయ ప్రముఖులు సైతం ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ ప్రశంసలు కురిపించారు. ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్ మ్యాచ్ లో భారత్ తరపున సెంచరీ చేసిన నితిష్ కుమార్ రెడ్డిని కేటీఆర్ అభినందించారు.





# రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలి:

**సంగారెడ్డిరోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలి: చంద్రశేఖర్ ,జిల్లా అదనపు కలెక్టర్.**

**జిల్లాలో తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలు గుర్తించి ప్రమాదాలు జరగకుండా అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలి.**

**రోడ్డు ప్రమాదాల నివారణపై జిల్లా అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష**

**చంద్రశేఖర్ ,జిల్లా అదనపు కలెక్టర్.**

**సంగారెడ్డి, డిసెంబర్ 28:-తెలుగు వెలుగు ప్రతినిధి**

జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీసు ,ఆర్ అండ్ బి ,పంచాయతీరాజ్ శాఖ ల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. శనివారం సంగారెడ్డి కలెక్టరేట్లో సమావేశ మందిరం లో, జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ తీసుకోవలసిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ఆర్ అండ్ బి, స్థానిక సంస్థల అధికారులు, పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాలను నివారించడంలో రహదారి భద్రతా చర్యలు కీలకమని పేర్కొన్నారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి, అక్కడ ప్రమాదాలు జరగకుండా అవసరమైన ముందు జాగ్రత్త చర్యలుచేపట్టాలన్నారు. సమస్యల పరిష్కారానికి సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు.నేషనల్ హైవే 16 ఎక్స్టెన్షన్ పనులు జరుగుతుండటంతో, ట్రాఫిక్ నియంత్రణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రోడ్డుకి ఇరువైపులా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం ప్రమాదాల ప్రధాన కారణమని, ఈ సమస్యకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. హెల్మెట్ ధరించడం వల్ల తీవ్రగాయాల నుంచి రక్షణ పొందవచ్చని, ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని కోరారు.ప్రమాద ప్రదేశాల్లో రుంబుల్ స్ట్రిప్స్, సూచిక బోర్డులు వంటి రహదారి భద్రతా సూచనలు ఏర్పాటు చేయాలని సూచించారు.రహదారి పక్కన ఉన్న అక్రమ నిర్మాణాలనుతొలగించడంతోపాటు, ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు.స్కూల్ విద్యార్థులు, వాహనదారులు, వ్యాపారులు, కర్మాగార సిబ్బందికి రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదాలు జరిగితే సమయానికి అంబులెన్స్ అందుబాటులో ఉండేలా చూడాలని, 108 సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు.ప్రమాద సమయంలో స్పందనలో ఏ విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి, ఆసుపత్రికి ఎలా చేర్చాలి వంటి అంశాలపై డిఎం అండ్ హెచ్ ఓ ద్వారా శిక్షణ ఇవ్వాలని సూచించారు.గ్రామపంచాయతీ పరిధిలోని నేషనల్ హైవే రహదారులను శుభ్రంగా ఉంచాలని, చెత్తను రహదారుల పక్కన వేయకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో ఆర్ అండ్ బి, ఈ ఈ రాంబాబు, నేషనల్ హైవే అథారిటీ అధికారులు,పంచాయతీరాజ్ అధికారులు, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సిబ్బంది

**నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి**

**మెరుగైన సేవలు అందించాలని**

**జిల్లా కలెక్టర్ ఆదర్ష్ సురభి ఆదేశించారు.**

**వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 28 తెలుగు వెలుగు న్యూస్**

శనివారం వీపనగండ్ల మండల కేంద్రంలోని కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఓపి రిజిస్టర్, డెలివరీలకు సంబంధించిన రిజిస్టర్, మందుల రిజిస్టర్ లను తనిఖీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలన్నారు. వైద్యులు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని, లేనిపక్షంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెరగాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అత్యవసర మందుల నిల్వలు ఉన్నాయా లేదా చూసుకోవాలన్నారు. వైద్యుల హాజరుపై వైద్య ఆరోగ్యశాఖ అధికారులు దృష్టి సాదించాలని సూచించారు. ఆస్పత్రికి లో కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తామని, ప్రసవాల సంఖ్య మరింత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కల్వరాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన వీపనగండ్ల మండలం పరిధిలోని కల్వరాల గ్రామ శివారులో ఏర్పాటు చేసిన ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. నిర్దేశించిన తేమ శాతం వచ్చిన వెంటనే లోడింగ్ చేయాలని చెప్పారు. రైతులను ఎక్కువ రోజులు వేచి ఉంచేలా చేయొద్దని చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇలాంటి అసౌకర్యం గాని ఇబ్బందులు గాని లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రానికి ఎంతమంది రైతులు ధాన్యం చేస్తున్నారు ఎంత మేర తెస్తున్నారని వివరాలను రిజిస్టర్లో నమోదు చేయాలని పిపిసి ఇన్చార్జికి సూచించారు. లోడింగ్ జరిగి ధాన్యం మిల్లుకు పంపిన వెంటనే వాట్సాప్ ద్వారా ట్రక్ షీట్ తెప్పించుకొని రైతులకు వెంటనే నగదు పడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వీపనగండ్ల ఎంపీడీవో శ్రీనివాస్,ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.





# మద్యం మత్తులో మేనల్లుడిని హత్య చేసిన మేనమామ

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**



చోడవరం పాత బస్టాండ్ సెంటర్లో మద్యం మత్తులో జరిగిన ఘర్షణలో మేనమామ చేతిలో మేనల్లుడు హత్యకు గురయ్యాడు దీనిపై పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం స్థానిక లక్ష్మమ్మ గుడి సమీపంలోని రెల్లి వీధిలో నివాసముంటున్న సోమాధుల ప్రేమ్ కుమార్ (27), అతని మేనమామ బంగారు దుర్గ చిత్తు కాగితాలు ఏరుకుంటూ వాటిని అమ్మగా వచ్చిన డబ్బుతో మద్యం తాగుతూ ఉంటారు. డబ్బులు విషయంలో ఇద్దరూ శుక్రవారం ఉదయం గొడవ పడ్డారని తెలిపారు శుక్రవారం రాత్రి బాగా పొద్దు పోయాక పాత బస్టాండ్ సెంటర్లో ప్రేమ్ కుమార్ ఉన్నట్లు తెలుసుకున్న దుర్గ అక్కడికి చేరుకుని కర్రతో ప్రేమ్ కుమార్ ను గట్టిగా కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు మృతుడు తల్లి విశాఖ ఆరిలోవ ప్రాంతంలో నివాసం ఉంటుందని అన్నారు నిందితుడు దుర్గను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్టేషన్ సీఐ అప్పల రాజు తెలియజేశారు.

# మా అత్త త్వరగా చనిపోవాలి'.. అంటూ దేవుడి హుండీలో నోటు??

**తెలుగు వెలుగు ప్రతినిధి**

మా అత్త త్వరగా చనిపోవాలి' అని 20 రూపాయల నోటుపై రాసి దేవుడి హుండీలో వేశారో భక్తురాలు/భక్తుడు. కర్ణాటకలోని కలబురగి జిల్లా అఫ్జలపుర తాలూకాలోని ఘత్తరగి గ్రామంలో జరిగిందీ ఘటన. ఇక్కడ భాగ్యవంతి దేవి ఆలయంలో హుండీ లెక్కింపు సందర్భంగా ఈ నోటును సిబ్బంది గుర్తించారు. 'మా అత్త త్వరగా చనిపోవాలి' అని రాసి ఉన్న నోటు చూసి అవాక్కయిన సిబ్బంది దానిని అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో విషయం వెలుగులోకి వచ్చింది.అయితే, అత్తయ్య చనిపోవాలని కోరుకుంటున్నది ఎవరై ఉంటారన్న చర్చ మొదలైంది. అలా రాసింది అల్లుడా? కోడలా? అని స్థానికులు చర్చించుకుంటున్నారు. కాగా, ఏడాదికోసారి లెక్కించే భాగ్యవంతి ఆలయానికి ఈసారి రూ. 60 లక్షల నగదు, కిలో వెండి వస్తువులు కానుకల రూపంలో వచ్చినట్టు అధికారులు పేర్కొన్నారు.




# అనధికారిక సెలవుల్లో ఉంటున్న పంచాయతీ సిబ్బందిపై సస్పెన్షన్ వేటు వేయాలి

**ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుదారుల సర్వే నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలి**

**ఎంపీడీఓ లను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆదర్ష్ సురభి**

**వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 28 తెలుగు వెలుగు న్యూస్**

వనపర్తి శనివారం పానగల్ మండల పరిధిలోని అన్నారం తండా, కేతపల్లి, విపనగండ్ల మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వేను కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విధుల్లో పాల్గొనకుండా అనధికారిక సెలవుల్లో ఉంటున్న పంచాయతి కార్యదర్శులపై, ఇతర సిబ్బందిపై సస్పెన్షన్ వేటు వేయాలని ఆదేశించారు. ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ప్రతిరోజు పర్యవేక్షించాలని చెప్పారు. సర్వే చేస్తున్న సిబ్బంది వద్ద తప్పనిసరిగా ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు సంబంధించిన ఇండ్ల జాబితా ఉండాలని, దాని ప్రకారమే సర్వే చేయాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వహించే వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారికి కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే ను వేగంగా పూర్తి చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రతిరోజు సర్వే సిబ్బంది తమకు నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. పానగల్ మండల ఎమ్మార్వో సత్యనారాయణరెడ్డి, ఎంపీడీవో గోవిందరావు, వీపనగండ్ల ఎంపీడీవో శ్రీనివాస్, ఎమ్మార్వో, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో తప్పులు లేకుండా చూసుకోవాలని

**ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వే త్వరగా పూర్తి చేయాలి**

**అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్**

**వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 28 తెలుగు వెలుగు న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో తప్పులు లేకుండా చూసుకోవాలని, సర్వేను త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ ఆదేశించారు.శనివారం వనపర్తి మండల పరిధిలో కిష్టగిరి, పెద్దగూడెం తండా లో జరుగుచున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఒక్కో సర్వేయర్ రోజుకు కనీసం 30 ఇళ్ళు పూర్తి చేయాలని ఆన్లైన్ లో డేటా నింపేటప్పుడు తప్పులు చేయవద్దని సిబ్బందిని సూచించారు. సర్వే చేసేటప్పుడు కుటుంబ సభ్యుల వివరాలు ఏమైనా తప్పులు ఉంటే సరి చేయాలని చెప్పారు. యాప్ లో ఏమైనా సాంకేతిక సమస్యలు ఉంటే ఉన్నతాధికారులకు తెలియజేయాలని సూచించారు. కొత్త వార్డ్ ఆఫీసర్లకు ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై శిక్షణ కొత్తగా నియామకం అయిన వార్డ్ ఆఫీసర్స్ కు కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సమక్షంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో సిబ్బందికి ఇందిరమ్మ ఇండ్ల సర్వే, ప్రాపర్టీ టాక్స్ వసూళ్లపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఈడిఎం విజయ్, ఆర్వో అనిల్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆస్పత్రుల్లో వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేసేలా చూడాలి

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు

అన్ని రకాల చర్యలు తీసుకోవాలని

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.

**వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 28 తెలుగు వెలుగు న్యూస్**



శనివారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు కావాల్సిన అన్ని రకాల సౌకర్యాలను అందిస్తున్నామని, కాబట్టి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆస్పత్రుల్లో వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేసేలా చూడాలని చెప్పారు. పీహెచ్సిలలో ప్రసవాల సంఖ్య పెరగక పోవడానికి గల కారణాలు ఏంటని ఆరా తీశారు. వచ్చే నెల నుంచి పీహెచ్సీలలో ప్రసవాల సంఖ్య పదికి తగ్గొద్దని చెప్పారు. జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ఆర్ఎంపీలు అందరితో సమావేశం నిర్వహించాలని, వారు ఇవ్వాల్సిన సేవలు ఏంటి, వారు ఏ రకమైన సేవలు అందిస్తున్నారు అనే అంశంపై అవగాహన కల్పించాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో, ఆర్ఎంపీల వద్ద ప్రెగ్నెన్సీ కేసులు ఎన్ని నమోదు అవుతున్నాయి అనే విషయాలను తెప్పించుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కడ లింగ నిర్ధారణ పరీక్షలు జరగకుండా, ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఆకస్మిక తనిఖీలు చేయాలని డిఎంహెచ్వోకు సూచించారు. అదేవిధంగా జనవరి లోపు అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు మానసిక ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమాలు పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో డిఎంహెచ్ఓ శ్రీనివాసులు, సాయినాథ్ రెడ్డి పివోలు ఇతర వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ వేడుకలపై పోలీసుల నజర్

## పబ్బులు, హోటళ్లలో డ్రగ్స్ వినియోగిస్తే సీజ్

## తనిఖీలు నిర్వహించి హెచ్చరించిన పోలీసులు

**హైదరాబాద్,డిసెంబర్28తెలుగు వెలుగు :**

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నగర పోలీసులు అప్రమత్తం అయ్యారు. పబ్, బార్ల, ఈవెంట్ నిర్వహిస్తున్న నిర్వహకులపై నిఘా పెట్టారు. హైదరాబాద్ లోని పబ్బులు, బార్లు, రెస్టారెంట్లు, రిసార్ట్లపై నిఘా పెంచారు. న్యూయర్ వేడుకలపై రంగంలోకి దిగిన నార్కొటిక్స్ బ్యూరో పోలీసులు.. స్థానిక పోలీసులు, ఎక్సైజ్ అధికారులతో కలిసి తనఖీ చేశారు. వేడుకల్లో ఎటువంటి డ్రగ్స్ కు వినియోగించకుండ చర్యలు తీసుకోవాలని యజమానులకు ఆదేశించారు. డ్రగ్ ఫ్రీ వేడుకలు నిర్వహిస్తామని వారి నుంచి అండర్టేకింగ్ తీసుకున్నారు. బంజారాహిల్స్ పరిధిలోని టాస్, హోయిస్ట్, పార్క్ హయత్, లీలా హైదరాబాద్ స్టార్ హోటల్ అండ్ బార్లలో తనిఖీలు చేశారు. ఉప్పల్ పరిధిలోని వేవ్ పబ్, రాజేంద్ర నగర్లోని సిలెబర్ టెర్రేస్ కిచెన్లో తనిఖీలు చేపట్టారు. ఫిల్మ్ నగర్ లోని మూన్స్ ÷న్ పబ్, జూబ్లీహిల్స్ లోని పలు పబ్బులు, బార్లలో తనిఖీలు చేశారు. సరూర్ నగర్ పరిధిలోని అర్బన్ బీట్స్, నైన్ ఓ నైన్, 1634ఈస్ట్ బార్, మోకిల పరిధిలోని రిసార్టులు, బార్లలో తనిఖీలు చేశారు. గచ్చిబౌలి, రాయదుర్గం, నార్సింగి పరిధుల్లోని పబ్బులు బార్లలో పోలీసులు తనిఖీ చేసిన వారి నుంచి అండర్ టేకింగ్ తీసుకున్నారు. పబ్బులలో డ్రగ్స్ దొరుకితే సీజ్ చేయడంతో పాటు లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరికలు జారీ చేశారు. సమయం ఇచ్చిన ప్రకారమే పబ్లు నిర్వహించాలని తెలిపారు. మందు సప్లై కూడా సమయం పాటించాలని సమయానికి మించి మందులు సప్లై చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. న్యూయర్ వేడుకల్లో అపశృతి చోటుచేసుకోకుండా పబ్ నిర్వాహకులు జాగ్రత్తగా నిర్వహించాలని తెలిపారు. ఏమాత్రం అలసట నిర్వహించినా చర్యలు తప్పవని పేర్కొన్నారు. మరోవైపు తెలంగాణ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్టంలో డ్రగ్స్ నిర్మూలన లక్ష్యం గా ఎక్సైజ్ డిపా÷-టం÷-మెంట్ పనిచేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పనిచేస్తున్నామన్నారు. నార్కోటిక్ డ్రగ్స్ ను కట్టడి చెయ్యడం లో ఎక్సైజ్ శాఖ బాగా కృషి చేసిందన్నారు. గంజాయి, డ్రగ్స్ ఎక్కువగా వినియోగించే ప్రాంతాలను గుర్తించామన్నారు. పబ్స్ పై ప్రత్యేక బృందాలతో స్పెషల్ ఆపరేషన్ నిర్వహించామని, గంజాయి నిర్మూలనలో భాగంగా ఆపరేషన్ ధూల్ పేట్ నిర్వహించామన్నారు.



# తెలుగు భాషను కాపాడుకుందాం

ఆత్మాభిమానాన్ని పెంచుకుందాం

తెలుగు భాష ఔన్నత్యం కోసం కృషి చేద్దాం

భాషా,సంస్కృతులను పరిరక్షించుకోవాల్సిందే

ప్రపంచ తెలుగు రచయితల మహాసభలో జస్టిస్ ఎన్వీరమణ పిలుపు

**విజయవాడ,డిసెంబర్28**

**తెలుగు వెలుగు :**

'తెలుగు భాషను కాపాడుకుందాం. ఆత్మాభిమానాన్ని పెంచుకుందాం అనే నినాదంతో ఐక్యత చాటేందుకు నలుమూలల నుంచి విజయవాడకు తరలివచ్చిన వారందరికీ వందనాలు' అని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. విజయవాడలో జరుగుతున్న ప్రపంచ తెలుగు రచయితల ఆరో మహాసభల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు.'తెలుగు భాషా, సంస్కృతిని పరిరక్షించుకున్నప్పుడే మనం గొప్పవారమవుతాం. జాతి మనుగడకు, వికాసానికి ధైర్యం కావాలి. భాష లేకపోతే.. ఎన్ని ఉన్నా చరిత్ర లేని అనాథలం, అక్షరం లేని అభాగ్యులం అవుతామన్నారు. విశ్వవ్యాప్తంగా ఉన్న తెలుగువారు మన సంస్కృతి, భాషను మరిచిపోకూడదని.. తెలుగు జాతి కీర్తి ప్రతిష్ఠలు నిత్యం వెలుగొందాలని కోరుకునే వ్యక్తిని నేను. తెలుగు భాషను దేశంలో వంద మిలియన్లకు పైగా మాట్లాడతారు. తెలుగుభాష పలుకుబడి వినసొంపైనది. అది సంగీతంలా ఉంటుంది.సామాన్య ప్రజలు కూడా కవితా ధోరణిలో మాట్లాడగలిగే అందమైన భాష తెలుగు. ఇంత అద్భుతమైన మన తల్లి భాష తెలుగును.. వ్యాపార, రాజకీయ ప్రయోజనాల కోసం వేరే భాష, సంస్కృతి వచ్చి కొల్లగొట్టడాన్ని మనం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరాదన్నారు. మన సంస్కృతి, భాష చిరకాలం నిలిచి ఉండేలా.. శ్రీశ్రీ, ఆరుద్ర, విశ్వనాథ సత్యనారాయణ, సినారెలాంటి గొప్ప కవులు, రచయితలు.. భానుమతి, సూర్యకాంతం, జమున, సావిత్రి, గుమ్మడి, జగ్గయ్య, అక్కినేని, ఎన్టీఆర్, రేలంగి, ఎస్వీఆర్, ఘంటసాల, మంగళంపల్లి బాలమురళీకృష్ణ, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఇలా ఎందరెందరో దిగ్గజాల ఘనమైన వారసత్వం మనది. ఈ వారసత్వం మరవకండి. మీరు గుర్తుంచుకోండి.. మీ పిల్లలకు గుర్తు చేయండి. 'భాష అనేది భావ వ్యక్తీకరణకు ఒక సాధనం. ప్రస్తుత కర్తవ్యం అభివృద్ధితోపాటు.. భాషా సంస్కృతులను మనం రక్షించుకోవాలన్నారు. 'ఎన్టీఆర్ వల్ల తెలుగు భాషకు.. ప్రజలకు గౌరవం పెరిగింది. ప్రభుత్వ అవార్డులకన్నా.. సమాజాన్ని మేల్కొలిపే రచనలే మిన్న. తెలుగును పరిపుష్టం చేసేలా ప్రభుత్వాలు ఆలోచించాలి. పత్రికలు, ఛానళ్లు తెలుగు అభివృద్ధికి పాటుపడాలి. తమిళనాడు తరహాలో మన పాలకులూ భాషాభివృద్ధికి కృషి చేయాలి. తెలుగుకు మద్దతిచ్చేవారికే ఓటు అని ప్రజలతో చెప్పించాలి. అలా చెప్పిస్తేనే.. మాతృభాష అభివృద్ధి, వైభవం దక్కుతుంది' అని జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. 'తెలుగు తల్లి ముద్దుబిడ్డ, మహోన్నత వ్యక్తి, తుది శ్వాస వరకూ తెలుగు భాష, సంప్రదాయాల పరిరక్షణ కోసం పోరాడిన యోధుడు రామోజీరావు సభా వేదిక నుంచి మిమ్మల్నందర్నీ చూస్తుంటే.. యావత్ తెలుగు ప్రపంచం నా ముందు సాక్షాత్కరిస్తోందని అన్నారు. తెలుగు భాష కీర్తి పతాకను ఎగుర వేసెలా సభలు నిర్వహిస్తున్న అందరికీ తెలుగు బిడ్డగా కృతజ్ఞతలు తెలియజేశారు. తెలుగు సాహిత్యం, వైభవం గురించి అనర్గళంగా ఇక్కడ మాట్లాడారన్నారు. తెలుగు జాతి అంటే మదరాసీలు కాదని తెలుగు రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు ప్రాణాలు విడిచారన్నారు. పురాణాలు, ఇతిహాసాలు దాటి ప్రజల భాషగా తెలుగు భాష మారిందన్నారు. ఒక సంగీతం తరహాలో అందమైన భాష తెలుగు భాష అని కొనియాడారు. వ్యాపార, రాజకీయ ప్రయోజనాలతో తెలుగు భాషను అణగదొక్కారని విమర్శించారు. తగినంత గుర్తింపు కూడా భాషకు దక్కలేదన్నారు. వాడుక భాషలో మనం ఇంకా ప్రజలకు దగ్గర కాలేదని.. తెలుగు భాష వృద్ధిపై మన ప్రభుత్వాలు దృష్టి పెట్టింది లేదన్నారు. కొన్ని దేశాల్లో వారి మాతృభాషలో విద్యాబోధన చేసి అద్భుతాలు సాధించారని వెల్లడించారు. వారి సాంకేతికతను, విజయాలను వారి భాషలోనే రాసుకున్నాయన్నారు. భవిష్యత్తుతరాలకు మాతృభాషపై ఒక



గౌరవం కలిగించాయన్నారు. ఆ తరహాలో మన తెలుగు భాషకు ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. 'పర భాషను నేర్చుకోండి... వ్యామోహం పెంచుకోకండి. నా సంస్కృతి నాశనం కాకుండా చూడాలని గాంధీజీ చెప్పేవారు. మాతృభాషలో విద్యను అభ్యసించి చాలా మంది ఉన్నత స్థితికి చేరారు. పెట్టుబడిదారులు ఇంగ్లీషు భాష ఉంటేనే ఉద్యోగాలు అనే పరిస్థితి కల్పించారు. తెలుగు భాషలోచదివి... దేశ విదేశాల్లో రాణిస్తున్న వారు ఎందరో. ప్రజా బాహుళ్యంలో మాతృభాషలోనే అన్ని నిర్ణయాలు ఉండాలి. ప్రభుత్వాలు కూడా తెలుగు భాషలోనే ఆదేశాల కాపీలు ఇచ్చే ఆలోచన చేయాలి. తెలుగు భాష వైభవం వల్లే తెలుగు రాష్ట్రాలకు కీర్తి ఉంటుంది. మన ఆచార, వ్యవహారాలు సక్రమంగా అమలు చేయాలి. అభివృద్ధితో పాటు భాషా సంస్కృతిని అలవాటు చేసుకోవాలి' అని జస్టిస్ ఎన్వీ రమణ వెల్లడించారు. మాతృభాషపై మమకారం ఉన్న వారి వల్లే మన భాషకు గౌరవం దక్కుతుందన్నారు. ఎన్టీఆర్ వంటి వారి వల్ల మన భాషకు, మన తెలుగు వాళ్లకు గౌరవం పెరిగిందన్నారు. మానవ బంధాలతో కూడిన రచనలే కలకాలం ప్రజల్లో నిలుస్తాయని.. కన్యాశుల్కం వంటి రచనలే ఇందుకు ఉదాహరణ అని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే అవార్డులు కన్నా... సమాజాన్ని మేల్కొలిపే రచనలే మిన్న అని తెలిపారు. తెలుగు భాషను పరిపుష్టం చేయాలనే ఆలోచనపై ప్రభుత్వం సానుకులంగా స్పందించాలని కోరారు. పత్రికలు, టీవీ ఛానళ్లు కూడా తెలుగు భాష అభివృద్ధి కోసం పాటుపడాలని.. లేదంటే భవిష్యత్తులో తెలుగు పేపర్లు, ఛానళ్లు చూసే పరిస్థితి ఉండదన్నారు. 'తమిళనాడులో అక్కడ భాషాభివృద్ధికి ఎన్నో చర్యలు తీసుకుంటున్నారని.. ఆ తరహాలో మన దగ్గర పాలకులు స్పందించడం లేదు. అక్కడ ఉన్న ఐక్యత, మన దగ్గర లేదనేది వాస్తవం. కవులు, భాషాభిమానులను చూసి ప్రభుత్వాలు భయపడవు. ప్రజలను కూడా తెలుగు భాషోద్యమంలో భాగస్వామ్యం చేయాలి. ప్రజల మద్దతుతో మన ప్రభుత్వం ఏర్పడుతుంది. తెలుగు భాషకు మద్దతు ఇచ్చేవారికే ఓటు అని ప్రజలతో చెప్పించండి. అప్పుడే మన భాష అభివృద్ధి, వైభవం తప్పకుండా సాకారం అవుతుందని ఎన్వీ రమణ పేర్కొన్నారు.కొత్తగా వచ్చిన కూటమి ప్రభుత్వం భాష అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఏపీలో ఏర్పాటు చేయాలని కోరారు. గత ప్రభుత్వం తెలుగు భాషను అణచివేసేలా ఇచ్చిన జివో 85ను రద్దు చేయాలన్నారు. సుప్రీంకోర్టులో ఉన్న ఈ కేసుపై దృష్టి పెట్టాలన్నారు. తెలుగు భాష ప్రాధికారిక సంస్థను మళ్లీ పునరుద్ధరించాలన్నారు. 2019 కి ముందు చంద్రబాబు ఏర్పాటు చేసినా.. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ఈ మహాసభల ద్వారా కవులు, రచయితలకు ప్రోత్సాహం అందించాలని.. వారికి భాషాభివృద్ధి కోసం పని చేసేలా ప్రోత్సహించాలన్నారు. 'తెలుగువారి శక్తి... తెలుగువాడి నాడి వ్యాపించాలి.. నేను కోరుకునేది అదేనంటూ ముగించారు.

# 108, 104 సేవలకు సింగిల్ సర్వీస్ ప్రొవైడర్

## కొత్తగా 190 కొత్త 108 వాహనాల కొనుగోలు

## వైద్య ఆరోగ్యశాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

**అమరావతి,డిసెంబర్28తెలుగు వెలుగు :**

ఇకపై 108, 104 సేవలకు సింగిల్ సర్వీస్ ప్రొవైడర్ ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోబోతున్నది. వైద్య ఆరోగ్యశాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక ప్రతిపాదనలకు సీఎం ఆమోదం తెలిపారు. 190 కొత్త 108 వాహనాల కొనుగోలుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 108 అంబులెన్స్ సిబ్బంది, డ్రైవర్లకు అదనంగా ఇకపై 4వేలు ఇవ్వనున్నారు. అందుబాటులోకి కొత్తగా 58 మహాప్రస్థానం వాహనాలు రానున్నాయి. ప్రతి మండలంలో జన ఔషధి స్టోర్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రివెంటివ్ హెల్త్ కేర్కు ప్రాధాన్యం ఇచ్చేలా వైద్య శాఖ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సీఎం సూచించారు. వైద్య శాఖలో పెండింగ్లో ఉన్న సమస్యలు, తీసుకురానున్న సంస్కరణలపై చర్చించారు. మంత్రి సత్య కుమార్తో పాటు, వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు.



# మన్మోహన్ విశాల హృదయం గల వ్యక్తి

## గుర్తు చేసుకున్న మంత్రి నారాలోకేశ్

**అమరావతి,డిసెంబర్28తెలుగు వెలుగు :**



భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం వ్యక్తం చేస్తున్నప్పుడు .. తమ కుటుంబం పట్ల ఆయనకున్న విశాల హృదయం, దయ గుర్తుకు వచ్చిందని విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. మన్మోహన్ సింగ్ అరుదైన రాజనీతిజ్ఞుడు. ఆయన విశాల హృదయానికి మేం రుణపడి ఉంటాం' అని లోకేశ్ గుర్తు చేసుకున్నారు. '2004 అలిపిరి బాంబు దాడి నుంచి చంద్రబాబు కోలుకున్నాక.. ఆ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఓడిపోయింది. ఆ క్లిష్ట సమయంలో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం చంద్రబాబు భద్రత తగ్గించే ప్రయత్నం చేసింది. మా పార్టీ నేతలు ఈ విషయాన్ని అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే చంద్రబాబుకు పూర్తి భద్రత పునరుద్ధరించాలని ఆయన ఆదేశించారు. నాటి రాష్ట్ర ప్రభుత్వ అభిమతానికి వ్యతిరేకంగా ఎన్ఎస్జీ కమాండోలతో పూర్తి భద్రత కల్పించాలని ఆదేశాలిచ్చారు.

# రైలుకిందపడి యువకుడి ఆత్మహత్య

**కడప,డిసెంబర్28తెలుగు వెలుగు :**

కడప జిల్లా ముద్దనూరులోని ఫ్లైల ఓవర్ బ్రిడ్జి సమీపంలోని రైలు పట్టాలపై శనివారం మూరబోయిన మనోజ్ కుమార్ (22) అనే యువకుడు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనపై ఎర్రగుంట్ల రైల్వే ఎస్ఐ సునీల్ కుమార్ రెడ్డి స్పందించారు. కొండాపురం నుండి ఎర్రగుంట్ల వైపు వెళ్లే రైలు పట్టాలపై జయంతి ఎక్స్ ప్రెస్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు చెప్పారు. మృతుడు విశాఖపట్నంలో ప్రయివేటు ఉద్యోగం చేస్తున్నట్లు గుర్తించారు. ఇంట్లో గొడవ పడి ఆత్మహత్యకు పాల్పడినట్లు చెప్పారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు.



# సోమవారమే సోమవతి అమావాస్య

## పూజలు, వ్రతాలకు ప్రత్యేకం (ఆధ్యాత్మికం )

**తిరుమల,డిసెంబర్27తెలుగు వెలుగు :**

హిందూ మతంలో అమావాస్య తిథికి చాలా ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. అమావాస్య తిథి రోజున స్నానం చేయడం, దానం చేయడం వల్ల పుణ్యఫలం లభిస్తుంది. ప్రతి నెలలో వచ్చే అమావాస్యకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. అమావాస్య తిథి రోజున పూర్వీకులకు తర్పణం విడవడం, పిండ ప్రదానం చేయడం ద్వారా వ్యక్తి విశేష ఫలితాలను పొందుతాడు. వేద క్యాలెండర్ ప్రకారం మార్గశిర అమావాస్య రోజున శివుడు , విష్ణువులను పూజించడంతో పాటు స్నానం చేయడం, దానం చేయడం శుభప్రదంగా పరిగణించబడుతుంది. ఇలా చేయడం వల్ల ఇంటిలో సుఖ, శాంతి, ఐశ్వర్యం మొదలైనవి లభిస్తాయని నమ్మకం. అంతేకాదు ఎవరైనా తెలిసి తెలియక చేసిన పాపాల నుంచి ఉపశమనం లభిస్తుందని విశ్వాసం. తమిళనాట అమావాస్యను మంచిరోజుగా భావిస్తారు. పుణ్యకార్యాలు చేస్తారు. పెళ్లిళ్లు ఇతర శుభకార్యాలకు అమావాస్యను ఎంచుకుంటారు. అమావాస్య ఆంగ్ల సంవత్సరంలో చివరి అమావాస్య కూడా అవుతుంది. ఈసారి మార్గశిర అమావాస్య సోమవారం వస్తుంది. కనుక ఈ రోజున సోమవతి అమావాస్య అని కూడా పిలుస్తారు. అయితే మార్గశిర అమావాస్య తిథి విషయంలో గందరగోళం నెలకొంది. ఈ అమావాస్య డిసెంబర్ 30న జరుపుకోవాలని కొందరు, 31న అమావాస్య జరుపుకోవాలని మరికొందరు అంటున్నారు. వైదిక క్యాలెండర్ ప్రకారం ఈసారి మార్గశిర మాస కృష్ణ పక్ష అమావాస్య తిథి డిసెంబర్ 30 తెల్లవారుజామున 4.01 గంటలకు ప్రారంభమవుతుంది. అదే సమయంలో ఈ అమావాస్య తిథి మర్నాడు రోజు డిసెంబర్ 31వ తేదీ తెల్లవారుజామున 3.56 గంటలకు ముగుస్తుంది. దీంతో రెండు రోజుల్లో ఏది అన్నదానిపై కొంత వివాదం ఉంది. అయితే సోమవారమే పూర్తిగా ఉంటున్నదున అదే మేలని పండితులు సూచిస్తున్నారు.





# తెలుగు రచయితల మహాసభలు గర్వకారణం

## అభినందనలు తెలిపిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబర్28తెలుగు వెలుగు :**

ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు నిర్వహించుకోవడం తెలుగువారికి గర్వకారణమని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. మాతృభాషను భవిష్యత్ తరాలకు పదిలంగా అందించడమే లక్ష్యంగా ఈ మహాసభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమం జరిగే ప్రాంగణానికి అమరజీవి పొట్టి శ్రీరాములు పేరును పెట్టడం, ఆ మహానుభావుడు తెలుగు జాతి కోసం చేసిన త్యాగాన్ని ప్రతి ఒక్కరికీ గుర్తు చేస్తోందన్నారు. ప్రధాన వేదికకు తెలుగు భాషాభివృద్ధి కోసం గణనీయ కృషి చేసిన రామోజీరావు పేరు పెట్టడం అభినందనీయమని చెప్పారు. ఈ మహాసభలకు విచ్చేసిన అతిథులకు, పాల్గొంటున్న తెలుగు భాషాభిమానులకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావాలని కోరుకుంటూ.. నిర్వాహకులకు చంద్రబాబు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



# నటి ఊర్మిళ కారు డ్రైవర్ నిర్లక్ష్యం

## కారు ఢీకొని మెట్రో కార్మికుడి దుర్మరణం

**ముంబై,డిసెంబర్28తెలుగు వెలుగు :**

ముంబైలో హీరోయిన్ ఊర్మిళ కొంతారే కారు శుక్రవారం రాత్రి బీభత్సం సృష్టించింది. ఈ ప్రమాదంలో మెట్రో ప్రాజెక్ట్‌లో పని చేస్తున్న కార్మికుడు మృతిచెందాడు. అతివేగంగా కారు నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. ఊర్మిళా కొంతారే డ్రైవర్ కారును అత్యంత వేగంగా నడిపాడని పోలీసులు పేర్కొన్నారు.నటి ఊర్మిళ కొంతారే శుక్రవారం రాత్రి షూటింగ్ ముగించుకుని ఇంటికి తిరిగి వస్తున్నారు. అయితే డ్రైవర్ కారుపై నియంత్రణ కోల్పోయాడు. పోయిసర్ మెట్రో స్టేషన్ సమీపంలో మెట్రో ప్రాజెక్ట్‌లో పనిచేస్తున్న ఇద్దరు కార్మికులను ఢీకొట్టింది. ఈ సంఘటన కండివలి తూర్పు దగ్గర అర్థరాత్రి 12.45 గంటలకు జరిగింది. అయితే సంఘటనాస్థలిలోనే ఒక కార్మికుడు ప్రాణాలు కోల్పోయాడు. మరో కార్మికుడు గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించారు. అలాగే డ్రైవర్‌కు తీవ్రగాయాలయ్యాయి. హ్యుందాయ్ వెర్నా అనే కారు అత్యంత వేగంతో నడుస్తోందని, సరైన సమయంలో ఎయిర్‌బ్యాగ్ తెరుచుకోవడంతో ఊర్మిళ ప్రాణాపాయం నుంచి బయటపడినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఊర్మిళ ఆస్పత్రిలో కోలుకుంటోంది. ర్యాష్ డ్రైవింగ్, నిర్లక్ష్యంతో కార్మికుడి మరణానికి కారణమైనందుకు డ్రైవర్‌పై సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఇదిలా ఉంటే ప్రమాదం జరిగిన విషయం ఊర్మిళకు కూడా తెలియదు. ప్రమాదం జరిగిన సమయంలో ఊర్మిళ కారులో నిద్రపోతుంది. సడన్‌గా ఎయిర్‌బ్యాగ్‌లు తెరుచుకోవడంతో ఆమె ప్రాణాలతో బయటపడిందని భర్త ఆదినాథ్ కొంతారే తెలిపారు. లేదంటే ఆమె ప్రాణాలు పోయేవని సమాచారం. ప్రస్తుతం ఆమె ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.





# శతక్కొట్టిన నితీశ్‌కుమార్ రెడ్డి

## మెల్‌బోర్న్ టెస్ట్‌లో రికార్డు శతకం

**మెల్‌బోర్న్,డిసెంబర్28తెలుగు వెలుగు :**

తెలుగు కుర్రాడు నితీశ్‌కుమార్ రెడ్డి ఆస్ట్రేలియా పర్యటనలో అదరగొట్టాడు. పేస్ ఆల్‌రౌండర్‌గా జట్టులోకి వచ్చిన అతడు మెల్‌బోర్న్ టెస్టులో జట్టును ఫాల్ ఆన్ గండం నుంచి బయటపడేశాడు. ఈక్రమంలో టెస్టు కెరీర్‌లో 171 బంతుల్లో తొలి శతకం సాధించాడు. ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన నితీశ్ తొలి బంతి నుంచి నిలకడైన ఆటతీరును ప్రదర్శించాడు. ప్రత్యర్థి బౌలర్లకు ఏమాత్రం అవకాశం ఇవ్వలేదు. ఆస్ట్రేలియా గడ్డపై 8వ స్థానంలో వచ్చి అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా నిలిచాడు. ఇంతకుముందు స్పిన్ దిగ్గజం అనిల్ కుంబ్లే (87) పేరిట ఈ రికార్డు ఉండేది. ఇప్పుడు దానిని అధిగమించాడు. సుందర్‌తో కలిసి భారత ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించిన నితీశ్ సెంచరీ సమయంలో టెన్షన్ వాతావరణం నెలకొంది. స్వల్ప వ్యవధిలో రెండు వికెట్లను భారత్ కోల్పోయింది. చివరి వికెట్‌గా సిరాజ్ మాత్రమే ఉన్నాడు. అప్పుడు నాన్‌స్ట్రైకింగ్ ఎండ్‌లో నితీశ్ 99 పరుగుల మీద ఉండటం.. కమిన్స్, బోలాండ్ కట్టుదిట్టంగా బంతులేయడంతో అభిమానుల్లో ఆందోళన రేగింది. అయితే, సిరాజ్ చక్కటి డిఫెన్స్‌తో ఆడి నితీశ్‌కు స్ట్రైకింగ్ ఇచ్చాడు. బోలాండ్ బౌలింగ్‌లో బౌండరీతో సెంచరీని పూర్తి చేశాడు. దీంతో ప్రేక్షకుల్లో ఉన్న నితీశ్ తండ్రి ముత్యాలరెడ్డిని అభినందిస్తూ ఫ్యాన్స్ సంబరాలు చేసుకున్నారు. నితీశ్‌తోపాటు సుందర్ (50) కూడా కీలక ఇన్నింగ్స్ ఆడాడు. తొమ్మిదో స్థానంలో వచ్చిన అతడు హాఫ్ సెంచరీ సాధించాడు. క్రీజ్‌లో పాతుకుపోయిన సుందర్ 146 బంతుల్లో అర్ధశతకం పూర్తి చేశాడు. అతడి కెరీర్‌లో ఇది నాలుగో హాఫ్ సెంచరీ. సెంచరీ హీరో నితీశ్‌తో కలిసి ఎనిమిదో వికెట్‌కు శతకం (127 పరుగులు) భాగస్వామ్యం నిర్మించాడు. నాథన్ లైయన్ బౌలింగ్‌లో స్లిప్‌లో క్యాచ్ ఇచ్చి 8వ వికెట్ రూపంలో పెవిలియన్‌కు చేరాడు. నితీశ్ సెంచరీ పూర్తయ్యాక బ్యాడ్‌లైటింగ్ కారణంగా ఆట నిలిచిపోయింది. అప్పటికి భారత్ స్కోరు 358/9. క్రీజ్‌లో నితీశ్ (105?), సిరాజ్ (2) ఉన్నారు. ఇంకా భారత్ 116 పరుగులు వెనకబడి ఉంది. అయితే, వర్షం వచ్చేయడంతో పిచ్‌ను కవర్లతో సిబ్బంది కప్పేశారు. ఎంతకీ తగ్గకపోవడంతో ఆటను నిలిపేస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు. దీంతో మూడో రోజు ఆట ముగిసింది. ఇవాళ భారత్ నాలుగు వికెట్లను కోల్పోయి 193 పరుగులు రాబట్టింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్ 474 పరుగులు చేసిన సంగతి తెలిసిందే.



# వైకాపా నేతలకు కళ్లు నెత్తికెక్కాయి

### ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే గట్టిగా బుద్ధి చెబుతాం

### ఇది వైకాపా రాజ్యం అనుకుంటున్నారా?

### గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబుకు పరామర్శ

### దాడి గురించి ఆరా తీసిన పవన్ కళ్యాణ్

**కడప,డిసెంబర్28తెలుగు వెలుగు :**

అహంకారంతో వైకాపా నేతలకు కళ్లు నెత్తికెక్కాయని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ఘాటుగగా హెచ్చరించారు. ఇది కూటమి ప్రభుత్వం.. వైకాపా రాజ్యం అనుకుంటున్నారా.. ఖబడ్దార్. ఇష్టారాజ్యంగా చేయలేరు. మీ అహంకారం ఎలా అణచివేయాలో మాకు తెలుసు. చేసి చూపిస్తాం. అధికారులపై దాడి చేస్తే తోలు తీస్తాం' అని పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. కడప రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబును డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధితుడికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం పవన్ మీడియాతో మాట్లాడారు. 'గాలివీడు ఎంపీడీవో జవహర్‌బాబును అమానుషంగా కొట్టారు. అధికారులపై దాడి చేయడం వైకాపాకు కొత్త కాదు. ఆధిపత్యం, అహంకారంతో అధికారులపై దాడులు చేస్తే ఎలాంటి శిక్షలు పడతాయో చూపిస్తాం. పులివెందుల నియోజకవర్గంలో ఓ రైతు కుటుంబం ఆత్మహత్యపై పవన్ స్పందించారు. ఆ ఘటన బాధాకరమని.. దీనిపై విచారణ జరుగుతోందని పేర్కొన్నారు. రెండ్రోజుల క్రితం రైతు తన భూమి మ్యుటేషన్ పెట్టుకున్నారని.. ఎలాంటి పరిస్థితుల్లో ఈ ఘటన జరిగిందో నివేదిక వచ్చాక చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.అన్నమయ్య జిల్లా గాలివీడు ఎంపీడీవో జవహర్‌బాబుపై దాడి జరిగిన విషయం తెలిసిందే. ప్రస్తుతం కడప రిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఆయన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పరామర్శించి దాడి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పవన్ మీడియాతో మాట్లాడుతూ ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. బాధ్యులను వదిలిపెట్టమని హెచ్చరించారు. ఇదిలాఉండగా, పవన్‌ని చూసేందుకు అక్కడికి వచ్చిన పలువురు అభిమానులు అత్యుత్సాహం ప్రదర్శించారు. ఆయన సీరియస్‌గా మీడియాతో మాట్లాడుతున్న సమయంలో 'ఓజీ.. ఓజీ.. ఓజీ' అంటూ స్లోగన్లు చేశారు. దీనిపై ఆయన ఆగ్రహానికి గురయ్యారు. 'ఏంటయ్యా మీరు. ఎప్పుడు ఏ స్లోగన్ ఇవ్వాలో మీకు తెలియదు. పక్కకు రండి' అంటూ తన అసహనాన్ని





తెలియజేశారు. పవన్‌కల్యాణ్ ప్రస్తుతం రాజకీయాల్లో ఎంతో బిజీగా ఉన్నారు. వరుస మీటింగ్స్, సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. మరోవైపు, దర్శక - నిర్మాతలకు ఇబ్బందులు కలగకుండా ఇప్పటికే పట్టాలెక్కించిన సినిమాలను పూర్తిచేస్తున్నారు. తన తదుపరి చిత్రాలు 'ఓజీ', 'హరిహర వీరమల్లు' షూట్స్‌లో వీలు కుదిరినప్పుడు పాల్గొంటున్నారు. సుజీత్ దర్శకత్వంలో ఆయన నటిస్తోన్న చిత్రమే 'ఓజీ'. యాక్షన్ థ్రిల్లర్ ఫిల్మ్‌గా ఇది సిద్ధమవుతోంది. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై దానయ్య నిర్మిస్తున్నారు.

# రాజ్యాంగ రచనలో తెలుగువారి పాత్ర చిరస్మరణీయం

### ప్రముఖుల చిత్రాలతో వినూత్నంగా అసెంబ్లీ క్యాలెండర్

### ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు నాయుడు

**అమరావతి,డిసెంబర్28తెలుగు వెలుగు :**

రాజ్యాంగ రచనలో తెలుగువారి పాత్ర చిరస్మరణీయమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ప్రముఖుల చిత్రాలు, చరిత్రను తెలిపేలా వినూత్నంగా రూపొందిచిన అసెంబ్లీ క్యాలెండర్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ

సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తి చేసుకుందని.. దీంతో ఆనాటి రాజ్యాంగ రచనలో భాగస్వాములైన తెలుగు ప్రముఖులను స్మరించేలా క్యాలెండర్ రూపొందించినట్లు తెలిపారు. 2025 సంవత్సరానికి రూపొందించిన నూతన అసెంబ్లీ క్యాలెండర్‌ను తన నివాసంలో శనివారం సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. గోబ్యాక్ సైమన్ అంటూ తెగువ చూపిన ధీరుడు టంగుటూరి ప్రకాశం పంతులు రాజ్యాంగ రచనలో భాగస్వామి కావడం గర్వకారణమని అన్నారు. రాజ్యాంగంలోని స్థానిక సంస్థలు, గవర్నర్ విచక్షణ అధికారాలు వంటి అంశాల రూపకల్పనలో సహాయ సహకారాలు టంగుటూరి ప్రకాశం పంతులు అందించారని చెప్పారు. భోగరాజు పట్టాభి సీతారామయ్య రాజ్యాంగ సభా సంప్రదింపుల కమిటీలో సభ్యుడిగా సేవలు అందించారని అన్నారు. దుర్గాభాయ్ దేశ్‌ముఖ్ జాతీయ భాష, న్యాయవ్యవస్థ, స్వాతంత్య్రం, మానవ అక్రమ రవాణాపై చేసిన కీలక సూచనలకు రాజ్యాంగ సభ ఆమోదం తెలిపిందని చెప్పారు. జాతీయ భాష గురించి మోటూరి సత్యనారాయణ, అధికార వికేంద్రీకరణ, అత్యవసర అధికారాలు రెండు సభలు ఆంధ్రరాష్ట్ర ఏర్పాటుపై ఎన్జీ రంగా సూచనలు చేశారన్నారు. వీరితో పాటు వీసీ కేశవరావు, అల్లాడి కృష్ణస్వామి, మొసలికంటి తిరుమలరావు, కళా వెంకట్రావులు తమ వంతు సేవలు అందించారని గుర్తుచేశారు. ఇలాంటి వారి చిత్రపటాలతో అసెంబ్లీ క్యాలెండర్‌ను రూపొందించి ఆవిష్కరించడం సంతోషంగా ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్న పాత్రుడు, డిప్యూటి స్పీకర్ రఘురామకృష్ణంరాజు తో పాటు అసెంబ్లీ సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్న కుమార్ హాజరయ్యారు.



# ఐదేళ్లలో పదిసార్లు విద్యుత్ చార్జీలు పెంపు

## టీడీపీ మాజీ ఎమ్మెల్యే వర్మ విమర్శలు

**కాకినాడ,డిసెంబర్28తెలుగు వెలుగు :**

మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన ఐదేళ్లలో పది సార్లు విద్యుత్ చార్జీలు పెంచారని పిఠాపురం టీడీపీ మాజీ ఎమ్మెల్యే వర్మ అన్నారు. జగన్ అవినీతి మూలంగా రాష్ట్ర విద్యుత్ సంస్థలపై రూ. 1.29 వేల కోట్ల భారం పడిందని అన్నారు. విద్యుత్ చార్జీలు పెంపు వల్ల ప్రజలపై రూ. 32 వేల 166 కోట్లు భారం పడిందన్నారు. విద్యుత్ సంస్థల కోసం రూ.49 వేల కోట్లు అప్పు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డిదేనని ఆరోపించారు. జెన్కో విద్యుత్ ఎ÷-లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తి తగ్గించడం వల్ల రూ. 3 వేల కోట్లకు పైగా నష్టం వాటిల్లిందని అన్నారు. 2023, 24 సంవత్సరాల్లో జగన్ పెంచిన విద్యుత్ చార్జీలే ఇప్పుడు పెరిగాయన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వమేదో విద్యుత్ చార్జీలు పెంచినట్లుగా వైసీపీ నేతలు డ్రామాలు ఆడుతున్నారని వర్మ విమర్శించారు.



## ఈ కార్ రేసులో ప్రభుత్వ ధనం

# దుర్వినియోగం

మొదటి పేజీ తరువాయి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కి ఈడీ నోటీసులపై మెదక్ ఎంపీ రఘునందన్ రావు స్పందించారు. అందుకే కేటీఆర్ పై ఈడీ కేసు నమోదవుతుంది.. విచారణను ఆయన ఎదుర్కోవాల్సి ఉంటుందనితెలిపారు. ఈడీ, మోడీ, బోడి అని నోరు పారేసుకునే టప్పుడు నోరు, ఒళ్ళు జాగ్రత్తగా పెట్టుకుంటే మంచిదని కేటీఆర్ కు రఘునందన్ రావు హెచ్చరించారు. గతంలో ఎమ్మెల్సీ కవిత కూడా ఇలానే మాట్లాడిందని తెలిపారు. తనను అరెస్ట్ చెయ్యి అని ట్విట్టర్‌లో పెట్టిన టిల్లు.. కేసు కాగానే కోర్టుకి వెళ్ళాడని విమర్శించారు. ధైర్యముంటే కేటీఆర్ జైలుకి వెళ్ళాలి.. జైలు లోపల ఎలా ఉంటుందో చూసి రావాలని రఘునందన్ రావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాగా.. ఫార్ములా ఈ-కార్ కేసులో కేటీఆర్ పై ఏసీబీ, ఈడీ కేసులు నమోదు చేసిన సంగతి తెలిసిందే.. ఫార్ములా ఈ-కార్ రేసులో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందంటూ కేసు నమోదు చేశారు. మనీలాండరింగ్, ఫెమా ఉల్లంఘన కింద ఈడీ, ఏసీబీ కేసు నమోదు చేసింది. ఫార్ములా ఈ-కార్ రేసులో ప్రమేయం ఉన్న కేటీఆర్, అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిపై కేసు నమోదు చేసింది.

# మన్మోహన్ అంత్యక్రియల్లో నిర్లక్ష్యం

### ప్రత్యేక స్థలం కేటాయించకపోవడం దారుణం

### కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ విమర్శలు

**న్యూఢిల్లీ,డిసెంబర్28తెలుగు వెలుగు :**

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలను శనివారం ఢిల్లీ నిగమ్‌బోధ్ ఘాట్ వద్ద నిర్వహించడం వివాదానికి దారి తీసింది. మాజీ ప్రధానిని, సిక్కు సమాజాన్ని నరేంద్ర మోడీ ప్రభుత్వం 'పూర్తిగా అవమానించింది' అని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇతర నేతలకు ప్రత్యేక అంత్యక్రియల ప్రదేశాలు కేటాయించిన సందర్భాలను రాహుల్ ఉటంకించారు.అయితే కాంగ్రెస్ రాజకీయాలకు పాల్పడుతోందని బిజెపి ఆరోపించింది. మన్మోహన్ సింగ్‌ను 'ఎన్నడూ గౌరవించని' కాంగ్రెస్ 'ఆయన మరణం తరువాత రాజకీయాలకు పాల్పడడం శోచనీయం' అని బిజెపి సీనియర్ నేత సుధాంశు త్రివేది అన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి, పివి నరసింహారావు సహా గాంధీయేతర నేతలకు కాంగ్రెస్ ఎన్నడూ సముచిత గౌరవం ఇవ్వలేదని త్రివేది ఆరోపించారు. సింగ్ స్మారకచిహ్నానికి ప్రభుత్వం స్థలం కేటాయిస్తుందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు, సింగ్ కుటుంబానికి కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికే వర్తమానం పంపినట్లు హోమ్ మంత్రిత్వశాఖ శుక్రవారం రాత్రి పొద్దుపోయిన తరువాత ఒక ప్రకటన జారీ చేయడం ద్వారా కాంగ్రెస్ ఆరోపణను ఖండించిన తరువాత,సింగ్ అంత్యక్రియలు జరిగిన కొన్ని గంటల తరువాత రాహుల్ ఆ వ్యాఖ్యలు చేశారు. ఖర్గే శుక్రవారం ఉదయం సింగ్ కుటుంబాన్ని సంప్రదించిన పిమ్మట స్మారకచిహ్నం ఏర్పాటయ్యే చోట అంత్యక్రియలు నిర్వహించవలసిందని ప్రధాని నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేశారు. అయితే, ఆ డిమాండ్‌కు ప్రభుత్వం అంగీకరించలేదు. దీనితో 'దేశ తొలి సిక్కు ప్రధాని'ని అధికార బిజెపి అవమానించిందని కాంగ్రెస్ ఆరోపించింది. సింగ్‌ను 'భారత మాత్ర గొప్ప పుత్రుడు, సిక్కు సమాజం నుంచి తొలి ప్రధాని' అని రాహుల్ అభివర్ణిస్తూ, శనివారం నిగమ్‌బోధ్ ఘాట్‌లో అంత్యక్రియలు నిర్వహించడం ద్వారా ప్రస్తుత ప్రభుత్వం ఆయనను పూర్తిగా అవమానించింది' అని ఆరోపించారు. 'ఇప్పటి వరకు మాజీ ప్రధానులు అందరినీ గౌరవిస్తూ, ప్రతి ఒక్కరూ ఏమాత్రం అసౌకర్యం లేకుండా అంతిమ దర్శనం చేసుకుని, శ్రద్ధాంజలి ఘటించేందుకు వీలుగా అధీకృత శ్మశాన వాటికల్లో వారి అంత్యక్రియలు నిర్వహించడమైంది' అని ఆయన తెలిపారు. సింగ్ అత్యధిక గౌరవానికి, స్మారక చిహ్నానికి అర్హుడని రాహుల్ పేర్కొన్నారు. 'దేశ మహోన్నత పుత్రునికి, ఆయనకు గర్వకారణమైన సమాజానికి ప్రభుత్వం మన్నన చూపి ఉండవలసింది అని రాహుల్ అన్నారు. ప్రధానిగా సింగ్ హయాంలో భారత్ ఆర్థిక అగ్ర రాజ్యం అయిందని, ఆయన విధానాలకు ఇప్పటికీ దేశంలోని నిరుపేదలు, వెనుకబడిన తరగతుల మద్దతు లభిస్తోందని రాహుల్ గుర్తు చేశారు. కాగా, కాంగ్రెస్ లోక్‌సభ విప్ మాణిక్కం ఠాగూర్ 2016లో మాజీ ప్రధాని ఎబి వాజ్‌పేయి అంత్యక్రియల ఫుటేజ్‌ను పంచుకుంటూ, 'ఆ విధంగా ప్రవర్తించడం ఎంతో బాధిస్తోంది' అని అన్నారు. ప్రజల ఒత్తిడితోనే బిజెపి ప్రభుత్వం భవిష్యత్తులో ఒక స్మారకచిహ్నం నిర్మించాలనే ఆలోచన ఉన్నట్లు ప్రకటించిందని రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ ఆరోపించారు.



# తిరుగులేని నేతగా జనసేనాని

**2024 ఎన్నికలతో సమర్థనాయకుడిగా అవతరణ**

**సమస్యల పరిష్కరంలో చొరవతో ప్రజలకు చేరువ**

**అద్భుత విజయంతో ప్రజానాయకుడిగా పవన్**

**అమరావతి,డిసెంబర్28తెలుగు వెలుగు :**

ఈ యేడాది ఎన్నికల్లో అసలుసిసలు హీరోగా పవన్ కళ్యాణ్ అవతరించయారు. గత ఎన్నికల్లో ఒక్కటంటే ఒక్కసీటు గెలిచిన జనసేన..ఈ యేడాది సార్వత్రిక ఎన్నికల్లో విజృంభించింది. దీంతో పవన్ కళ్యాణ్ తిరుగులేని నేతగా ఎదిగారు. ఓ రకంగా చెప్పాలంటే ఎపిలో బలమైన నేతగా పవన్ అవతరించారు. అలాగే ఆయన డిప్యూటి సిఎంగా ప్రజాసమస్యలపై స్పందిస్తూనే, పరిష్కిరం కోసం చేస్తున్న కృషి ప్రజల్లో నిజమైన నేతగా నిలుపుతోంది. తిరుమల లడ్డూ వ్యవహారంతో హిందువుల్లో బలమైన ప్రశ్నించే నేతగా ఎదిగారు. దీంతో దేశ ప్రజల దృష్టిని కూడా పవన్ కళ్యాణ్ ఆకర్షించారు. పవన్ కళ్యాణ్ మాత్రం సనాతన ధర్మాన్ని రక్షించుకోవల్సిన అవసరం ఉందని, తమ పార్టీ సనాతన ధర్మ పరిరక్షణకు కృషిచేస్తుందని బహిరంగంగా ప్రకటించడంతో పాటు తిరుపతిలో ఓ సభ ఏర్పాటుచేసి డిక్లరేషన్ ప్రకటించారు. దీంతో ఏపీలో సనాతన ధర్మ పరిరక్షణ బ్రాండ్ అంబాసిడర్‌గా పవన్ కళ్యాణ్ గుర్తింపు పొందారు. ఇతర మతాలను గౌరవిస్తూనే సనాతన ధర్మాన్ని పరిరక్షించుకోవల్సిన అవసరాన్ని ధైర్యంగా చెప్పారు. దేశ స్థాయిలో సనాతన ధర్మ పరిరక్షణకు అవసరమైతే తాను నాయకత్వం వహిస్తాననే రీతిలో సందేశం ఇచ్చారు.

2024 సంవత్సరం పవన్‌కు లక్కీ ఇయర్‌గా చెప్పుకోవచ్చు. 2014లో పార్టీ పెట్టినప్పటి నుంచి 2023 వరకు పవన్ కళ్యాణ్ రాజకీయంగా ఎలాంటి విజయాలను చూడలేదు. కానీ 2024లో తాను ఊహించదానికంటే ఎక్కువ విజయాలను అందుకున్నారు. తనతో పాటు జనసేన పార్టీకి 2014 కలిసొచ్చిందనే చెప్పుకోవాలి.మహారాష్ట్ర ఎన్నికలు దేశం దృష్టిని ఆకర్షించాయి. ఇండియా (మహా వికాస్ అఘాడీ), ఎన్డీయే(మహాయుతి) కూటమి మధ్య హోరాహోరీ పోరు నడిచింది. సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమి ఎక్కువ లోక్‌సభ స్థానాలు గెలుచుకోవడంతో శాసనసభ ఎన్నికల్లో ఎవరు గెలుస్తారనే ఉత్కంఠ నెలకొంది. రెండు కూటములు అధికారంపై ధీమా వ్యక్తం చేశాయి. చివరకు ఎన్డీయే కూటమి భారీ విజయం సాధించింది. ముఖ్యంగా గతంలో తెలుగు ఓటర్లు ఎక్కువుగా ఉండే నియోజకవర్గాల్లో కాంగ్రెస్ లేదా ఆ పార్టీ మద్దతు దారులు ఎక్కువుగా గెలుపొందేవారు. ఈసారి పవన్ కళ్యాణ్ తెలుగు ఓటర్లు ఎక్కువ ప్రభావం చూపించే నియోజకవర్గాల్లో మహాయుతి కూటమి అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించారు. పవన్ కళ్యాణ్ ప్రచారం చేసిన అన్ని నియోజకవర్గాల్లో మహాయుతి కూటమి మంచి ప్రదర్శన కనబర్చింది. దీంతో పవన్ కళ్యాణ్ ఇమేజ్ తెలుగు రాష్ట్రాలను దాటి జాతీయస్థాయికి వెళ్లింది. బిజెపిలో కూడా పవన్ కళ్యాణ్ పట్ల కొంత ఆరాధ్యభావం పెరిగింది. మరోవైపు ఎన్డీయే సమావేశాల్లో పవన్ కళ్యాణ్‌ను ప్రధాని మోదీ ప్రశంసలతో ముంచెత్తడం ఆయన ఇమేజ్‌ను దేశ స్థాయిలో మరింత పెంచింది. మొన్నిటి సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసిన 21 శాసనసభ, రెండు పార్లమెంట్ స్థానాల్లో గెలుపొంది జనసేన వంద శాతం విజయం



సాధించింది. ఈ ఎన్నికల తర్వాత జనసేన పార్టీ ఉండదని, పవన్ కళ్యాణ్ రాజకీయాలకు పనికిరారంటూ ఎంతోమంది ఎన్నో విమర్శలు చేసినా ఆయన పట్టించుకోలేదు. మాజీ సిఎం జగన్ అయితే పవన్ కళ్యాణ్ పెళ్లిళ్లపై ఎకసక్కాలు ఆడారు. వరుస విమర్శలు చేశారు. కానీ అవన్నీ వైసిపికే తగిలి ఆ పార్టీ మట్టికొట్టుకు పోయింది. గత దశాబ్ద కాలంలో రాజకీయంగా పవన్ బాగా పరిణతి చెందారు. ఏవిధమైన వ్యూహాలతో ముందుకెళ్లాలో సరిగ్గా అంచనా వేసుకోగలిగారు. అప్పటి అధికారపక్షం వైసీపీ ఎన్ని ఇబ్బందులు పెట్టినా, వ్యక్తిగతంగా టార్గెట్ చేసినా వెనక్కి తగ్గలేదు.. ప్రతి విమర్శకు ధీటైన జవాబుఇస్తూ ముందుకుసాగారు. వారాహి యాత్రతో ప్రజలతో మమేకమయ్యారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలనివ్వబోనన్న మాటపై చివరివరకు నిలబడుతూ.. బీజేపీ, టీడీపీ, జనసేన మధ్య పొత్తు కుదరడంతో పవన్ కళ్యాణ్ కీలకపాత్ర పోషించారు. జనసేనకు సీట్ల కేటాయింపుపై ఎన్నో రకాల విమర్శలు వచ్చినా.. తాను పోటీచేసే అన్ని స్థానాల్లో గెలిచి సత్తా చాటడమే తన ముందున్న కర్తవ్యమంటూ ముందుకెళ్లారు. చివరకు పోటీచేసిన అన్ని స్థానాల్లో గెలిచి చరిత్ర సృష్టించారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల ముందు వరకు జనసేన ఓ రాజకీయపార్టీ.. ఎన్నికల తర్వాత ఆపార్టీ ఓ శక్తిగా మారింది. పవర్ ఉంటే ఏదైనా చేయ్యెచ్చు.. జనసేన లక్ష్యం చేరుకోవాలంటే పవర్ కావాలంటూ పవన్ కళ్యాణ్ పదేపదే వ్యాఖ్యానించే వారు. ఎన్నికల తర్వాత ఏపీ ప్రభుత్వంలో జనసేన భాగస్వామిగా ఉంది. పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను పవన్ కళ్యాణ్ మర్చిపోలేదు. అధికారంలో ఉన్నా.. లేకపోయినా తాను ప్రజాసేవకుడినేనంటూ ముందుకు సాగారు. ప్రభుత్వ పరంగా తీసుకునే నిర్ణయాల్లో ఎక్కడా తొందరపాటు చూపించకుండా.. నిదానంగా ముందుకెళ్తూ.. అందుబాటులో ఉన్న వనరులతో ఏ విధంగా అభివృద్ధి చేయగలమో ప్రణాళికలు రచించుకుంటూ ముందుకెళ్తున్నారు. తనకు ఇష్టమైన గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖల బాధ్యతలను నిర్వర్తిస్తూ.. రాష్ట్రంలో తనదైన మార్క్ పాలనను ప్రజలకు చూపించేందుకు

# మా నాన్నను కాంగ్రెస్ అగౌరవపర్చింది

**సిడబ్ల్యూసిలో సంతాపం తెలపనేలేదు**

**దివంగత ప్రణబ్ ముఖర్జీ కూతురు శర్మిష్టా ముఖర్జీ**

**ఎక్స్ వేదికగా సూటిగా ప్రశ్నలు**

**పివికి జరిగిన అవమానాన్ని మాత్రం ప్రశ్నించేదెవరు?**

**న్యూఢిల్లీ,డిసెంబర్27 తెలుగు వెలుగు :**

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియల సమయంలో కాంగ్రెస్ పార్టీలో వివాదం చెలరేగింది. తన తండ్రి, మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీని కాంగ్రెస్ పార్టీ సరిగ్గా గౌరవించలేదని, ఆయన విషయంలో తీరని అన్యాయం చేశారని శర్మిష్టా ముఖర్జీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. నిజానికి పివిని అధికారంలో ఉండి కాంగ్రెస్ నిరాదరించింది. మరణిస్తే మర్యాదలు పాటించలేదు. కాంగ్రెస్ కార్యాలయం ముందునుంచే పివి భౌతిక కాయాన్ని పంపించివేశారు. ఓ రకంగా చెప్పాలంటే అత్యంత నీచంగా అగౌరవపర్చిన తీరుచరిత్ర ఎన్నటికీ మరువదు. కానీ అధికారంలో ఉన్న బిజెపి మాత్రం అటు ప్రణబ్ ముఖర్జీని, ఇప్పుడు మన్మోహన్ సింగ్‌లను సమున్నతస్థాయిలో గౌరవించింది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు శనివారం అధికారిక లాంఛనాలతో నిర్వహించడమే కాదు...రాష్ట్రపతి, ప్రధాని, మంత్రులు, ఉపరాష్ట్రపతి, స్పీకర్ అంతా హాజరౌ గౌరవాన్ని చాటుకున్నాన్నారు. ఏఐసీసీ ఆఫీస్ నుంచి నిగమ్ బోధ్ వరకు మాజీ ప్రధాని అంతిమయాత్ర జరిగింది. అనంతరం అక్కడే అంత్యక్రియలు నిర్వహించారు. ఆ ప్రదేశంలోనే స్మారకం నిర్మించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాసారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. కానీ తన తండ్రి విషయంలో కాంగ్రెస్ నేతలు ఉదాసీనంగా వ్యవహరించారని ప్రణబ్ ముఖర్జీ కూతురు షర్మిష్ట ఆరోపించారు. మన్మోహన్ విషయంలో చూపిన శ్రద్ధ, ప్రేమ, గౌరవం తన తండ్రి ప్రణబ్ ముఖర్జీ ఎందుకు చూపలేదని శర్మిష్టా ముఖర్జీ ప్రశ్నించారు. తన తండ్రి ప్రణబ్ ముఖర్జీ చనిపోతే కనీసం సీడబ్ల్యూసీ (అచిఅ) సమావేశం కూడా నిర్వహించకపోవడాన్ని ఆమె తప్పుపట్టారు. కాంగ్రెస్ పార్టీకి ఎంతో సేవ చేసిన ప్రణబ్ ముఖర్జీ అనంతరం దేశానికి రాష్ట్రపతిగా సేవలు చేసినా ప్రయోజనం లేకపోయిందని మండిపడ్డారు. ప్రణబ్ ముఖర్జీకి నివాళు లర్పించేందుకు సీడబ్ల్యూసీ సమావేశం నిర్వహించి అధికారికంగా నివాళులు ఎందుకు అర్పించలేదని ఎక్స్ వేదికగా



ప్రశ్నించారు. ప్రణబ్ ముఖర్జీ 2020లో మరణించారు. ఆ సమయంలో సీడబ్ల్యూసీ సమావేశం నిర్వహించకపోవడంపై శర్మిష్టా ముఖర్జీ పలు విషయాలు లేవనెత్తారు. నివాళి అర్పించేందుకు సీడబ్ల్యూసీ భేటీ ఎందుకు నిర్వహించలేదని అడిగితే.. రాష్ట్రపతిగా చేసిన వారికి అలా చేయరని చెప్పి తనను తప్పుదోవ పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రపతులకు సీడబ్ల్యూసీ సమావేశం నిర్వహించి సంతాపం తెలిసేపే ఆ సంప్రదాయం పాటించడం లేదని ఓ సీనియర్ కాంగ్రెస్ నేత తనకు చెప్పారని తెలిపారు. కానీ తన తండ్రి డైరీని చదివితే అది నిజం కాదని తెలిసిందని... గతంలో రాష్ట్రపతి కెఆర్ నారాయణన్‌కు నివాళు లర్పించేందుకు సీడబ్ల్యూసీ భేటీ నిర్వహించినట్లు అందులో ఉందన్నారు. కనీసం శర్మిష్ట చిన్న విషయానికే ఆవేదన చెందారు. కానీ పివి విషయంలో కాంగ్రెస్ చేసిన దుర్మార్గానికి చరిత్ర ఎన్నటికీ క్షమించదు. చీమూ నెత్తురు ఉన్న ప్రజలు ఈ విషయం గురించి ఆలోచిస్తూనే ఉంటారు. పివి అంత్యక్రియలు హస్తినలో నిర్వహించకుండా అత్యంత అగౌరవంగా ఆయన భౌతిక కాయాన్ని హైదరాబాద్‌కు పంపించిన వైనం దేశ ప్రజలు నేటికీ మరచి పోలేదు.

# ఎసిబి వలలో సర్వేయర్

**లంచం తీసుకుంటుండగా పట్టివేత**

**భద్రాద్రికొత్తగూడెం,డిసెంబర్28తెలుగు వెలుగు :**



ఏసీబీ అధికారులు ఎన్ని దాడులు చేసినా.. ఎంత మంది పట్టుబడుతున్నా.. లంచావతారులు మాత్రం తగ్గడం లేదు. తాజాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రూ.50 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు ఓ సర్వేయర్. దమ్మపేట మండలం గాంధీనగరంలో ఓ వ్యక్తి నుండి మండల సర్వేయర్ మెరుగు వెంకటరత్నం 50 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాడు. ఖమ్మంలో నివాసముండే మద్దినేని వెంకట్ కు దమ్మపేట మండలంలో పొలాలు ఉన్నాయి. తన చెల్లెలుకు సంబంధించిన పొలం పాస్ బుక్ కోసం దరఖాస్తు చేసుకోగా, సర్వే పూర్తి చేసిన సర్వేయర్ వెంకటరత్నం రిపోర్ట్ తన దగ్గరే ఉంచుకొని లక్షా యాభై వేలు డిమాండ్ చేశాడు. అంతమొత్తం తమవద్ద లేదని, రూ.50 వేలకు ఒప్పందం చేసుకుని బాధితుడు మద్దినేని వెంకట్ ంఅః ని ఆశ్రయించాడు. ఫిర్యాదు స్వీకరించిన అ డీఎస్పీ వై. రమేష్ టీం మండలంలోని గాంధీ నగరంలో మాటువేసి సర్వేయర్ లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. లంచగొండి సర్వేయర్ ను అరెస్టు చేసి వరంగల్ కోర్టుకు తరలించారు. తన రికార్డులన్నీ స్పష్టంగా ఉన్నప్పటికీ నెంబర్లు తేడాలు ఉన్నాయంటూ.. తన మ్యాపులో లేదంటూ నెల రోజులుగా తిప్పుతూ డబ్బులు డిమాండ్ చేశారని బాధితులు పేర్కొన్నారు. రెవెన్యూ పై కనీసం నాలెడ్జి లేని వ్యక్తి ఆరేళ్లుగా సర్వేయర్ గా ఇక్కడ పనిచేస్తున్నాడని, ఎవరు ఏ పని కోసం వచ్చినా సకాలంలో పనులు చేయకుండా విసిగించేవాడని ఫిర్యాదుదారుడు తెలిపాడు. డబ్బులు డిమాండ్ చేస్తూ రైతుల కష్టాన్ని కొల్లగొడుతుండటంతో విసిగిపోయి ఏసీబీ నాశ్రయించానని వెంకట్ తెలిపాడు.

# నాన్నకు ప్రేమతో..

**హిమాన్షు పాటకు కెటిఆర్ ఫిదా**

**హైదరాబాద్,డిసెంబర్28తెలుగు వెలుగు :**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కుమారుడు హిమాన్షు వివిధ రంగాల్లో తనకు ఉన్న ప్రతిభను ఇప్పటికే చాటుకున్నాడు. అప్పుడప్పుడు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్న హిమాన్షు.. గత ఏడాది ఓ ఇంగ్లీష్ సాంగ్ గోల్డెన్ అవర్ ఆలపించి అందర్నీ మెప్పించాడు. తాజాగా తన తండ్రి పట్ల తనకు ఉన్న ప్రేమ, అభిమానాలను చాటుతూ హిమాన్షు రావు ఒక పాటను పాడాడు. నిజానికి కేటీఆర్ బర్త్ డే కానుకగా జూలైలోనే హిమాన్షు ఓ పాటను పాడాడు. యానిమల్ మూవీలోని ' ఓ నాన్న నువ్వు నా ప్రాణం' అనే పాటను రికార్డు చేశాడు. అయితే ఆ పాటను తాజాగా కేటీఆర్ ట్విట్టర్ (ఎక్స్) వేదికగా పంచుకున్నారు. తన బర్త్ డే కానుకగా తన కొడుకు హిమాన్షు రావు ఈ పాటను పాడాడని పేర్కొన్నారు. కానీ అది సంతృప్తికరంగా రాలేదని భావించి విడుదల చేయలేదని చెప్పారు. అయితే ఆ పాటను తాను వారం క్రితం మొదటిసారి విన్నానని, హిమాన్షు గానం, పాటలోని సాహిత్యం అద్భుతంగా ఉందని తెలిపారు.





# బడుగుల గళం పీజేఆర్

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళి**

**హైదరాబాద్,డిసెంబర్28తెలుగు వెలుగు :**

పేద ప్రజలకు అన్ని వేళలా అండగా నిలిచిన వ్యక్తి మాజీ మంత్రి పి.జనార్దన్ రెడ్డి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. పీజేఆర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి పూలమాల వేసి నివాళులర్పించారు. 1994 నుంచి 1999 వరకు సీఎల్పీ నేతగా ఆయన పని చేసిన ఆయన నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడారని, తెలంగాణ వాదానికి బలమైన గొంతుకగా నిలిచారని సీఎం తెలిపారు. కాగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం రోజే పిజెఆర్ గుండెపోటుతో హఠాన్మరణం చెందారు.



# 30 నుంచి తిరుమలలో అధ్యయనోత్సవాలు

**జనవరి 10 నుంచి 19 వరకు వైకుంఠద్వార దర్శనం**

**దర్శనం టిక్కెట్లు ఉన్నవారికే అనుమతి**

**91 కేంద్రాల్లో టోకెన్ల అమ్మకం**

**టిటిడి ఇవో శ్యామలరావు వెల్లడి**

**తిరుమల,డిసెంబర్28తెలుగు వెలుగు :**



తిరుమలలో వైకుంఠఏకాదశి కార్యక్రమాలు ఘనంగా జరుగుతాయి. 2025 జనవరి 10 వైకుంఠఏకాదశి సందర్భంగా 10 రోజుల పాటు అనగా జనవరి 10 నుంచి 19 వతేదీ వరకు తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠద్వార దర్శనాన్ని ఏర్పాటు చేస్తామని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో శనివారం నిర్వహించిన డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో ఆయన భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. తిరుమల శ్రీవారి ఆలయంలో డిసెంబరు 30వ తేదీ నుండి అధ్యయనోత్సవాలు ప్రారంభమవుతాయి. ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశికి 11 రోజులు ముందు నుండి శ్రీవారి సన్నిధిలో అధ్యయనోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.వైకుంఠ ద్వార దర్శనం కొరకు భక్తులు క్యూలైన్లలో ఎక్కువ సమయం వేచి ఉండాల్సిన అవసరం లేకుండా భక్తులకు టైంస్లాట్ టోకెన్లు జారీ చేస్తామని తెలిపారు. ఈ టికెట్లను ( రూ. 300 .. ప్రత్యేక దర్శనం ) ఇప్పటికే ఆన్ లైన్ లో విడుదల చేశామన్నారు. ఇక శ్రీవాణి దర్శన టికెట్లు జనవరి 10న 1500, మిగిలిన 9 రోజులకు 2000 టికెట్లు మరియు గదుల కోటాను డిసెంబరు 23న ఆన్‌లైన్‌లో విడుదల చేసినట్లు డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో తెలిపారు. - ఆన్‌లైన్‌లో దర్శనం బుక్ చేసుకున్న దాతలకు రూ.300/- ప్రత్యేక ప్రవేశ దర్శన క్యూలైన్ ద్వారా దర్శనానికి అనుమతిస్తారు. సామాన్య భక్తుల సౌకర్యార్థం జనవరి 8 నుండి 11వ తేదీ వరకు దాతలకు గదుల కేటాయింపు ఉండదు. మిగతారోజుల్లో దాతలు యథావిధిగా గదులు బుక్ చేసుకోవచ్చని ఈవో శ్యామలరావు తెలిపారు. తిరుపతిలోని 8 కేంద్రాలలో 87 కౌంటర్లు, తిరుమలలో 4 కౌంటర్లు కలుపుకుని మొత్తం 91 కౌంటర్ల ద్వారా టోకెన్లు మంజూరు చేస్తారు. జనవరి 10, 11, 12 తేదీలకు సంబంధించి మొదటి మూడు రోజులకు జనవరి 9వ తేదీన ఉదయం 5 గం.ల నుండి 1.20 లక్షల టోకెన్లు జారీ చేయాలని టీటీడీ నిర్ణయం తీసుకుంది. జనవరి13 నుండి 19వ తేదీ వరకు ఏ రోజుకారోజు ముందు రోజు భూదేవి కాంప్లెక్స్, శ్రీనివాసం, విష్ణు నివాసంలలో టోకెన్లు జారీ చేస్తారు. సర్వదర్శనం టోకెన్ల కలిగిన భక్తులు తమకు కేటాయించిన సమయానికి తిరుమలకు వచ్చి స్వామివారి దర్శించుకోవాలని విజ్ఞప్తిచేశారు. గోవిందమాల భక్తులు కూడా దర్శన టోకెన్లు పొంది దర్శనానికి రావాలని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం తిరుపతిలో ఇందిరా మైదానం, రామచంద్ర పుష్కరిణి, శ్రీనివాసం కాంప్లెక్స్, విష్ణునివాసం కాంప్లెక్స్, భూదేవి కాంప్లెక్స్, బైరాగిప్పటెడలోని రామానాయుడు ఉన్నత పాఠశాల, ఎంఆర్ పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జీవకోనలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అదేవిధంగా తిరుమల స్థానికుల కొరకు తిరుమల బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్‌లో టోకెన్ కౌంటర్లు ఏర్పాటు చేశారు. కౌంటర్లు ఏర్పాటు చేస్తున్న ప్రాంతాల్లో భక్తులకు ప్రత్యేకంగా క్యూలైన్లు, బారీకేడ్లు, తాగునీరు, మరుగుదొడ్లు తదితర సదుపాయాలు కల్పిస్తామని ఈవో తెలిపారు. దర్శనటోకెన్లు గల భక్తులను మాత్రమే తిరుమల శ్రీవారి దర్శనానికి అనుమతిస్తామని తెలిపారు. చంటిపిల్లల తల్లిదండ్రులతో పాటు వృద్ధులు, దివ్యాంగులు, ఎన్ఆర్ఐ, రక్షణ సిబ్బంది తదితర ప్రత్యేక దర్శనాలను ఈ పది రోజులపాటు రద్దు చేయడమైనది. భక్తుల రద్దీ దృష్ట్యా వైకుంఠ ద్వార దర్శనం ఏర్పాటు చేసిన 10 రోజులలో (జనవరి 10 నుంచి 19 వరకు) విఐపి బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించరు.. అయితే ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులు స్వయంగా వస్తే వారికి మాత్రం శ్రీవారి దర్శనం కల్పించడం జరుగుతుంది. జనవరి 7న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగుతుంది. జనవరి 10న వైకుంఠ ఏకాదశి నాడు ఉదయం 9 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు స్వర్ణరథంపై ఆలయ నాలుగుమాడ వీధులలో భక్తులకు దర్శనమిస్తారు. జనవరి 11న వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 5.30 నుండి 6.30 గంటల వరకు చక్రస్నానం ఉంటుంది. 2025వ సంవత్సరం డైరీలు, క్యాలెండర్లు తిరుమల, తిరుపతితోపాటు చెన్నై, హైదరాబాద్, బెంగళూరు, విజయవాడ, వైజాగ్‌లోని శ్రీవారి ఆలయాలు, ముంబయి, న్యూఢిల్లీ, వేలూరు, కాంచీపురంలోని సమాచార కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయి. ఆన్‌లైన్ ద్వారా కూడా క్యాలెండర్లు, డైరీలు బుక్ చేసుకునే సౌకర్యాన్ని కల్పించారు. హిందు ధర్మ ప్రచారంలో భాగంగా ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగ రాజ్(అలహాబాద్) వద్ద 2025 జనవరి 13 నుండి ఫిబ్రవరి 26వ తేది వరకు నిర్వహించనున్న ప్రతిష్టాత్మక కుంభమేళాలో శ్రీవారి నమూనా ఆలయాన్ని ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే ప్రయాగ్‌రాజ్‌లోని భజరంగ దాస్ రోడ్డు, వాసుకీ ఆలయం ప్రక్కనే గల సెక్టారు 6 నందు శ్రీవారి ఆలయం నమూనా కోసం స్థలాన్ని కేటాయించారు. ఉత్తరాది భక్తులు శ్రీవారి వైభవాన్ని సంతృప్తిగా తిలకించేలా తిరుమల తరహాలో స్వామివారి కైంకర్యాలు, ఉత్సవాలు నిర్వహిస్తారు. ప్రతిరోజు ఈ నమూనా ఆలయంలో తిరుమల తరహాలో నిత్యం సుప్రభాతం నుండి ఏకాంత సేవ వరకు సేవలు నిర్వహిస్తామని . తిరుమలలో మాదిరిగానే శ్రీవారి కళ్యాణాలు జనవరి 18, 26, ఫిబ్రవరి 3, 12 తేదీలలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఈవో శ్యామలరావు తెలిపారు. నవంబరు నెలలో శ్రీవారిని 20.35 లక్షల మంది భక్తులు దర్శించుకోగా.. హుండీ ద్వారా రూ.111.30 కోట్లు ఆదాయం సమకూరింది. ఇంకా లడ్డూల ద్వారా రూ. 97.01 లక్షలు ఆదాయం వచ్చింది. 19.74 లక్షల మంది నవంబర్ నెలలో అన్నప్రసాదాన్ని స్వీకరించగా.. 7.31 లక్షల మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.

# మహేశ్‌బాబు మూవీలో ప్రియాంక చోప్రా



మహేశ్ బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వంలో రానున్న ఓ చిత్రంలో ప్రియాంక చోప్రా ఛాన్స్ కొట్టేసింది. ఎంబి29'గా ఇది ప్రచారంలో ఉంది. ప్రస్తుతం సినీ ప్రియులంతా ఎదురుచూస్తున్న చిత్రాల్లో ఇదీ ఒకటి. తాజాగా దీనికి సంబంధించిన కొన్ని అప్‌డేట్‌లు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇండోనేషియా నటి చెల్సియా ఎలిజబెత్ ఇస్లాన్ ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటించనున్నట్లు గతంలో వార్తలు జోరుగా ప్రచారం అయ్యాయి. ఇప్పుడు మరో నటి పేరు తెరపైకి వచ్చింది. బాలీవుడ్ టాలెంటెడ్ హీరోయిన్ ప్రియాంక చోప్రా ఈ సినిమాలో నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆమెతో చర్చలు జరిపినట్లు టాక్ వినిపిస్తుంది. ఇందులో హీరోతోపాటు హీరోయిన్ పాత్రకు ప్రాధాన్యం ఉంటుందని ప్రియాంక అయితే ఆ పాత్రకు న్యాయం చేయగలదని చిత్రబృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే ఆమెను తీసుకునే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ప్రియాంక కూడా ఈ సినిమాలో నటించేందుకు ఆసక్తిగా ఉన్నారట. ఈ పాత్ర కోసం ఇప్పటికే ఆమె ప్రిపరేషన్ కూడా మొదలుపెట్టారట. ఇక ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించిన అప్‌డేట్ కూడా సోషల్ మీడియాలో షేర్ అవుతోంది. ఏప్రిల్ నుంచి ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు.








## 'ఆర్ఆర్ఆర్ బిహైండ్ అండ్ బియాండ్'

### మేకింగ్ టీమ్‌ను అభినందించిన రాజమౌళి

'ఆర్ఆర్ఆర్: బిహైండ్ అండ్ బియాండ్' కోసం వర్క్ చేసిన టీమ్‌ను ఉద్దేశించి అభినందిస్తూ..దర్శకుడు రాజమౌళి తాజాగా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. టీమ్ పనితనాన్ని ఆయన మెచ్చుకున్నారు. అందరూ అద్భుతంగా పని చేశారని అన్నారు. 'దాదాపు 13 ఏళ్ల క్రితం ప్రదీప్‌ను కలిశా. ఒక అభిమానిగా అతడు నాకు అప్పుడు తెలుసు. ఈరోజు ప్రదీప్‌తోపాటు వాల్స్ అండ్ ట్రెండ్స్‌లోని అతడి టీమ్ 'ఆర్ఆర్ఆర్: బిహైండ్ అండ్ బియాండ్' కోసం ఎంతో వర్క్ చేశారు. మరో ఫ్యాన్ గర్ల్ శిరీష, వంశీ మంచి టాలెంట్ ఉన్న ఎడిటర్లు. 20టీబీ డేటాలో సరైన ఫుటేజ్‌ను కనుగొనడం అంత సులభమైన విషయం కాదు. సినిమా కంటే డాక్యుమెంటరీ చాలా ఎమోషనల్‌గా ఉందని వస్తోన్న ప్రశంసలే వారి ప్రతిభకు నిదర్శనం. టీమ్ విషయంలో చాలా గర్వంగా ఉన్నా. వీళ్లందరూ మరెన్నో ఉన్నత శిఖరాలను అందుకోవాలని కోరుకుంటున్నా' అని రాజమౌళి పేర్కొన్నారు. భారతీయ సినిమా ఖ్యాతిని ప్రపంచదేశాలకు వ్యాప్తి చేసిన చిత్రం 'ఆర్ఆర్ఆర్' . రామ్‌చరణ్, ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో దర్శక ధీరుడు రాజమౌళి తెరకెక్కించిన ఈ చిత్రం 2022లో విడుదలై ప్రపంచవ్యాప్తంగా భారీ వసూళ్లు రాబట్టిన విషయం తెలిసిందే. ప్రతిష్ఠాత్మకంగా భావించే ఆస్కార్ (నాటు నాటు పాటకు) అవార్డు కూడా సొంతం చేసుకుంది. ఈ సినిమా చిత్రీకరణ విశేషాలను తెలియజేస్తూ ఇటీవల చిత్రబృందం 'ఆర్ఆర్ఆర్: బిహైండ్ అండ్ బియాండ్' అనే డాక్యుమెంటరీ సిద్ధం చేసింది. తాజాగా ఇది నెట్‌ఫ్లిక్స్ వేదికగా విడుదలైంది. సినిమాలోని కీలక సన్నివేశాల చిత్రీకరణ, షూటింగ్‌లో చోటుచేసుకున్న సరదా మూమెంట్స్, నటీనటులు, దర్శక నిర్మాతల అనుభవాలతో ఈ డాక్యుమెంటరీ రూపుదిద్దుకుంది. దీనిని చూసిన ప్రతిఒక్కరూ టీమ్‌ను ఎంతగానో మెచ్చుకుంటున్నారు. సినిమాతో పోలిస్తే డాక్యుమెంటరీ ఎంతగానో మనసుని హత్తుకుందని పలువురు పేర్కొంటున్నారు. అంతేకాకుండా, డాక్యుమెంటరీ విభాగంలో ఇది కనుక ఆస్కార్‌కు వెళితే తప్పకుండా అవార్డు వస్తుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.




### పుష్ప-2 నుంచి షెకావత్

## పాట విడుదల

అల్లు అర్జున్ కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం 'పుష్ప 2 ది రూల్' సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో రష్మిక కథానాయిక నటించింది. డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే వరల్డ్ వైడ్‌గా రూ.1700 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది ఈ చిత్రం. అయితే ఈ మూవీ నుంచి ఫుల్ వీడియో సాంగ్‌లను ఒక్కొక్కటిగా వదులుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే 'పుష్ప రాజ్' సాంగ్‌తో పాటు 'దెబ్బలు పడతాయ్ రో.. దెబదెబ్బలు పడతాయ్ రో.. కిస్ కిస్ కిస్సిక్' సాంగ్‌లను విడుదల చేసిన చిత్రబృందం తాజాగా మూవీలో ఇంటర్వెల్ ముందు వచ్చే దమ్ముంటే పట్టుకోరా షెకావత్ పట్టుకుంటే వదిలేస్తా సిండికేట్ అనే సాంగ్‌ను విడుదల చేసింది. థియేటర్‌లో ఉర్రుతలు ఊగించిన ఈ సాంగ్ విడుదలయ్యింది.

## బేబీ బంప్ ఫోటోలతో సామ్ హల్‌చల్

టాలీవుడ్ స్టార్ నటి సమంత గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తన అందం, అభినయంతోపాటు నటనతో కోట్లాది మంది అభిమానుల్ని సొంతం చేసుకుంది. ఏమాయ చేశావే చిత్రంతో తెలుగు ఇండస్ట్రీకి పరిచయమైన ఈ సుందరి.. అతి కొద్ది రోజుల్లోనే స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది. అనంతరం మంచి ఫామ్‌లో ఉండగానే టాలీవుడ్ నటుడు నాగచైతన్యను ప్రేమపెళ్లి చేసుకుంది. ప్రస్తుతం అతడితో విడాకులు తీసుకుని సింగిల్‌గా ఉంటోంది. ఈ క్రమంలో సమంతకు సంబంధించిన కొన్ని ఫొటోలు ప్రస్తుతం నెట్టింట షేక్ చేస్తున్నాయి. ఆ ఫొటోల్లో సామ్ బేబీ బంప్ తో కనిపించడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. అయితే, అవి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో రూపొందించినవిగా తెలిసింది. ఏఐ సాయంతో సమంత బేబీ బంప్ ఫొటోలను క్రియేట్ చేసి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఇవి కాస్తా వైరల్ కావడంతో నెటిజన్లు, అభిమానులు షాక్ అవుతున్నారు. నాగచైతన్యతో విడాకుల అనంతరం మాతృత్వాన్ని అనుభవించాలని ఉందంటూ సామ్ అప్పట్లో చెప్పుకొచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు బేబీ బంప్ ఫొటోలు చూసిన వారంతా ఈ విషయాన్నే గుర్తు చేసుకుంటున్నారు.



## మార్కో తెలుగు ట్రైలర్ విడుదల

ఉన్ని ముకుందన్ కథానాయకుడిగా హనీఫ్ దర్శకత్వంలో రూపొందిన యాక్షన్ థ్రిల్లర్ 'మార్కో' ఇటీవల మలయాళంలో విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తోంది. రూ.30కోట్లతో నిర్మించిన ఈ చిత్రం విడుదలైన వారంలో రోజుల్లోనే రూ.80కోట్లకు పైగా వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాలు లెక్కగట్టాయి. ఇప్పుడు తెలుగు ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది. నూతన సంవత్సరం సందర్భంగా జనవరి 1న ఈ చిత్రం విడుదల కానుంది. తాజాగా చిత్ర ట్రైలర్ విడుదలైంది. యాక్షన్ సన్నివేశాలను పెద్ద పీట వేసినట్లు ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతోంది.




Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana
Cell: 9705043131, 9948462690